

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 60, పేజీలు : 10+4 వెల : 6.50


**పోర్న్ స్టార్‌తో ట్రంప్ అనైతిక ఒప్పందం?** 5వ

**మెట్లబావి దుర్ఘటనలో 36కు చేరిన మృతులు**

# సమగ్ర భూసర్వే వినూత్న పథకం

## తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియలో పురోగతి

## మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనిపూర్తి చేయాలి

## జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష, సమగ్రభూసర్వే పథకంపై సీఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకం దేశంలోనే అత్యంత సంచలనత్మాక పథకం ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ సర్వే పథకంపై తన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో ఏపీ సీఎం జగన్ ఉన్నతాధికారులతో శుక్రవారం ఉన్నత స్ధాయి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కుడా ఇంత పెద్దస్ధాయిలో సర్వే చేపట్టడం లేదన్నారు.తమ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవ్వరు టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు.ఇది ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి కుడా చాలా ఉపయోగపడుతుందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలమేరకు సర్వే ప్రక్రియను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాప్యానికి తావులేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.రెవెన్యూ శాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇప్పటికే చాలా వరకు పత్రాల పంపిణీ జరుగుతొందని అధికారులు వివరించారు.మే 20 నాటికి సర్వే రాళ్ళు వేసే పనితో పాటు అన్ని రకాలు సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సర్వే పూర్తయిన తరువాత సరిహద్దుల వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్ళను సిద్ధం చేసామన్నారు. తరువాత జరిగే సర్వేకి రాళ్ళ కొరత లేకుండా జాగ్రత్తలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైనంతమేర రోవర్లును ఆర్డర్ చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రకియ పూర్తవుతుందని సీఎం అన్నారు. భూహక్కుదారుల తరతరాలు పాటు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఈ పథకం సహకరిస్తుందన్నారు.వారి భూమిపై వారికి ఎటువంటి వివాదాలు లేకుండా హక్కును కల్పిస్తోందన్నారు. సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్ధానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి. వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు.సర్వేనంబర్లు జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కోనాలన్నారు.దీని వల్ల కొనగోలుదారులకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా? లేదా? అన్నది తెలుస్తోంద న్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు.సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సి ఒదేనన్నారు.దీనివలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కూడా వస్తోందన్నారు. సర్వేలో ఏరియల్ ప్లైయింగ్, డ్రోన్ ప్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. భూసర్వే కోసం 154డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటివరకు ≫2



ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణం చేస్తున్న అర్చకులు

# వైభవంగా ధ్వజారోహణం

## కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఒంటిమిట్టమార్చి31ప్రభాతవార్త:** ఒంటిమిట్టకోదండరామస్వామిఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10నుండి 10.20గంటల వరకు వృషభలగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడ పటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణభట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో ≫2



# సిసోడియాకు బెయిలు తిరస్కృతి

## లిక్కర్ కుంభకోణం కేసు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. నెల రోజుల క్రితం ఇడి సిసోడియాను మనీ లాండరింగ్ చట్టం కింద అరెస్టు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిబిఐకూడా సిసోడియాపై అభియోగాలు మోపడం విదితమే. తన అరెస్టును వ్యతిరేకించిన సిసోడియా ఇదే సమయంలో తనకు బెయిలు మంజూరు చేయాలని రౌస్ అవెన్యూ కోర్టులో పదిహేను రోజుల క్రితమే ఆయన పిటిషన్ దాఖలు చేసుకోగా దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ ≫2



శుక్రవారం తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో దాడులు చేసుకుంటున్న కౌన్సిలర్లు

# తెనాలి కౌన్సిల్ హాలులో కౌన్సిలర్ల దాడులు

## మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసిన వైనం

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** సభ్యసమాజం తలదించుకునే విధంగా పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలను చర్చించుకునే వేదికైన కౌన్సిల్ హాలులో ప్రతిపక్షాల ప్రశ్నించే హక్కును హరిస్తూ అధికార పక్ష కౌన్సిలర్ భౌతిక దాడికి పాల్పడిన ఉదంతం గుంటూరు జిల్లా తెనాలి కౌన్సిల్ హాలులో శుక్రవారం చోటు చేసుకుంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధ్యక్షతన ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలు చదువుతున్న సమయంలో ఒక అంశంపై 20వ వార్డు ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్ గడప గడపకు వచ్చిన అర్జీల్లో చేపట్టే పనులకు సింగల్ టెండర్ విధానం ఏమిటని అభ్యంతరం చెప్పడంతో 3వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ ఆవుల వెంకట కోటయ్య వివరణ ఇస్తున్న సమయంలో, 33వ వార్డుకు చెందిన అధికార పార్టీ కౌన్సిలర్ షేక్ మొఘల్ అహ్మద్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష కౌన్సిలర్లపై మాటలు దాడి చేయడంలో ఇరువురు మధ్య వాదోపవాదాలు చేసుకున్నారు. ఈ వివాదం క్రమంలో మొగల్ అహ్మద్ ఆవేశంతో ఊగిపోతూ ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు ≫7

# అమరావతి దీక్షకు 1200 రోజులు

## టిడిపి, బిజెపి, కాంగ్రెస్, వాపపక్షాల సంఘీభావం

## తాళ్లాయపాలెం వద్ద బిజెపినేత వాహనంపై 3రాజధానుల మద్దతుదారుల దాడి



శుక్రవారం బిజెపి కార్యకర్తలపై దాడికి దిగిన మూడు రాజధానుల మద్దతుదారులు

**తుళ్లూరు, మార్చి31, ప్రభాతవార్త:** అమరావతి రైతుల పోరాటం శుక్రవారంతో 1200వ రోజుకు చేరుకుంది. అమరావతిని వైఎస్సార్ సీపీ విధ్వంసం చేస్తోందని.. అమరావతి రైతుల పోరాటాన్ని అడ్డుకోవాలని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రైతులు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని పలు పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. మందడంలోని అమరావతి రైతుల శిబిరానికి 1200 రోజు సందర్భంగా శుక్రవారం రాజధాని రైతు ఐకాస ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా.. అమరావతి రైతులకు మద్దతుగా టీడీపీ, జనసేన, బీజేపీ, వాపపక్షాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గాలకు ఎదురొడ్డి రైతులు ఉద్యమిస్తున్నారన్నారు. దేశంలోని నగరాలతో పోటీపడే శక్తి అమరావతికి ఉందని చంద్రబాబు నమ్మారన్నారు. అమరావతి 29 గ్రామాలది కాదని.. ప్రపంచంలోని కోట్లాది తెలుగు ప్రజలదని.. అమరావతి నుంచి ఒక్క మట్టిపెళ్ల కూడా వైసీపీ ప్రభుత్వం కదిలించలేదని టీడీపీ, బీజేపీ, వామపక్ష నేతలు హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో అమరావతి వ్యతిరేక శక్తులు కొట్టుకుపోతాయని దుయ్యబట్టారు. టీడీపీ నాయకురాలు ఎమ్మెల్సీగా విజయం సాధించిన పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ అమరావతికి అసెంబ్లీలో అంగీకరించి తర్వాత జగన్ మాట మార్చారని అన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా మండలి ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. వచ్చే ఎన్నికల్లో పులివెందులలో కూడా టీడీపీ గెలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. టీడీపీ నేత కన్నా లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ పూర్తిగా అమరావతిపై ఆధారపడి ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం తో రాజధానిగా అమరావతి ఏర్పాటైందని.. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలను నమ్మి ఎంతోమంది స్టేక్ హోల్డర్స్ అమరావతి వచ్చారన్నారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ విక్రమార్కుడు కాదని విక్రయ మార్కుడన్నారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి కలిసి వైజాగ్‌లో భూములు అమ్మడం కోసమే రాజధాని మార్పు అని మండిపడ్డారు. రాయలసీమ పులివెందులలోనే సీఎం జగన్‌కు వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. ఏపీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒకే ఒకరాజధాని అమరావతికి కట్టుబడిఉందని,అమరావతిరైతులు చేస్తున్న ≫7



అమృత్ భారత్ ప్రాజెక్టు కింద ఎంపికైన రాజంపేట రైల్వేస్టేషన్

# రూ.135 కోట్లతో రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

## కడప, చిత్తూరు, శ్రీకాళహస్తి స్టేషన్లకు మహర్దశ

**రాజంపేట అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో మోడి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేసేందుకు నిర్దేశించిన అమృతభారత్ ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్‌కు 135 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలో మౌళిక సదు పాయాలు ఏర్పాటు చేసేందుకు రైల్వే ≫7

# జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటా


## నాలుగేళ్లలో తోపుదుర్తి సోదరుల దోపిడి వెయ్యికోట్లు

## ప్యాదిండి బహిరంగ సభలో యువనేత నారా లోకేష్



శుక్రవారం ప్యాదిండి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో:** తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర దెబ్బకు సీఎం జగన్ వారానికోసారి ఢిల్లీ పరిగెడుతున్నారు. నా వెంట్రుక కూడా పీకలేరన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందన్నారు. ఇప్పుడు అయ్యా అందరూ విడివిడిగా పోటీచేయండని అడుక్కునే పరిస్థితికి వచ్చారని, టీడీపీ రాష్ట్ర యువనాయకుడు నారా లోకేష్ దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలపై సీఎం జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటానని నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు దోపిడి 1000 కోట్లు దాటిందని అక్రమ కేసులు పెట్టిన వారిని ఎవరినీ వదిలి పెట్టనని నారా లోకేష్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. రాప్తాడు నియోజకవర్గం సికెపల్లి మండలం ప్యాదిండిలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. మాజీ మంత్రి పరిటాల సునీత యువనాయకుడు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌ది పరదాల యాత్ర అని నారా లోకేష్‌ది మాత్రం ప్రజా యాత్ర అని పేర్కొన్నారు. ఏ తప్పు చేయలేదు కాబట్టే నేను ధైర్యంగా కాలర్ ఎగరేసి తిరుగుతున్నాను. తప్పుమాగ్గంలో వెళ్తున్నాడు కాబట్టే 30 కిలోమీటర్ల ప్రయాణానికి కూడా సీఎం జగన్ హెలీకాప్టర్లు వాడుతున్నారని నారా లోకేష్ దుయ్యబట్టారు. అధికార మదంతో మాట్లాడిన వైసీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు గుండు కొట్టించారు. పాదయాత్ర అడ్డుకోవడానికి జగన్ పోలీసులను పంపిన రోజే.. నేను చెప్పా ఇది సాగనిస్తే పాదయాత్ర.. లేకపోతే దండ యాత్ర అని చెప్పినట్లు గుర్తు చేశారు. నేను లక్షల ≫2



ఇఓఎస్6 ఉపగ్రహం తీసిన అద్భుతమైన 'భూమి' చిత్రాలు

# మన నేల అలా ఉంది!

## ఉపగ్రహం తీసిన అద్భుతమైన చిత్రాలు

**శ్రీహరికోట (తడ), మార్చి 31 ప్రభాతవార్త:** ఆకాశం నుంచి భూమి చిత్రాలు అద్భుతమైన రంగుల్లో కనిపిస్తున్నాయి. శ్రీహరికోట నుంచి గత ఏడాది నవంబర్ 26న పిఎస్ఎల్‌వి-సి54 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఇఓఎస్6 ఉపగ్రహం అద్భుతమైన భూమి చిత్రాలను అంతరిక్షం నుంచి తీసింది. ఇస్రో ఈ చిత్రాలను ఇటీవల విడుదల చేసింది. ఈ చిత్రాలను ఇస్రో అధికారిక ట్విట్టర్ ద్వారా వేలాది మంది వీక్షిస్తున్నారు. ఈ ఫొటోలలో భూమి ఎరుపు రంగులో ఉండటం విశేషం. మొత్తం ఐదు ఫోటోలను ఇస్రో విడుదల చేయగా బ్లూకలర్ కాకుండా ఎరుపు రంగులో ఉండటాన్ని ఆశ్చర్యంగా చూస్తున్నారు. అయితే అంతరిక్షంలోని ఉపగ్రహాల నుంచి చూస్తే భూమి ఈ విధంగా కనపడుతుందని కొందరు అంటున్నారు. నిజానికి ఇవి నిజమైన భూమి కలర్స్ కావు. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ 06 నుంచి ≫2

# బెజవాడలో దారుణ హత్య

## కొడుకుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**విజయవాడ క్రైం,మార్చి 31,ప్రభాతవార్త:** భర్త పెట్టే బాధలు భరించలేక తన కొడుకుతో కలిసి భర్తను హత్య చేసింది ఒక భార్య. ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన లారీ మెకానిక్‌గా పనిచేస్తున్న సురేష్‌కు అరుణతో ముప్పై ≫7

# కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

## ప్రధాని మోడీ విద్యార్హతలు అడిగిన కేసు



**అహ్మదాబాద్,మార్చి 31:** ప్రధాని నరేంద్రమోడీ విద్యార్హతలను బహిర్గతం చేయాలన్న కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఈ అంశంలో గుజరాత్ హైకోర్టు శుక్ర వారం తీర్పు వెల్లడించింది. ప్రధాని డిగ్రీ పత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) చూపించాల్సిన అవసరంలేదని తేల్చి చెప్పింది. ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆరోపణలు చేస్తున్న కేజ్రీవాల్..ఆయన డిగ్రీ, పిజి సర్టిఫికెట్ల కోసం 2016లో సమాచార హక్కు చట్టం కింద కేంద్ర సమాచార కమిషన్‌కు దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తును పరిశీలించిన సిఐసి..మోడీ డిగ్రీ, పిజి పత్రాలను చూపించాలంటూ పిఎంఒ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్(పిఐఒ), గుజరాత్, ఢిల్లీ యూనివర్సిటీల పిఐఒలను 2016 ఏప్రిల్‌లో ఆదేశించింది. అయితే, మూడు నెలల తర్వాత సిఐసి ఆదేశాలను సవాల్ చేస్తూ గుజరాత్ యూనివర్సిటీ ఈ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. దాంతో, సిఐసి ఆదేశాలపై హైకోర్టు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలోని 'అమృత్ ఉద్యాన్'లో స్వయం సహాయక బృందాల వారితో మాట్లాడుతున్న రాష్ట్రపతి ముర్ము

# జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటా

≫ కోట్లు ప్రజా ధనం అక్రమంగా సంపాదించి జైలుకు వెళ్లలేదని, బాబాయ్‌ని చంపిన చరిత్ర నాది కాదని పాదయాత్ర లో ఊరికో కేసు పెట్టుకున్నారు. అంతకు మించి పీకిందేమీ లేదని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ యువగళం ఆగదని ప్రభుత్వ అరా చకాలను ప్రశ్నిస్తూ ఉంటానని నారా లోకేష్ చెప్పారు. సింగదు అడ్డంకి వెళ్లడు వచ్చాడు అన్న ట్లు సీఎం జగన్ కేసుల మాఫీ కోసమే ఢిల్లీకి వెళ్త న్నారని ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై కేం ద్రాన్ని నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. రాజ్య సభ, లోక్‌సభలో కలిపి 31 మంది ఎంపీలు ఉన్నా కేసుల కోసం తప్ప రాష్ట్ర భాగు కోసం ప్రయత్నించ లేదన్నారు. ఒక్కఛాన్స్ ఇవ్వండని ఎన్నికల ముం దు అడిగి సీఎం వైఎస్ జగన్ అందరినీ ముంచే శాడన్నారు. సీఎం జగన్ అబద్దాల వాలా స్వీట్‌గా ఉంటాయని అందుకే ఆయనకు ముద్దుగా అబద్దాల మోహన్ అని పిలుస్తానని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో కడి దేత్తో 10 ఇచ్చి, ఎడమ చేత్తో 100 లాగేసుకుంటున్నారని మహిళలను ,రైతులను మోసం చేశారని యువత భవిష్యత్తు నాశనం చేశా రని, బీసీలు, దళితులపై దమనకాండ కొనసాగిస్తు న్నారని ఆయన విమర్శించారు. టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతియేడాది నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తామని విశాఖ, అనం తపురం, గుంటూరులో మూసేసిన స్టడీ సర్కిల్స్‌ను తిరిగి ప్రారంభించి అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని సీఎం హామీ ఇచ్చినా సీపీఎస్‌ను రద్దు చేయలేదని,పోలీసులకు నాలుగు సరెండర్స్, ఎని మిది టిఎ, డిఎ బిల్లులు పెండింగ్‌లో పెట్టాడని ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా ఇవ్వలేదని నారా లోకేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

**అవినీతిలో తోపు ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరులు :** రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి. ఆయన సో దరులు భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారని టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శిం చారు. ఒక్కొ నియోజకవర్గానికి ఒకరే ఎమ్మెల్యే ఉం టారని, రాప్తాడుకు మాత్రం ఐదు మంది ఎమ్మె ల్యేలు అన్నారు. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తండ్రి, ఇద్ద రు సోదరులు, ఇంకో లేడీ కూడా ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గాన్ని కేకు ముక్కల్లా ఐదుగురు కోసుకుని తినేస్తున్నారని, వైసీపీ హయాంలో వెయ్యికోట్లు తోపుదుర్తి సోద రులు సంపాదించారని ఆయన విమర్శించారు. కొం తమంది పోలీసులను కూడా భాగస్వాములుగా చేసుకుని, రైతులను రియల్ ఎస్టేట్ వారిని బెదిరి స్తున్నారని అనంతపురం రూరల్ మండలంలో ఎవరు లే ఔట్ వేసినా ఎకరానికి 10 లక్షలు కప్పం కట్టాల్సిందేనని ఆయన విమర్శించారు. రాక్రీట్ పేరుతో 280 కోట్లు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దోపిడి చేశారని నారా లోకేష్ విమర్శించారు. అనం తపురంలో 9వేలు, గుంటూరు కృష్ణ జిల్లాల్లో వేల ఇళ్లను నిర్మించే కాంట్రాక్టును రాక్రీట్ సంస్థ పేరుతో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికుటుంబం తీసుకుంటున్నారు. 10వేలల్లో అత్యంత నాసిరకంగా నిర్మించి 90 వేలను బిల్లు చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబం అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత హయాంలోనే రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని నారా లోకేష్ వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని రాప్తాడు నియోజకవర్గ సమస్యలను పరిష్కరించే బాధ్యత నేనే స్వయంగా తీసుకుంటానని నారా లోకేష్ వెల్లడించారు. సమా వేశంలో మాజీమంత్రి పరిటాల సునీత తదితరులు మాట్లాడారు.

# సమగ్ర భూసర్వే వినూత్న పథకం

≫ సుమారు 6,037లకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు.డ్రోనులు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలి కాప్ట ర్లు, విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. దీని ద్వారా1,545 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు ఈ సమావేశంలో అధికారులు తెలిపారు.ప్రతినెలా 13,335 చదరపు కిలో మీటర్లు విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవ సాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబం ధించి నాలుగోదశ వరకు ఫైనల్ చిత్రాలు తీసా మన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చేఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వే గ్రస్ వచ్చే ఏడాది 2023 ఫిబ్రవరిలో మొదలు పెట్టి 2023 ఆక్టోబరు నాటికి పూర్తి చేస్తామనా న్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు,సర్వేనిబంధికి కూడా సంప్రదాయనికి సర్వే,ఆధ్యాన్స్డ్ టెక్నా లజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. ఇందులో ఇప్పటికి 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తయిందంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రా మాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110 పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూ ములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణ యించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వా లనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిం దని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామనా న్నరు.ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధి విధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయి స్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబరుతో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని కాబట్టి కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూ డాలన్నారు.ఆ విధంగా ఒక సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామన్నారు. సర్వే ప్రక్రి యకు ఎక్కడా నిధుల కొరత లేకుండా చూడా న్నారు.సర్వే తరువాత అన్నింటికి పక్కాగా హద్దులు చూపాలన్నారు.మొత్తం సర్వే పూర్త యిన తరువాత చెత్తా చెదారం తొలగించి, పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నిటిని తొలగించి,చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు..ఆ విధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉం డాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో సబ్ రిజిస్ట్రార్ను అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామాలు,ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26లక్షల చదరపు కిలోమీటర్లమేర సర్వే, 17,460 గ్రామా ల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో, సర్వేపట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.

రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. భూగ ర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,సీఎం ముఖ్యసలహాదారులు అజేయ కల్లం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వై.శ్రీలక్ష్మి, జి. సా యిప్రసాద్, రజత్ భార్గవ్,బుడితి రాజశేఖర్, భూ గర్భగనులశాఖముఖ్యకార్యదర్శి గోపా లకృష్ణ ద్వివేది,ఐఎఎస్‌లు సిద్దార్ధ జైన్,ఏపీఎండీ ఇంతియా జ్‌ఖాన్,ప్రవీణ్‌కుమార్, మోహన్ పలువురు ఉన్న ~~తాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.~~

# సిఎం జగన్‌తో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు భేటీ



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజుతో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమ య్యారు.తన నియో జకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న డాక్టర్ సీదిరి అప్ప లరాజుకు సీఎంవో కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది.ఆయన కార్యక్రమాలన్నింటిని రద్దు చేసు కుని సీఎం కార్యాలయానికి చేరుకున్నారు. ఆయ నతో పాటు శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ సీఎం కార్యాలయానికి చేరుకున్నట్లు సమాచారం. సీదిరి సీఎం జగన్‌తో దాదాపు రెండుగంటలు భేటీ అయ్యారు.సీదిరితో సీఎం జగన్ ఏఏ విషయాలు మాట్లాడారనే విషయంపై స్పష్టత లేకున్నా,త్వరలో రాష్ట్ర మంత్రివర్గం మార్పుల్లో నలుగురిని తప్పించి, కొత్తగా కొందరికి అవకాశం కల్పించే క్రమంలో మంత్రి సిదిరి సీఎం జగన్‌తో సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీఎం తొలి మంత్రి వర్గ విస్తరణలో దాదాపు ఆరునెలల తరువాత సిదిరి అవకాశం దక్కింది.రాజ్యసభకు ఎంపికైన అప్పటి మంత్రి మోపిదేవి వెంకటరమణ స్థానంలో సీదిరిని తీసు కున్నారు.త్వరలో ఆయన మంత్రి బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతుంది.ఈ క్రమంలో ఆయనకు మరో బాధ్యతను అప్పగించి, ఆయన స్థానంలో సీఎం జగన్ మంత్రిగా అవకాశం కల్పిస్తారనే ప్రచారం జరుగు తుంది.ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో భేటీ అనంతరం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మంత్రివర్గ విస్త రణ అంశాలకు సంబంధించి సీఎం జగన్ తనను పిలిపించలేదన్నారు. తన దృష్టిలో వైకాంగ్రెస్ పార్టీలో ఎంఎల్ఏలంతా మంత్రులేనన్నారు. బీసీ వర్గాల నుంచి వచ్చిన తనను సీఎం జగన్ గుర్తించి మంత్రి పదవిని ఇచ్చారన్నారు.మంత్రి పదవి నుంచి తనను తొలిగిస్తారనే సమాచారం తన దగ్గరలేదని స్పష్టం చేసారు.సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నారంటే,అందులో మంచి లోతైన ఆలోచన ఉంటుందన్నారు.ఏపీ కేబినెట్‌లో మార్పులు జరుగుతున్నాయనే సమాచారం విస్తృత్తంగా జరుగుతున్న నేపథ్యంలో మంత్రి సీదిరితో సీఎం జగన్ భేటీ రాజకీయంగా ప్రాధాన్యతను సంతరిం చుకుంది.పలు ఊహాగానాలకు దారి తీసింది.మలి దశ మంత్రి వర్గవిస్తరణ అనంతర పరిస్థితుల దృ ష్ట్యా తాజా మంత్రివర్గం కూర్పులు చేసే సంద ర్భంలో తనకు అత్యంత సన్నిహితంగా, నమ్మకంగా ఉండేవారితో సీఎం జగన్ ముందుగానే మంతనాలు జరిపి నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

# ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటికి తీవ్ర అస్వస్థత

**ఉదయగిరి(నెల్లూరు) మార్చి 31 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పి రావడంతో మర్రిపాడులోని ఆయన స్వగృహంలోనే వైద్యులు పరిక్షించి నెల్లూరుకిగాని చెన్నైకి గాని తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన అన్న రాజమోహన్‌రెడ్డి వల్లనే తనకు ఇలాంటి పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తంచేశారు. తన ఆరోగ్యం కుదుటపడిన తరువాత అన్ని విషయాలు వెల్లడిస్తానని తెలిపారు. **సవాళ్లు, ప్రతిసవాళ్లు:** ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చుని సవాళ్ళు విసిరారు. శుక్రవారం మేకపాటి సవాళ్లకు కౌంటర్‌గా మాజీ సొసైటీ చైర్మన్ మూలే వినయ్‌రెడ్డి వర్గం బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచిని పేలుస్తు ఎమ్మెల్యే మేక పాటి ఉదయగిరి వదలి వెళ్లిపో పార్టీ నిన్ను సస్పెండ్ చేసింది. నియోజవర్గం అంతా సంబరాలు చేసుకుం టున్నాం అంటు బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చున్నారు. మేము లేనప్పుడు వచ్చి ప్రగల్బాలు పలకడం కాకుండా అను చితమైన వ్యాఖ్యలు చేస్తు తన స్థాయిని దిగజార్చుకున్నాడని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి భారీగా తన అనుచరగణంతో ఉదయగిరి బస్టాండ్ చేరుకొని తొడగొడుతూ శేఖర్‌రెడ్డి..నువ్వు మగాడివైతే మేము అదిష్టానం నాయకత్వం సూచనల మేరకు వైసిపి కార్య కర్తలు, నాయకులు ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ఉన్నాం.. నువ్వు ఎంత సమయంలో రాగలిగతే అంత సమయంలో రా ఇక్కడే ఉంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు చేజర్ల సుబ్బారెడ్డి ఎమ్మెల్యే మేకపాటికి ఫోన్ చేసి సవాలు విసిరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయగిరి సిఐ గిరిబాబు సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్ఐలతో కలిసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తిరస్కృతి

≫విచారణలో సిబిఐ. ఇడిల తరపున వాదించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిసోడియాకు బెయిలు ఇవ్వరాదని కోర్టును కోరారు. ఆయనపై వున్న అభియోగాలు చాలా తీవ్రమైనవని, బెయిలు ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం వుందని, సాక్షులను బెదిరించే అవకాశం వుందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. సిసోడియా తరపు న్యాయవాది ఈ వాదనలను ఖండించారు. తన క్లయింట్‌ను అకారణంగా అరెస్టు చేశారని, ఆయన భార్య అనారోగ్యంతో బాధపడుతుందని న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు సిబిఐ కేసులో సిసోడియాకు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించింది.

# మన నేల అలా ఉంది!

≫ మన భూమి ఈ రంగుల్లో కనిపించింది. శాటిలైట్‌కి ఓషన్ కలర్ మానిటర్ ఉంటుందని, సము ద్రాల లోపలి నిక్షిప్తమైన జలచరాలను సైతం గుర్తించే సామర్థ్యం ఉందని అప్పట్లోనే శాస్త్రవేత్తలు ప్రక టించి ఉన్నారు. భూమి, సముద్రాలు, పర్వతాల అధ్యయనం కోసం మన శాటిలైట్లు ఉపయోగపడు తుంటాయి. ప్రస్తుతం ఆశ్చర్యపరుస్తున్న ఈ ఫోటోలకు సంబంధించి శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన ఇఓఎస్6 ఇచ్చే డేటాను తీసుకొని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ఎస్‌సి) ఇస్రోతో కలిసి డేటా కలెక్ట్ చేసింది. మొత్తం 2939 ఫొటోలను కలిపి ఈ ఐదు ఫొటోలను సృష్టించినట్లు చెప్తున్నారు. ఇవన్నీ ఒక్కొక్కటి కనీసం ఒక కిలోమీటరు ప్రదేశానికి రిజల్యూషన్ కలిగి ఉన్నాయి. ఇలా మొత్తం 300 జీబీ డేటాను ప్రాసెస్ చేశారు. ఇంత కష్టపడితే ఫలితం అదిరిపోయింది. భూమి సరికొత్తగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి 15 మధ్యలో ఈ ఫొటోలను ఇఓఎస్6లో ప్రవేశపెట్టిన అత్యాధునిక కెమెరాలు చిత్రించాయి. ఇస్రోకి చెందిన ఓషన్ కలర్ మానిటర్ (ఓసిఎం) మన భూమిని 13 రకాల వేవ్ లెంగ్త్‌లో పరిశీలిస్తుంది. తద్వారా భూమి, నీరు, సముద్రాల డేటాను అత్యంత గొప్పగా చిత్రీకరించి మనకు సమాచారం ఇస్తుంది. ఈ కారణంగానే ఇస్రో వారి మన శాటిలైట్ తీసిన ఫోటోలు నెటిజన్లను సైతం ఆకర్షిస్తూ ఆశ్చర్యపరుస్తూ మైండ్‌బ్లోయింగ్ అనేలా నచ్చుతున్నాయని చెప్తున్నారు. మన భారతీయ సాంకేతిక పరిజ్ఞా నానికి పలువురు శభాష్ అంటున్నారు. భూమికి రొటీన్ కలర్స్ కాకుండా ఇటువంటి రంగులు ఎందుకు సెట్ చేశారంటే వీటి ద్వారా భూమి మరింత స్పష్టంగా కనిపిస్తుందని వేరే చెప్పక్కర్లేదు.




శుక్రవారం న్యూఢిల్లీలోని వాణిజ్యభవన్‌లో కొత్త విదేశీ వాణిజ్య విధానం విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

# వైభవంగా ధ్వజారోహణం

≫ వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ,రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికా ర్జునరెడ్డిలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా టిటిడిజెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రదానంగా ఏప్రిల్ 3న హనుమంతు సేవ, ఏప్రిల్ 5 న కల్యాణోత్సవం, 6 వతేదీన రదోత్సవం, 8నచక్రస్నానం జరుగుతాయాన్నరు.కల్యాణం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారుజిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోని ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. కల్యాణనికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పట్లు చేపడుతున్నమన్నారు. కంకణబట్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూముందుగా గరుడద్వజాపటాన్ని ఊరేగంపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట నేత్రోల్మిలనం, నిర్వహించామన్నారు.ద్వజస్తంబానికి నవకలశపంచామృతాభిషేకం చేసినట్లుతెలిపారు. రాగతాల నివేదన ద్వారా ఇంద్రాది సకల దేవతలను నవగ్రహాలను అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వేద పండితులు చదుర్వేదపారాయణం చేశారు.ఈ కార్యక్ర మంలో శిక్షణా కలెక్టర్ రాహుల్‌మీనా, ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవోనటేష్‌బాబు, సూపరింటేండెంట్‌లు వేంకటేషయ్య,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. **కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశిలించిన టిటిడి జెఈవో వీరబ్రహ్మం:** కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ నెల 5 వతేదీన జరగనున్న సీతారాముల కాల్యాణోత్సవ ఏర్పాట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలిం చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కల్యాణోత్సవం రోజున పట్టువస్త్రాల సమర్పణకు వచ్చినప్పుడు ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో జెఈవో చర్చించారు. జాయింట్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లా నుంచి డిప్యూటేషన్ మీద నియమించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆనంతరం ఆలయ వద్ద గల పరిపాలన భవనంలో జెఈవో వివిద విబాగాల ఆధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్‌వో శ్రీనివాస్,ఎస్ఈ వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఈఈ సుమతి,డిప్యూటీ ఈవోలు నటేష్‌బాబు, గుణభూషన్‌రెడ్డి, శివప్రసాద్, సుబ్రమణ్యం,ఆదనపు ఆరోగ్యాధికారి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

≫ స్టే విధించింది. దీనిపై గతనెలలో హైకోర్టు విచారణ జరిపింది.

గుజరాత్ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 'మోడీ విద్యార్హతలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు. ఆ వివరాలు ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో, యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అయితే, ఈ వివరాలను ప్రత్యేకంగా బయటపెట్టడంలో ప్రజా ప్రయోజనమేమీలేదు. మరోవైపు ప్రధాని వ్యక్తిగత గోప్యతపై ప్రభావం చూపుతుంది. ఓ వ్యక్తి బాధ్యతారహిత అత్యుత్సాహానికి సమాధానం ఇవ్వాల్సిన అవసరంలేదు అని మెహతా వాదించారు. ఈ వాదనలను కేజ్రీవాల్ తరఫు న్యాయ వాది ఖండించారు. ఆ పత్రాలు ఇంటర్‌నెట్‌లో అందుబాటులో లేవని, ఆధారాల కోసమే వాటి కాపీలను అడుగుతున్నామని తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెల్లడించింది. మోడీ సర్టిఫికెట్లను పిఎంఒగానీ, యూనివర్సిటీగానీ చూపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని నాలుగు వారాల్లోగా గుజరాత్ లీగల్ సర్వీసెస్ అథార్టీలో జమ చేయాలని ఆదేశించింది. ప్రధాని మోడీ 1978లో గుజరాత్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, 1983లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి పిజి పూర్తి చేశారు.

## వారం - వర్జ్యం

1-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కారి రేవతి
ఏకాదశి తె.03-51; ఆశ్లేష తె.04-32
వర్జ్యం సా.04-06 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విహార యాత్రలు చేస్తారు.

**వృషభం:** వృత్తి ఉద్యోగస్తులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**సింహం:** నూతన వస్తువులు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** కుటుంబ సమస్యలు పరిష్కారమవు తాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. రుణాలు తీరుస్తారు.

**మీనం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:31/03/23

| DAY - SINGAM SERIES Dr No:180 | DAY - KUIL SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 369949 | 1st Prize Rs.100000/- 512128 |
| 2nd Prize Rs.7000/- 81558 | 2nd Prize Rs.7000/- 09801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04752 05511 08494 19452 24207 | 06531 11885 15936 19153 53817 |
| 43240 49797 66395 82089 85275 | 54664 59990 64983 67421 72131 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0641 1030 3648 4450 4656 7657 8286 | 0060 0271 0329 0890 2736 3153 3728 |
| 8581 8727 9350 | 5795 8323 9625 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2497 3225 3226 3544 6082 7566 8044 | 1098 2102 2296 2510 2716 2888 3994 |
| 8163 8950 9979 | 4494 7479 8968 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1345 2821 4565 5778 7558 8993 | 0121 1339 2841 4285 5812 6725 8347 |
| 0063 1349 2967 4734 5789 7584 9168 | 0137 1390 2847 4332 5883 6986 8556 |
| 0082 1360 3038 4784 5808 8178 9311 | 0316 1579 2885 4594 5929 7273 8561 |
| 0210 1448 3049 4891 6067 8406 9454 | 0447 1661 2909 4595 6112 7477 8893 |
| 0259 1779 3129 4944 6167 8427 9510 | 0489 1733 2936 4662 6167 7597 9055 |
| 0493 1803 3140 4997 6206 8594 9532 | 0602 1749 3172 4693 6212 7613 9116 |
| 0632 1814 3238 5042 6262 8627 9726 | 0707 1780 3286 4752 6217 7651 9337 |
| 0727 1872 3342 5099 6437 8670 9868 | 0875 2190 3316 4779 6348 7652 9451 |
| 0913 1989 3385 5136 6868 8693 9936 | 0928 2229 3492 4874 6371 7722 9664 |
| 0991 2044 3552 5171 6957 8704 9974 | 0934 2333 3520 5344 6382 7735 9997 |
| 1090 2118 3604 5315 7003 8719 | 0943 2481 3626 5397 6421 7749 |
| 1140 2158 3653 5396 7096 8816 | 0991 2517 3961 5595 6481 7924 |
| 1311 2221 4101 5454 7124 8942 | 1086 2661 4104 5601 6567 7987 |
| 1315 2515 4335 5548 7229 8952 | 1142 2702 4195 5670 6570 8195 |
| 1338 2749 4338 5608 7500 8988 | 1233 2783 4204 5748 6676 8220 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:31/03/23

| DAY - ROSA SERIES Dr No:180 | DAY - DEAR SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 844241 | 1st Prize Rs.100000/- 263687 |
| 2nd Prize Rs.7000/- 76305 | 2nd Prize Rs.7000/- 98573 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02127 13086 18407 25241 32700 | 02149 08271 16159 17399 22233 |
| 33919 48547 51606 56973 60853 | 34995 55364 68359 77170 89534 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1029 4013 4519 6006 6187 6374 6550 | 0346 1559 1653 2319 4034 4838 5972 |
| 7993 8723 9587 | 5996 9022 9609 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2105 5022 5178 6180 6628 7795 7996 | 1337 1358 2462 2547 3122 3545 3739 |
| 8962 9075 9585 | 7599 8663 9967 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0112 1729 2914 4655 5775 7525 9012 | 0065 1004 2513 3916 5608 7356 9136 |
| 0424 1730 3001 4815 5903 7719 9216 | 0075 1256 2733 3963 5882 7447 9175 |
| 0582 1731 3355 4940 5916 7838 9283 | 0104 1303 2767 4072 5912 7449 9282 |
| 0673 1849 3537 5097 6064 7850 9479 | 0183 1387 2814 4218 5956 7538 9417 |
| 0678 1949 3741 5148 6160 8012 9642 | 0261 1634 2815 4236 5958 7550 9418 |
| 0867 2079 3818 5337 6210 8207 9655 | 0284 1649 2849 4485 6015 7600 9683 |
| 0918 2142 3865 5346 6220 8214 9687 | 0326 1684 2901 4615 6209 7928 9732 |
| 0946 2235 3886 5360 6232 8290 9763 | 0392 1794 3112 4804 6283 8488 9821 |
| 0958 2279 3933 5371 6435 8294 9846 | 0406 1856 3259 4922 6331 8510 9873 |
| 1281 2360 4010 5426 6627 8402 9909 | 0456 1875 3406 4989 6682 8608 9973 |
| 1298 2419 4135 5522 6653 8449 | 0706 1942 3445 5111 6710 8610 |
| 1321 2426 4190 5556 6697 8507 | 0713 1949 3490 5135 6916 8622 |
| 1328 2680 4304 5561 7200 8586 | 0790 1962 3498 5488 7167 8634 |
| 1477 2753 4469 5663 7520 8666 | 0841 2276 3511 5502 7216 8678 |
| 1605 2899 4583 5715 7521 9003 | 0853 2343 3915 5577 7353 8836 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:31/03/23

| DAY - THANGAM SERIES Dr No:180 | DAY - VAIRAM SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.100000/- 185936 | 1st Prize Rs.50000/- 563257 |
| 2nd Prize Rs.7000/- 39880 | 2nd Prize Rs.7000/- 59796 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01848 16232 18623 50675 68619 | 01612 04519 10960 16465 51066 |
| 69764 73695 79007 81265 96475 | 51354 57792 66555 69787 80674 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1465 2218 4344 6164 6346 8625 8808 | 0571 1292 1296 3021 3049 3401 4032 |
| 8844 9371 9566 | 4304 6512 7496 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 1584 1889 2585 2607 4589 5194 | 0244 1620 4263 5237 5339 5859 7188 |
| 6091 6199 8364 | 7782 7848 8234 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 2057 2962 4779 5797 7501 8649 | 0212 1830 3787 4692 6741 8022 9297 |
| 0049 2079 3002 4960 5848 7577 8698 | 0270 2351 3807 4820 6865 8030 9301 |
| 0145 2104 3260 5010 6117 7604 8813 | 0291 2597 3879 5200 6944 8050 9332 |
| 0215 2221 3320 5032 6206 7717 8900 | 0401 2627 3900 5269 6987 8078 9459 |
| 0608 2276 3709 5126 6294 7723 9212 | 0705 2661 3960 5301 6992 8204 9636 |
| 1199 2335 3965 5159 6318 7943 9390 | 0709 2689 3961 5385 7122 8219 9653 |
| 1207 2398 4060 5183 6363 8072 9595 | 0945 2847 3973 5617 7255 8294 9709 |
| 1364 2629 4380 5410 6431 8091 9605 | 1018 2985 4089 5904 7457 8361 9742 |
| 1396 2630 4419 5421 6461 8092 9639 | 1331 3070 4113 5905 7493 8560 9911 |
| 1726 2638 4579 5547 6524 8173 9761 | 1347 3124 4158 6141 7554 8678 9994 |
| 1758 2642 4681 5624 6760 8259 | 1406 3272 4242 6353 7577 8784 |
| 1769 2649 4694 5653 6815 8310 | 1599 3284 4276 6416 7656 8802 |
| 1800 2793 4712 5665 6869 8327 | 1709 3290 4416 6494 7663 8806 |
| 1936 2850 4730 5683 6918 8389 | 1813 3479 4602 6643 7772 8824 |
| 2005 2912 4756 5772 6920 8607 | 1820 3720 4685 6678 7917 9012 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:31/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:180 | DAY - MANI SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 188135 | 1st Prize Rs.50000/- 692547 |
| 2nd Prize Rs.7000/- 30963 | 2nd Prize Rs.7000/- 51510 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35908 56928 61896 73166 73761 | 11173 20368 25192 49557 70132 |
| 73992 74071 82833 93539 94217 | 72886 80592 87100 88273 89443 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0072 1435 2301 3137 3886 4371 6906 | 3248 3409 3733 4571 4738 5569 6812 |
| 7582 7639 9967 | 8422 8765 9987 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0661 2574 4248 4466 7253 7442 8511 | 0458 0626 1534 3047 3344 5229 5275 |
| 8671 9262 9379 | 7443 7676 9677 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1432 2653 4084 6364 7947 8818 | 0165 2066 3551 4796 6377 7632 9021 |
| 0156 1521 2695 4327 6550 8036 8945 | 0353 2170 3612 4910 6423 7690 9113 |
| 0260 1559 2743 4354 6859 8043 9037 | 0404 2213 3614 5063 6515 7854 9133 |
| 0290 1761 2901 4375 6908 8050 9135 | 0434 2221 3663 5134 6566 7862 9267 |
| 0330 1765 2923 4634 6915 8084 9169 | 0565 2353 3678 5428 6609 7925 9314 |
| 0480 2104 2986 4785 7017 8163 9230 | 0607 2357 3685 5442 6697 7972 9522 |
| 0504 2167 3069 4848 7415 8205 9418 | 0608 2564 3737 5482 6744 8086 9634 |
| 0516 2187 3167 4876 7596 8220 9493 | 0729 2593 3921 5536 6778 8099 9640 |
| 0761 2246 3218 4885 7621 8265 9750 | 0759 2600 3922 5574 6918 8411 9680 |
| 0905 2250 3273 4922 7631 8416 9841 | 0967 2629 3924 5788 7107 8595 9740 |
| 0935 2259 3551 6009 7645 8461 | 1117 2701 4018 6082 7207 8696 |
| 0966 2316 3745 6011 7648 8502 | 1194 2731 4164 6087 7290 8746 |
| 1021 2449 3839 6031 7789 8582 | 1744 2941 4265 6102 7458 8802 |
| 1293 2566 3947 6035 7793 8588 | 1828 2952 4454 6266 7494 8939 |
| 1390 2639 3949 6193 7854 8685 | 1860 3219 4513 6267 7599 8980 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:31/03/23

| DAY - KUMARAN SERIES Dr No:180 | DAY - VISHNU SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.50000/- 485973 | 1st Prize Rs.50000/- 247968 |
| 2nd Prize Rs.7000/- 44399 | 2nd Prize Rs.7000/- 65215 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15461 22484 25793 37991 48717 | 25056 31269 38202 49046 57251 |
| 52186 53166 56415 71064 71323 | 70970 82155 86844 92706 96051 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0282 3174 3712 5370 6492 6812 8059 | 0458 0478 1180 3642 5661 6645 6937 |
| 8173 8212 9216 | 7205 8570 9086 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0214 1000 1535 1599 2597 3014 4908 | 0509 1244 1667 2759 3521 3706 3828 |
| 5857 7154 9694 | 4536 6970 8941 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 0944 2302 4253 5980 7532 8977 | 0059 0977 2775 3909 5613 7456 9422 |
| 0124 1049 2331 4336 6396 7549 9020 | 0063 1029 2787 4006 5632 7526 9476 |
| 0186 1055 2538 4348 6420 7645 9061 | 0142 1114 2833 4287 5672 7625 9512 |
| 0210 1248 2552 4405 6611 7834 9075 | 0309 1320 2907 4299 5706 7678 9534 |
| 0311 1371 2595 4624 6660 8062 9377 | 0311 1632 2986 4540 5816 7850 9668 |
| 0375 1455 2837 4723 6680 8110 9453 | 0319 1734 3044 4616 5952 8010 9674 |
| 0463 1498 3030 4914 6740 8193 9469 | 0342 1798 3244 4669 6099 8029 9721 |
| 0610 1514 3117 5147 6813 8301 9526 | 0355 1808 3339 4850 6234 8411 9769 |
| 0663 1567 3263 5179 6867 8331 9829 | 0704 2035 3425 4894 6294 8596 9814 |
| 0664 1634 3322 5289 6933 8347 9910 | 0765 2048 3460 4968 6336 8651 9947 |
| 0672 1636 3443 5325 6969 8437 | 0821 2472 3550 5049 6390 8929 |
| 0697 1677 3550 5542 7042 8463 | 0828 2530 3739 5378 6470 9070 |
| 0859 1762 3797 5754 7063 8578 | 0930 2592 3764 5404 6531 9379 |
| 0926 1887 4145 5830 7125 8766 | 0972 2686 3837 5428 6892 9395 |
| 0934 2016 4236 5858 7474 8844 | 0975 2734 3883 5469 7011 9412 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:31/03/23

| SWARNALAXMI SERIES Dr No:180 | DAY - LION SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 598526 | 1st Prize Rs.50000/- 742632 |
| 2nd Prize Rs.7000/- 35757 | 2nd Prize Rs.7000/- 73167 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14785 27547 35807 46289 53693 | 14745 24739 34868 48032 58358 |
| 59763 68993 79762 84769 96345 | 69423 79345 82351 85263 95374 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1013 1600 3220 3397 4894 5953 6090 | 2062 3033 4097 5214 5764 6086 6506 |
| 8000 8627 8972 | 7292 8387 8594 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1976 2433 3114 4618 4801 5479 6586 | 1357 1504 2089 2153 3724 4247 4827 |
| 7401 8620 8871 | 5226 7361 8595 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1822 3371 4739 6188 7535 8811 | 0089 1817 2462 3790 5291 7105 8884 |
| 0043 1871 3387 4876 6190 7550 8897 | 0150 1828 2650 3802 5377 7116 8894 |
| 0114 1943 3400 4987 6258 7698 9039 | 0195 1841 2681 3873 5485 7149 9189 |
| 0144 2051 3415 5089 6412 7873 9206 | 0224 1935 2794 3971 5893 7446 9411 |
| 0211 2306 3469 5092 6552 7909 9488 | 0472 2065 2910 4048 5920 8080 9552 |
| 0322 2548 3597 5138 6575 8190 9507 | 0482 2201 2932 4113 6478 8164 9568 |
| 0369 2691 3627 5154 6728 8244 9546 | 0619 2205 2943 4322 6491 8208 9696 |
| 0687 2695 3636 5194 7059 8247 9593 | 0695 2233 2955 4358 6510 8338 9770 |
| 0736 2706 3991 5203 7081 8288 9678 | 1031 2239 3073 4380 6693 8369 9899 |
| 0754 2805 4154 5440 7177 8297 9692 | 1042 2347 3134 4388 6872 8410 9918 |
| 1014 2939 4331 5523 7251 8319 | 1215 2349 3442 4415 6908 8466 |
| 1017 2979 4361 5525 7305 8354 | 1281 2371 3636 4536 6937 8644 |
| 1530 2998 4501 5565 7382 8610 | 1388 2402 3639 5054 6968 8687 |
| 1676 3013 4584 5602 7387 8751 | 1568 2408 3723 5094 6989 8785 |
| 1800 3243 4645 5644 7464 8757 | 1722 2450 3758 5206 7073 8863 |



## కౌన్సిల్ సమావేశానికి పెట్రోలు బాటిల్‌తో కౌన్సిలర్ సురేష్‌బాబు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో తన వార్డు నుంచి ఎన్నికైన రెండేళ్ళు అవుతున్నా ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని, పలు పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా వేయకపోవడంతో నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని అధికార పక్షానికి చెందిన ఇరవైవ వార్డు కౌన్సిలర్ సంకు సురేష్‌బాబు పెట్రోలు బాటిల్‌తో ఆత్మహత్యాయత్నం చేయడం సమావేశంలో కలకలం రేపింది. సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తాను వైసీపీ పార్టీకి చెందిన వాడినని, పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతోందని, మున్సిపల్ కౌన్సిలర్‌గా తాను ఎన్నికై రెండేళ్ళు అవుతున్నా తాను ప్రధానంగా ప్రజల కోసం కోరిన కల్వర్టు డ్రైయినేజీ, పైపు లైన్, రోడ్డు వేయకపోవడంతో ప్రజలు ముందుకెళ్ళలేకపోతున్నానని ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన పక్కనే కూర్చున్న జనసేన పార్టీకి చెందిన నాల్గవ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ ఆ పెట్రోలు బాటిల్‌ను తీసుకొనడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కౌన్సిలర్ల ఈ సంఘటనతో నిశ్చేష్టులయ్యారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, సహకరిస్తామని చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ దుర్గాప్రసాద్ హామీనివ్వడంతో కౌన్సిలర్ సురేష్‌బాబు శాంతించారు. ఆ పెట్రోలు బాటిల్‌ను మున్సిపల్ సిబ్బందితో దూరంగా పడవేయించారు.

## మరో విద్యుత్తు ఉద్యమానికి ఆస్కారమివ్వకండి

### సిఎం జగన్‌కు రామకృష్ణ లేఖ

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో విద్యుత్తు ఉద్యమానికి ఆస్కారమివ్వకండంటూ సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ ఏపీ సీఎం జగన్‌కు లేఖను రాసారు.ఈ లేఖ పత్రులను మీడియాకు విడుదల చేసారు.2020-21 విద్యుత్తు వినియోగంపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో యూనిట్టుకు 65 పైసలు వరకు వసూలు చేసే ఆదేశాలు ఇవ్వటం తగునా? అని రామకృష్ణ ప్రశ్నించారు.గత ఎన్నికల సందర్భంగా విద్యుత్తు చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీ తుంగలో తొక్కారన్నారు.ఇది మాట తప్పటం,మడమ తిప్పటం కాదా? అన్నారు. అదానీ బొగ్గుకొనుగోలుకు అధిక ధరను ఇస్తూ,ప్రజలపై విద్యుత్తు చార్జీలు భారం మోపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యుత్తు సర్దుబాటు చార్జీల భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.ప్రజా రంజక పాలనంటే పదే,పదే విద్యుత్తు చార్జీల భారాలు ప్రజలపై మోపటమా అని ప్రశ్నించారు.2014-19 విద్యుత్తు వినియోగంపై ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.2900 కోట్లు వినియోగదారులపై భారం మోపారన్నారు. మరో రూ.30383 కోట్లు గుదిబండ వేసేందుకు సిద్ధమయ్యారని ఆయన అన్నారు.

## టిటిడి యాజమాన్య పద్ధతులపై ఐఐటి ప్రొఫెసర్లు పుస్తక వివరణ



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం గురించి ,ఇక్కడ భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై రచయితలు లక్నో అహ్మదాబాద్‌కు చెందిన ఐఐఎం ప్రొఫెసర్లు ఎన్.రవిచంద్రన్, వెంకటరమణయ్య చక్కగా పుస్తకంలో వివరించారని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ పుస్తకాన్ని శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహంలో రచయితలు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మతోకలసి పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2017వసంవత్సరంనుంచి 2021 వరకు టిటిడి యాజమాన్య నిర్వహణ, భక్తుల రద్దీ నిర్వహణ, దర్శనం,అన్నప్రసాద వితరణ,లడ్డూల తయారీ, పంపిణీ, వసతి కల్పన అన్ని అంశాల్లో టిటిడి యాజమాన్య పద్ధతుల గురించి పరిశీలన చేసి చక్కగా పొందుపరిచారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కల్యాణకట్ట నిర్వహణ విధానం, మహిళ భక్తులు తలనీలాలు సమర్పించడానికి మహిళా క్షురకులను నియమించిన విషయాలు చక్కగా వివరించారని చెప్పారు. కల్యాణకట్ట, ప్రసాదాల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం టిక్కెట్లు బుక్‌చేసుకోవడం ,విరాళాలు తీసుకోవడం వంటి విషయాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టిటిడి ఎలా వాడుకుంటుందో చక్కగా రాశారని చెప్పారు. ఎంతో శ్రద్ధతో, ఓపికతో పుస్తకం రాసిన రచయితలు ఎన్.రవిచంద్రన్, వెంకటరమణయ్య లను ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2021 తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక, సేవా కార్యక్రమాలు, ప్రకృతి సేంద్రీయ గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యాలు తయారీ,వెంకన్న ఆస్తులు పరిరక్షణ, బంగారం డిపాజిట్లు, శ్వేతపత్రం, పదిరోజుల వైకుంఠద్వార దర్శనం, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం తదితర విషయాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి రచయితలకు వివరించారు.

## సోమశిల, కండలేరు జలాశయాల పరిధిలో 4.25 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి కాకాణి



**నెల్లూరు అర్బన్, మార్చి31,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి సంబంధించి సోమశిల,కండలేరు జలాశయాల పరిధిలో 4.25లక్షల ఎకరాల ఆయకట్టుకు 46టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానించినట్లు రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రొసెసిగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం ఆరుణమ్మ, జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు రెడ్డితో కలిసి రాష్ట్రవ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లా స్థాయి సలహామండలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ రెండో పంటకు పుష్కలంగా నీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లాలో ఉన్న రెండు రిజర్వాయర్లో నీరు అందుబాటులో ఉందని వెల్లడించారు. రైతులందరూ తక్కువ నీటి వినియోగంతో పండే చిరు ధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం శుభపరిణామమన్నారు.అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సాగునీరు, వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో ప్రజాప్రతినిధులు,రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సచివాలయ స్థాయి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహామండలిని ఏర్పాటు చేసి రైతు సమస్యలపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, వాకాటి నారాయణరెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,రైతుసంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చవద్దంటూ

# రోడ్లపై భైఠాయించిన గిరిజనులు

● తొమ్మిది గంటలు పాటు రాకపోకలు నిలుపుదల ● వైసిపి ఫ్లెక్సీల చింపివేత ● ఆసరాకు వచ్చే ఎమ్మెల్యేను అడ్డుకుని ప్రశ్నించాలని పిలుపు

**రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులు, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాల్లో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర మన్యం బంద్‌లో భాగంగా శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో తొమ్మిది గంటలు పాటు రాకపోకలు నిలుపుదలతో మండలకేంద్రంలో జరిగే వైయస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన మహిళ వెళ్ళకూడదని గిరిజన సంఘనేతలు తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. జీవో నెంబరు 52ను రద్దు చేయాలని ఆదివాసీనేత శింగిరెడ్డి అచ్చారావు అన్నారు. వైయస్ ఆసరా కార్యక్రమానికి వచ్చే ఎమ్మెల్యేని అడ్డుకుని బోయి వాల్మీకులను ఎస్టీ కూడాముట్టడి చేద్దామని పెద్దిరాజు పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 3తేదీన జరిగే రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశానికి వచ్చే గిరిజన ప్రజాప్రతినిధులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జరిగిన తీర్మానంపై వారి అభిప్రాయాలను అడగాలని అన్నారు. ఏప్రిల్ తొమ్మిదో తేదీన విశాఖలో జరిగే న్యాయ సదస్సుకు ముఖ్యనేతలు వెళ్ళాలని పెద్దిరాజు తెలిపారు. ఆదివాసీ నేత వంతు బాలకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆదివాసీల మనుగడకే ముప్పు ఉందన్నారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద గిరిజన సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. రాజవొమ్మంగి సిఐ బాజీలాల్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ ఐలు తోట్రపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీఫ్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.



రోడ్డుపై భైఠాయించిన గిరిజనులు

బంద్ జరిగింది. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసారు. రాకపోకలు స్తంభించి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి, ప్రభుత్వ కార్యాలయాలు తెరచి ఉంచినా, ఎవ్వరూ అటువైపు ఎన్ని లేని పరిస్థితి ఏర్పడింది. జెడ్డంగి, దూసరపాము.. లబ్బర్తి జంక్షన్, రాజవొమ్మంగి జంక్షన్‌ల వద్ద ఆదివాసీ ఉద్యోగ, ప్రజాప్రతినిధులు, ఆదివాసీయులు, యుటిఎఫ్, సిఐటియు నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఏలేశ్వరం.. నర్సీపట్నం మధ్య రాకపోకలు పూర్తిగా స్థంబించాయి. ఆర్టీసీ బస్సులు పూర్తిగా నిలుపుదల జరిగింది. అత్యవసర వైద్యసేవలకు మాత్రమే రాకపోకలను అవకాశం ఇచ్చారు. ఏప్రిల్ ఒకటో తేదీన రాజవొమ్మంగి జాబితాలో చేర్చడంపై ప్రశ్నించాలని ఆదివాసీ నేత తాము సూరిబాబు అన్నారు. రాజవొమ్మంగి గాంధీబొమ్మ సెంటర్ వద్ద కమ్యూనిటీ హాలు ప్రాంతంలో ఉన్న వైసిపి ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. దూసరపాము అడ్డు రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ బెంతు ఒరియా, బోయి వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చడంలో తీర్మానం చేస్తుంటే ఏడు గురు గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రి ఏమి చేస్తున్నా రన్నారు. గిరిజన తెగలు అభిప్రాయం అవసరం లేదా అని అన్నారు. అసెంబ్లీలో తీర్మానాలను వెనక్కి తీసుకునేవరకూ ఐటిడిఏ, కలెక్టరేట్ కార్యాలయాలను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో భోజనాలను ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో వంతు బాల కృష్ణ, తాము సూరిబాబు, తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు, సర్పంచులు కొండ్లసూరిబాబు, కుంజం జగన్నాధం, గొల్లపూడి రమణి, ఆగూరి సుబ్బలక్ష్మి, వీడి శివ, మిరియాల గణేష్, మిరియాల సత్యవతి, యుటిఎఫ్ నేతలు దాసరి పైడిమల్లి, పొట్ట బోయిన రమణ,ఆగూరి వెంకటరమణ, శింగిరెడ్డి అచ్చారావు, పులిమెట్ల మోహన్‌రావు, వజ్రపు అప్పారావు, చీడిపల్లిఅప్పారావు,మఠం విజయ్‌బాస్కర్, బొడా రఘుకృష్ణ, బారీ ఎత్తున గిరిజనులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని బంద్‌కు సంఘీభావం తెలిపారు.

# 18నెలల్లో 30.66కోట్ల అగరబత్తీల విక్రయాలు

### ప్రతి భక్తుడికి చేరాలనే సంకల్పం

### రూ.2కోట్లతో రెండవదశ తయారీప్లాంట్

### ప్రారంభంలో ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు తిరుమల ఆలయంలోని ఉప ఆలయాల్లో ,తిరుపతిలోని స్థానిక ఆలయాల్లో దేవుళ్ళకు అలంకరింపజేసి వినియోగించిన పూలతో తయారవుతున్న సువాసనల పరిమళభరితమైన అగరబత్తీలు భక్తులకు మరింతగా అందించాలనే టిటిడి చర్యలు తీసుకుంది. ఇందుకోసం తాజాగా 2కోట్లరూపాయలతో ఏర్పాటుచేసిన రెండవ యూనిట్ అగరబత్తీలు ఉత్పత్తి ప్లాంట్‌ను శుక్రవారం తిరుపతిలోని ఎస్వీగోశాలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. టిటిడి బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, దర్శన్‌సంస్థ ప్రతినిధులు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇక్కడ మీడియాప్రతినిధులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిటిడి పాలకమండలి,పూర్వ ఇఒ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,అప్పటి అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి మంచి ఆలోచనతో దేవుళ్ళకు వినియోగించి తొలగించిన పూలతో వ్యాపారధోరణితోగాక భక్తిభావంతో తయారుచేసిన అగరబత్తీలను భక్తులకు అందించాలనే సంకల్పం శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో తొలిప్లాంట్‌ను ఏర్పాటుచేసి, 2021 సెప్టెంబర్ 13న 7రకాల అగరబత్తీలను తయారుచేయడం ,మార్కెట్లోకి తీసుకువచ్చి విక్రయించడం ప్రారంభమైందన్నారు. తొలిరోజుల నుంచి ఇటీవల వరకు రోజుకు 15వేల అగరబత్తుల ప్యాకెట్లు ఏడు రకాలు తయారయ్యేవన్నారు. 18నెలల కాలంలో దాదాపు 30.66కోట్ల అగరబత్తీలు ప్యాకెట్లు విక్రయాలు జరిగాయన్నారు. 2021 నుంచి దేశవిదేశాల్లోని భక్తుల నుంచి వస్తున్న అనూహ్యస్పందనతో వినియోగించిన పూలతో తయారైన అగరబత్తీలకు విశేష డిమాండ్ ఉందన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు వెంకన్న లడ్డూలతో బాటు అగరబత్తీలు కొనుగోలు చేస్తున్నారు. భక్తుల డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తి జరగకపోడంతో దేశంలోని భక్తులు టిటిడి అగరబత్తీలకోసం నిరీక్షిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అగరబత్తీల ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండింతలు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా మొదటి ప్లాంట్ పక్కనే 2కోట్ల రూపాయలతో రెండవప్లాంట్ సిద్ధం చేయడంతో 200మంది మహిళ సిబ్బందితో ప్రస్తుతం రోజుకు 30వేల అగరబత్తీల ప్యాకెట్లు ఉత్పత్తి చేస్తున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. డిమాండ్ తగ్గట్లుకు అగరబత్తీలను ఉత్పత్తి చేసి మరింత ఎక్కువమంది భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులు కూడా భగవంతుని సాక్షాత్కారంలా ఈ అగరబత్తీలను కొనుగోలుచేసి విశేషస్పందన తెలియజేస్తున్నారన్నారు.

# స్వచ్ఛమైన పాలు,పెరుగు,నెయ్యి ఉత్పత్తి దిశగా టిటిడి అడుగులు!

### 150వరకు దేశీయ గోవుల సమీకరణ


### రూ.11కోట్లతో ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్

### ప్రారంభోత్సవంలో ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడే కలియుగంలో సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిగా అవతరించి భక్తులను కటాక్షిస్తున్న నేపథ్యంలో, స్వామివారి నిత్యకైంకర్యాలకు అవసరమైన పాలు,పెరుగు, వెన్న,నెయ్యి స్వచ్ఛమైనవి తయారుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకోసం టిటిడికి ప్రతి రోజూ అవసరమైన 4వేల లీటర్ల పాలును దశలవారీగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దేశవాళీ గోజాతులను అభివృద్ధి చేయడానికి దాతల సహకారంతో 500 దేశవాళీ గోవులను సమీకరించాలని టిటిడి నిర్ణయించింది. ఇందులో ఇప్పటికే రాజస్థాన్ నుండి 120కిపైగా గిర్,కాంక్రీజ్ జాతి దేశవాళీ జాతుల గోవులను తిరుపతి ఎస్వీగోశాలకు తీసుకువచ్చారు. ఈ గోవులకు అవసరమైన బలమైన సమగ్రపోషణ దాణా సొంతంగా తయారుచేసేందుకు 11కోట్ల రూపాయలతో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్ నిర్మించింది. ఈ ప్లాంట్‌ను శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం మీడియాప్రతినిధులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సొంతంగా టిటిడి ఏర్పాటుచేసిన ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్‌కు,దాత ఒకరు 2కోట్ల రూపాయలు విరాళం అందించారని తెలిపారు. ఈ ప్లాంట్‌లో బలవర్ధకమైన దాణా తయారీ మొదలైందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతో బాటు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాలకు ,టిటిడికి రోజువారీగా అవసరాలకు 4వేల లీటర్ల పాలు కావాలని, సొంతంగా పాలను సమీకరించేందుకు ఫీడ్‌మిక్సింగ్ ఉత్పత్తి ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ఒక్కో దేశవాళీ గోవు ఇస్తున్న పాల ఉత్పత్తి కంటే 15శాతం వరకు పెరుగుతుందన్నారు. ఎస్వీగోశాలలో లేగదూడల పెంపకం, గోవుల పెరుగుదల, వాటి ఆరోగ్యం,పునరుత్పత్తి,నాణ్యమైన పాల ఉత్పత్తికి గోవులకు అందించే మేత అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి ,దేశవాళీ గోసంతతిని మరింత అభివృద్ధి చేయడం కోసం శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, అమెరికాకు చెందిన న్యూటెక్ బయోసైన్సెస్ సంస్థతో మూడు రకాల ఫార్ములాలతో కల్తీలేని నాణ్యమైన పశువుల దాణా సొంతంగా తయారుచేసుకోవడానికి పరస్పరం ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, గోసంరక్షణట్రస్ట్ సభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్: మంత్రి సురేష్



**యర్రగొండపాలెం, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి కావడం వలన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 3వ విడత వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014లో జరిగిన ఎన్నికల సందర్భంగా పచ్చనేతలు ఏదో ఒక రకంగా తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న దుర్బుద్ధితో అనేక వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్కవాగ్దానం నెరవేర్చలేకపోయారని ఆయన విమర్శించారు. వైఎస్సార్ అధికారంలో ఉన్న సమయంలో పొదుపు మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చారని, ఆయన తనయుడు మరో అడుగు ముందుకు వేసి సున్నా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారన్నారు. కులమతవర్గాలు రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేస్తు జగనన్న రాష్ట్రంలో రామ రాజ్యాన్ని అమలు పరుస్తున్నారి, మరో మూడు దశాబ్దాల పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆయన హర్షధ్వనుల మధ్య అన్నారు. అనంతరం పుల్లలచెరువు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లో ఉన్న 1670 గ్రూపులకు చెందిన 16,670 మంది లబ్ధిదారులకు రూ. 8.10 కోట్ల ఆసరా చెక్కును మంత్రి మహిళా గ్రూపులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌డిఎ పిడి బాబూరావు, డిఎల్‌డిఓ బివిఎన్ సాయికుమార్, తహసిల్దార్ రవీంద్రరెడ్డి, ఎంపిడిఓలు రామసుబ్బరాయుడు, రాజ్యలక్ష్మి, వైఎస్సార్ క్రాంతిపథం ఏరియా కో ఆర్డినేటర్ కె లక్ష్మీరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీని వాసరెడ్డి, మాజీ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల జడ్పీటీసి సభ్యులు చేదూరి విజయభాస్కర్, రామావత్ వాగ్యానాయక్, పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఎం బాలగురవయ్య, యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల పార్టీ అధ్యక్షులు కెటుబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి,ఎస్టీసెల్ జిల్లా అధక్షులు రాములు నాయక్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు డి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి బి బాలచెన్నయ్య,సర్పంచ్ అరుణాబాబు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణానికి శాస్త్రోక్తంగా ముత్యాల తలంబ్రాలు ఊరేగింపు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామనవమి పర్వదిన వేడుకల్లో రెండవరోజు శుక్రవారం సాయంత్రం సీతారాముల కల్యాణమహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ కల్యాణమహోత్సవానికి ముందు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుంచి మంగళవాయిద్యాలతో ఏనుగుల మీద ముత్యాలతలంబ్రాలను ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు కోదండరామాలయంకు చేర్చారు. ఇక్కడ ఎంతో భక్తిప్రపత్తులతో ముత్యాల తలంబ్రాలను ఆలయంలోనికి తీసుకెళ్ళారు. మూలవిరాట్టు పాదాల చెంత ఉంచి పూజలుచేశారు. ఆలయప్రాంగణంలో రాత్రి జరిగిన సీతారాములకల్యాణం వేడుకగా జరిగింది. గృహస్థ భక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి స్వామివారి కల్యాణంలో పాల్గొని పునీతులయ్యారు. భక్తులకు ఉత్తరీయం, రవికె, ఒక లడ్డూప్రసాదం బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోదండరామాలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, గోవిందరాజన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## లోకక్షేమం కోసం సుదర్శన, నవగ్రహ హోమాలు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శుక్రవారం సుదర్శన,నవగ్రహ హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ పాల్గొనగా, టిటిడి వేదపండితులు శ్రీదేవి భూదేవిసమేత శ్రీనివాసస్వామి సమర్పచన, శతరుద్రాభిషేకసహిత శ్రీరుద్రహోమ, నవగ్రహహోమ, సుదర్శన హోమ కార్యక్రమం జరిపించారు. వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి పర్యవేక్షణలో ఈ హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఔషధీవనంకు పూజలు చేసి తులసి మొక్కను నాటారు.

## తల్లి అవగాహన రాహిత్యంతో 8 నెలల పసిబిడ్డ మృతి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక తల్లి అవగాహన రాహిత్యం 8 నెలల ఆమె పసిబిడ్డను బలితీసుకుంది.విజయవాడ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వేడి నీటిలో ప్రమాదవశాత్తు పసిబిడ్డపడి తీవ్రంగా గాయపడింది.చికిత్స పొందుతూ మరణించింది.పోలీసులు అందజేసిన సమాచారాన్ని అనుసరించి లంబాడీపేటకు చెందిన ఆదిమల్ల ప్రణితి, ప్రేమ్‌కుమార్‌లు భార్యభర్తలు,వీరికి 8 నెలల పాప ఉంది.ప్రేమ్‌కుమార్ సెంట్రింగ్ పనిచేస్తుండగా, ప్రణితి ఇంట్లోనే ఉంటుంది.భర్త పనికి వెళ్ళిన సమయంలో ప్రణిత పాపను మంచంపై నిదురపుచ్చింది.స్నానం కోసం నీళ్ళను పెట్టుకునే క్రమంలో బక్కెట్ ఎలక్ట్రికల్ హీటరు ఉంచి బయటకు వెళ్ళింది. నిదుర దొర్లిన పాప పక్కనే ఉన్న హీటరున్న నీళ్ళ బక్కెట్‌లో పడింది,తల్లి ఇంట్లోకి వచ్చేసరికి బిడ్డ బక్కెట్లో పడి ఉండటాన్ని గమనించి,వెలికి తీసింది.ఈ ఘటనలో పాప శరీరమంతా కాలింది,ఆమెను ఆస్పత్రికి తీసుకుని వెళ్ళగా చికిత్స పొందుతూ పాప మరణించింది.ఘటనలో తల్లి నిర్లక్ష్యం స్పష్టంగా ఉందని పోలీసులు తెలిపారు.

## వింజమూరు మండలం శంఖవరంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**వింజమూరు(నెల్లూరు), మార్చి31 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుకరాళ్ళతో దాడిచేసుకున్న సంఘటనలో 7మంది గాయాలపాలయ్యారు.

శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్స వాలకు ఉభయం తీసుకెళుతున్న సమయంలో ఇరువర్గాల వారు వాదో పవాదాలకు దిగి ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుకరాళ్ళతో దాడి చేసుకున్నారన్నారు. గురువారం రాత్రి స్వల్ప వివాదం జరగింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన దాడిలో సర్పంచ్ వర్గానికి చెందిన సానం గంగిరెడ్డి ,లింగాలదిన్నె రవీంద్రరెడ్డికి తీవ్ర గాయాల య్యాయి. మరో వర్గానికి చెందిన నంబూరు శ్రీనివాసులురెడ్డి, లెక్కల సాయిరెడ్డి, నంబూరు సుబ్బారెడ్డి, లెక్కల సుమన్ లకు గాయాలు కావడంతో వారిని చికిత్సకై ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వైశ్యాబ్యాంక్‌చే రూ.10లక్షలు విలువచేసే అంబులెన్స్ వితరణ

**శ్రీకాళహస్తి,మార్చి 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులతో పాటు వివిధ సంస్థలు విరాళాలను అందిస్తున్నారు. ఇటీవల ఐఎన్‌జి వైశ్యాబ్యాంకు అధికారి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చినపుడు ఇక్కడ అంబులెన్స్ ప్రాధాన్యత గురించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభ్యర్థించారు. వారు వెంటనే అంబులెన్స్ అందించుటకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం శుభ మూహూర్తగా అంబులెన్స్‌ను అందించుటకు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో అంబులెన్స్‌ను దేవస్థానంకు అప్పగించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులకు ఏదైనా ఇబ్బంది ఏర్పడినపుడు ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ సదుపాయం లేదని వివరించారు. ఐఎన్‌జి వైశ్యాబ్యాంకు సుమారు రూ.10లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కరూర్ వైశ్యాబ్యాంకు వారు అధునాతన సౌకర్యాలతో కల్గిన అంబులెన్స్ దేవస్థానంకు అందించటం వారి సేవా నిరతికి నిదర్శనం అన్నారు.ఈ అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్స్, ఎమర్జన్సీ సిస్టం మోనిటరింగ్ కల్గిన అంబులెన్స్‌ను ఇవ్వటం జరిగింది.భక్తులకు ఎటువంటి ఆపద జరిగిన తక్షణమే ఇటువంటి ఇబ్బంది లేకుండా ఆసుపత్రికి తరలించేందుకు అనుకూలంగా ఉంటుందని అలాగే దేవస్థానంకు విచ్చేస్తున్న దివ్యంగుల కోసం నాలుగు వీల్‌ఛైర్లు కూడా దేవస్థానంకు అందజేసారు. ఈ సందర్భంగా కరూర్ వైశ్యాబ్యాంకు డైరెక్టర్,స్థానిక బ్యాంకు సిబ్బందికి అభినందించారు.ఈకార్యక్రమాల్లో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ట్రాన్స్‌పోర్టు ఇన్‌చార్జి మునిరెడ్డి, వేద పండితులు శ్రీవత్స,అర్చకులు రామకృష్ణశర్మ,కరూర్ వైశ్యాబ్యాంకు ఎజిఎం జి.నరేంద్ర గుప్తా, బ్రాంచి మేనేజర్ ఎల్ వీరాంజనేయులు పాల్గొన్నారు.




దేవస్థానంకు అంబులెన్స్‌ను అందిస్తున్న బ్యాంకు అధికారులు

వార్త


ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్

# విద్యావ్యాపారాన్ని అడ్డుకోలేమా?


ఆశ అత్యాశగా మారితే అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు లేకుండా ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగా రూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకరమైన దుష్పరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టం కొద్దీఈ పరిస్థితి విద్యావిధానంలో చోటు చేసుకుంటుంది. రాత్రికి రాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరుల అవతారం ఎత్తాలని ఆరాటపడే దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీవిద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానం వ్యాపార వస్తువుగా మార్చివేశారు. లక్ష్మీ ప్రసన్నులకే సరస్వతీకటాక్షం అన్నట్లుగా పరిస్థితి తయారైంది. డబ్బున్నవారికే నాణ్యమైన విద్యలభిస్తుంటే సామాన్యులకు అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. విద్యను కొనుక్కునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల అవసరాలను, ప్రభుత్వరంగంలో పడిపోయిన విద్యా ప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తి కాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి.అయినా వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయి. విధిలేని పరిస్థితుల్లో కొందరు తల్లిదండ్రులు ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లిస్తుండగా మరికొందరు చెల్లించలేమంటూ గతంలో రోడ్లమీదకు వచ్చి నిరసనధ్వనులతో ఉద్యమాలు కూడా చేశారు. మరొకపక్క విద్యార్థి సంఘాలు రగిలిపోతున్నాయి. ప్రైవేట్ విద్యావ్యాపారం అధికారులు అదుపు చేయలేనంత స్థాయికి ఎదిగిపోయింది. కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలే ప్రభుత్వ యంత్రాంగాన్ని నియంత్రిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఈ వ్యాపారం ఇంత బరితెగించిపోవడానికి ముందుగా నిందించాల్సింది పాలకులనే. ప్రభుత్వరంగంలో పాఠశాలల్లో ప్రమాణాలు అడుగంటడంతో సామాన్యులే కాదు రోజువారీ కూలీలు సైతం ప్రైవేట్ విద్యపై మొగ్గు చూపుతున్నారు. అవునన్నా కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక విధిలేని పరిస్థితుల్లో సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు మరికొందరు అధికారులు స్వలాభాపేక్షతో ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగాల్లో విద్యాప్రమాణాలు దిగజార్చుతున్నారేమోననే ఆరోపణలను కొట్టివేయలేం. కొన్ని పాఠశాలల్లో గత నాలుగైదేళ్లుగా పరిశీలిస్తే వంద,రెండువందల శాతం వరకు పెంచిన యాజమాన్యాలున్నాయి. అంతేకాదు పుస్తకాలు తాము చెప్పినవే, తమవద్దనే, తాము నిర్ణయించిన ధరకే కొనాలనేది కొన్ని పాఠశాల యాజమాన్యాలు నిబంధనలు విధిస్తున్నాయి. స్కూల్ యూనిఫారమ్ దుస్తుల ఎంపిక నుండి చివరకు బ్యాడ్జీల అమ్మకాల్లో కూడా కమిషన్‌లకు అలవాటుపడిన యాజమాన్యాలు కూడా లేకపోలేదు. ఈ దోపిడీ ఇంత బహిరంగంగా జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.చట్టాలు లేవని కాదు. ఉన్న చట్టాలు అమలు చేసే సత్తా అధికార గణానికి లేదేమోననిపిస్తున్నది. 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలు విధించారు.క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. అది త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోయారు. 1984లో ఏకంగా ఒక జీవో జారీచేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లు హెచ్చరికలు జారీ చేశారు. ఆ తర్వాతఎన్నో ప్రకటనలు వెలువడ్డాయి. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలనితేలిపోయింది. ఆతర్వాత 2007లో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని నియమించారు.కమిటీ సమగ్ర అధ్యయనం అనంతరం నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి అంటూ మూడు కేటగిరులుగా పాఠశాలలనువిభజించారు. దీనిప్రకారం యేయే స్కూళ్లు ఎంతెంత ఫీజులు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలు ఇచ్చారు.ఆతర్వాత కూడా మరెన్నో జీవోలు వచ్చాయి. కానీ ఇవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒర్లిఒర్లివారుపోతారు వండుకతిని వీరు పోతారన్నట్లు పాలకుల హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ఫీజుల వసూళ్ల ఏమాత్రం తగ్గదం లేదు.వారు అలాఎందుకు మాట్లాడుతున్నారో తమకు తెలుసు. వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. ఇందులో ప్రైవేట్ యాజమాన్యాలను తప్పుపట్టాల్సిన పనిలేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు కల్పించిన పాలకపెద్దలనే నిలదీయాలి. కొత్త చట్టాలు తీసుకువస్తామంటూ భయపెట్టాలనుకునే రోజులు పోయాయి. ఉన్న చట్టాలను అమలు చేయలేనివారు కొత్త చట్టాలు ఎలా తెస్తారు.తెచ్చినా ఏమేరకు అమలుచేస్తారు. అంతేకాదు ఆ చట్టాల నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయకులు కాదు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టాల్లోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు.వారికి మార్గాలు చూపించేవారు ప్రభుత్వంలోనే కొందరు ఉంటారు.ఇప్పుడు కావాల్సింది కొత్తచట్టాలు, హెచ్చరికలు, పత్రికాప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తున్నయాజమాన్యాల గురించి తెలియంది కాదు. అది తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు.

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్ప వాడవుతాడు.



బేకన్

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

# చిత్తశుద్ధి చూపండి.. ఈ దారుణాలనాపండి

**ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ, ఆర్థికబలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోలేమనే నమ్మకం పెరిగిపోతున్నది.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించేకొద్దీమంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోనిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు, ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి.గత నాలుగైదువారాలుగా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా ఉలిక్కిపరుస్తున్నాయి. ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతి కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే ఆటవిక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నిన్న బుధవారం భూపాలపల్లిజిల్లాలో ఒక వ్యక్తి ఇంటర్మీడియేట్ చదువుతున్న తన సొంతకుమార్తెను, భార్యను అత్యంత కిరాతకరంగా నరికిచంపాడు. కేవలం మద్యం తాగేందుకు అడిగిన డబ్బులు ఇవ్వనందుకు భార్యపై దాడి చేసి విక్షణారహితంగా నరుకుతుండగా తల్లిని కాపాడేందుకు కుమార్తె అడ్డుపోవడంతో ఆమెను కూడా నరికివేశాడు. ఆ తరువాత కుమారుడిపై దాడికి తెగబడడంతో పారిపోయి తప్పించుకొన్నాడు. నిందితుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అంతకుముందు కర్నూలు జిల్లాలో వివాహమైన రెండు వారాలకే నవ వధువును, ఆమె తల్లిని కొత్త పెళ్లికొడుకు, ఆయన తండ్రి కలిసి దారుణంగా కత్తితో పొడిచి హతమార్చారు. పెళ్లికుమార్తె తండ్రిపై సైతం దాడికి పాల్పడగా ఆయన గాయాలతో తప్పించుకున్నాడు. హైదరాబాద్ శివారులో ప్రేమకు అడ్డువస్తున్నాడనే అనుమానంతో ఒక యువకుడు తన స్నేహితుడ్ని దారుణంగా హత్యచేయడమే కాదు తల, గుండె లాంటి శరీరభాగాలను వేరుచేశాడు. ఇక నిన్నసంగారెడ్డి జిల్లాలో ఝరాసంఘం మండలం, బద్దిపూడులో పంట పొలంలో ఏర్పడిన చిన్న తగాదా సొంత పెద్దనాన్ననే హత్యచేశాడు. మంగళవారం మధ్యాహ్నం పెద్దనాన్న చంద్రయ్య పొలానికి పోతున్నాడని తెలుసుకున్న నిందితుడు స్కూటర్‌ను అడ్డగించి తల్వార్‌తో మెడపై వేటువేసి తలామొండెం వేరు చేశాడు. ఆ తర్వాత చంద్రయ్య తలతో ఊరిమధ్యలో ఉన్న బసవేశ్వర విగ్రహం వద్దకు తీసుకు వచ్చి తానే చంపినట్లు ప్రకటించి ఆ తర్వాత తలతోపాటు ఆటోలో వెళ్లి రోడ్డుపక్కనే పడేసినట్టు పోలీసుల కథనం. అంతకు ముందు నల్గొండజిల్లా త్రిపురారం మండలం అంజనపల్లిలో ఒక యువకుడిని హత్యచేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా కోడంగల్‌లో మంగళవారం బీమా డబ్బుకోసం కన్నతండ్రినే హత్యచేసి రోడ్డుప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేశాడో ప్రబుద్ధుడు.రెండో కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కడపజిల్లా పులివెందులలో పట్టపగలుఅందరు చూస్తుండగా ఒక యువకుడు జరిపిన కాల్పుల్లో మరొకరు మృతి చెందగా ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక యువకుడు పెండ్లికి నిరాకరించిందని యువతిపై బెంగళూరులో ఒక్కసారిగా దాడిచేసి ఏకంగా పదహారుసార్లు కత్తితో కర్కశంగా పొడిచాడు. అందరూ చూస్తుండగానే రక్తపుమడుగులో ఆ యువతి కూలిపోయింది. నిందితుడు శ్రీకాకుళానికి చెందిన వ్యక్తికాగా, మృతిచెందిన యువతి కాకినాడ నివాసి. ఇలా ఏదో ఒకరోజు కాదు నిత్యం ఇలాంటి దారుణాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అంతకుముందు హైదరాబాద్‌నగర శివారు కూకటిపల్లిలో భార్యను కన్నబిడ్డను,అత్తను రాక్షసుడిగామారిన భర్త అత్యంత కిరాతంగా మట్టుపెట్టాడు. ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. గచ్చిబౌలిలో ఒక మహిళను ముక్కలు ముక్కలుగా నరికి సంచిలోవేసి మూటకట్టి పడేశారు. చనిపోయిందెవరో తెలుసుకోవడానికి కూడా పోలీసులకు సవాల్‌గా మారింది. ఇక

ఒక్క మాట

దేవరకొండకు చెందిన ఒక గిరిజన యువతిని బండరాళ్లతో కొట్టిన సంఘటన కలకలం రేపింది. ఇలా నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది పాలకులనే. నేరప్రవృత్తి జరుగుతున్న మాట వాస్తవమే కావొచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం.ఈ మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారు.ఇక మద్యం విషయంలో పాలకులే ఆదాయం కోసం పెంచి పోషిస్తున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించి ప్రభుత్వమే తాగండి, తాగించండి అన్నట్లు వ్యవహరిస్తున్నది. ఇక ఆ విషయాలు అలా వదిలేస్తే చట్టంలోని లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో కూడా పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు. గతంలో కంటే శిక్షల శాతం పెరిగినా నేటికి అధికశాతం కేసులు వీగిపోతున్నాయి.ఇందుకు దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం,రాజకీయ జోక్యం కూడా ఇంకో కారణంగా చెప్పొచ్చు. గతంలో విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పట్లో అది పోలీసు శాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంతో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంతో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగు చూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఏదిఏమైనా అప్పటి ఆయేషాహత్య, నిన్న అనూష హత్య, ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. రక్తంపంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీరుస్తారు? ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని,వెలుగుచూడని కేసులు ఎన్నోఉన్నాయి. విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు వరుసగా జరుతున్న సంఘటనలు వెల్లడిస్తున్నాయి.సాంకేతికంగా ఎంతోఅభివృద్ధి సాధించాం, విద్యావిధానంలో ఎన్నో మార్పులు చేసుకుంటున్నాం. మనతెలుగు రాష్ట్రాలకు చెందిన ఒకరిద్దరు కాదు వేలసంఖ్యలో ఎంతో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఐటిరంగంలో కానీ, వైద్యరంగంలో కానీ మరెవరికి తీసిపోని విధంగా తెలుగు రాష్ట్రాల గౌరవప్రతిష్టలకు ప్రపంచపటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి చెడులను పట్టించుకోకుండామద్యం, మాదకద్రవ్యాల మత్తులో పడి జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటివారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. అదే జీవితమనే భ్రమలో విహరిస్తూ సభ్యసమాజం తలవంచుకునేలా ప్రవర్తిస్తున్నారు. ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ,ఆర్థిక బలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. దీనికితోడు రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా దృఢచిత్తంతో,నిజాయితీతో నిర్భయంగా నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే అధికారులు కరవైపోయారు. రాజకీయనాయకుల దయాదాక్షిణ్యాలపై పోస్టింగులు తెచ్చుకుంటూ వారి పెదవుల కదలికలకు అనుగుణంగా నడుచుకునే ఈ దురదృష్టపు రోజుల్లో ఆ సేవానిరతి ధైర్యసాహసాలను ఆశించడం పొరపాటే అవుతుంది.అలాంటి సమర్థులైన నీతి నిజాయితీ పరులైన అధికారులు అసలు లేరని చెప్పడంలేదు. కానీ వారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నది. ఏదిఏమైనా నేరాలను నియంత్రించడం త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు. ●

# చైనా కొత్త నేస్తం హోండురస్


కనుమ ఎల్లారెడ్డి

హోండురస్ మధ్య అమెరికాలో కరేబియన్ సముద్ర తీరంలో ఉంది. ఇది స్పానిష్ పాలన నుండి క్రీస్తు శకం 1821లో స్వాతంత్ర్యం పొందింది. రాజధాని టిగుసిగల్పా. కరెన్సీ లెంపిరా, భాష స్పానిష్. హోండురస్‌లో అరటి విరివిగా పండుతుంది. అదేవారి ప్రధానమైన,ముఖ్యమైన పంట. అరటితోపాటు పొగాకు, పత్తి, మొక్కజొన్న,కాఫీ కూడా పండిస్తారు. ఇటీవల చైనా రాజధాని బీజింగ్‌లో ఇరుదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. చైనా విదేశాంగ మంత్రి అయిన క్విన్‌గాంగ్, హోండురస్ విదేశాంగ మంత్రి ఎడ్వ్యూరా రోరైనా దౌత్యసంబంధాలు ఏర్పరచుకోవాలని నిర్ణయించారు. ఇరువురు కలిసి పనిచేయాలని, కొన్ని ఒప్పందాలపై కూడా సంతకాలు చేసుకున్నారు. మా ఇద్దరి కలయిక నూతన శకానికి నాంది అని ప్రకటించారు. ఒకరి సార్వభౌమత్వం,ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోవాలని తీర్మానించారు. ముఖ్యంగా ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోవడం తగదు అని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, రిపబ్లిక్ ఆఫ్ హోండురస్ మధ్య బలమైన దౌత్యబంధం ఏర్పాటు అయింది. అయితే ఇది ఎంతకాలం ఉంటుందో చెప్పడంకష్టం. ఏదో లాభం ఆశించే చైనా హోండురస్‌తో జతకట్టింది. ప్రాదేశిక సమగ్రత అంటూ హోండు రస్‌ను కట్టిపడేసింది. అసలు కరేబియన్ దేశాలతో ఎన్నడూ చైనా ఒప్పందం చేసుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు ప్రస్తుతం హోండురస్‌తో జతకట్టింది అంటే అక్కడ విరివిగా పండుతున్న అరటితోటల విషయం కావొచ్చు. అలాగే కాఫీ, మొక్కజొన్న పం టల గురించి కావొచ్చు. తమ దేశ పౌరులకు కావలసిన ధాన్యం మొక్కజొన్న. మొక్కజొన్న హోండురస్‌లో బాగానే చెప్పుకో దగ్గస్థాయిలో పండుతుంది.ఆ అవసరం నిమిత్తం హోండురస్‌తో కొత్త పల్లవి అందుకుని స్నేహాన్ని కాంక్షిస్తుంది. హోండురస్ మాత్రం ఆసియాలో అత్యంత బలమైన దేశం చైనాతప్ప మరొకటి లేదని పేర్కొంది. తమ దేశభద్రత దృష్ట్యా చైనాతో చేతులు కలపవలసి వచ్చింది. ఈ చర్యలన్నింటిని భారత్, అమెరికా గమనిస్తున్నాయి. హోండురస్ దగ్గర ఎటువంటి మారణాయుధాలు లేవు. తమ దేశ భద్రత కోసమే హోండురస్, చైనా అక్కున చేరింది అనేది సుస్పష్టం. అందుకే చైనా ప్రాదేశిక సమగ్రత, దేశాల అక్రమణ వంటి చర్యలకు ఎవరు పూనుకోరాదని సెలవిచ్చింది. చైనా మాటలు ఎంతవరకు నమ్మశక్యంగా ఉంటాయో హోండురస్‌కు తెలియదు. ఒక అగ్రదేశంతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అది సంబరపడిపోతోంది. ఈ దిశలో చైనా హోండురస్‌తోపాటు మరికొన్ని దేశాలను తమవైపునకు తిప్పుకోవాలని అభిలాషిస్తోంది. అందుకే బీజింగ్‌ను ఆహ్వానించింది. ఆ ఆహ్వానం మన్నించే హోండురస్ చైనాతో జతకట్టింది. ఈ కొత్త స్నేహం ఎన్నినాళ్లు ఉంటుందో కాలమే చెప్పాలి. అరటి దిగుమతిలో ఏమాత్రం తేడా వచ్చినా చైనా స్నేహంలో వైఖరిలో మార్పు వస్తుంది. అది హోండురస్ గ్రహించి ఆచితూచి అడుగులు వేయాలి. రెండు దేశాల పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లితే మంచిది. లేకపోతే స్నేహం బెడిసి కొడుతుంది. ఈ కొత్త స్నేహం చరిత్రలో నిలబడాలని కోరుకుందాం. ఏమాత్రం తేడాలు, బేదాభిప్రాయాలు పొడచూపితే మాత్రం చైనా స్నేహాన్ని విశ్వంలో ఏ దేశం హర్షించదు. ●

# ఆత్మవిశ్వాసంతోనే గెలుపు సాధ్యం

తండా సదానందం

పాఠశాల విద్య పూర్తి చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి మొదటిమెట్టు లాంటిది పదవ తరగతి. పదవ తరగతి పాస్ అయితేనే ఉన్నత విద్యకు అంకురార్పణ జరుగుతుంది. ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన సంవత్సరం 10వ తరగతి. ఈ విద్యాసంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని 10 సంవత్సరాల పాఠశాల విద్యకు సార్థకత లభించేలా ఉత్తీర్ణత సాధించడం అత్యంత అవశ్యకం. అందుకు విద్యార్థి దగ్గర నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా సమయస్ఫూర్తితో వ్యవహరించవలసిన అవసరం ఉంది. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యావిషయపరంగా ఉపాధ్యాయులు, భౌతిక వసతులు, ఆహారం వంటి అవసరమగు వనరులను అందించడానికి తల్లిదండ్రుల సహకారం అవసరం. నేడు విద్యావిషయపరంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పోటాపోటీగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నాయి. ప్రభుత్వం కూడా ప్రభుత్వపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఆ తరగతులకు హాజరయ్యేందుకు ఉదయం సాయంత్రం అల్పాహారం స్నాక్స్ అందివ్వడం జరిగింది. అంత మాత్రమే కాకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు వినూత్నంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు ప్రిపరేటరీ పరీక్షలు, వందశాతం ఫలితాల సాధనకు లిటిల్ టీచర్ ప్రోగ్రాములు నిర్వహించడం, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేవిధంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్, ఎస్‌సిఆర్‌టి నుండి అభ్యాస దీపికలు ఇవ్వడం జరిగింది. పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేకశ్రద్ధ వహించడం, 100 శాతం ఫలితాల సాధన దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ సకాలంలో డిసెంబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తిచేసి విద్యార్థులను సమాయత్తం చేస్తున్నారు, చేశారు.పదవ తరగతి విజయవంతంగా పూర్తి చేయడానికి ఇదంతా ఒక ఎత్తైతే పరీక్షల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సమయపాలన పాటించి చక్కగా ప్రజెంట్ చేయడం అత్యంత ప్రాముఖ్యత గల విషయం. సంవత్సరమంతా కష్టపడి చదివి సాధన చేసిన పరీక్షల రాయడంలో విఫలమైతే, ఫలితం తారుమారయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది విద్యార్థులు పరీక్షలు అనగానే భయాందోళనకు గురవుతుంటారు. కంగారుగా ఆత్రుతతో పరీక్షలలో తెలిసిన విషయాలను కూడా చక్కగా రాయక తక్కువ మార్కులు లేదా అనుత్తీర్ణత పొందటం జరుగుతుంది. వీటిని అరికట్టడానికి విద్యార్థులు జాగ్రత్తగా కొన్ని సూచనలు పాటించవలసిన అవసరం ఉంది. విద్యార్థులు సంవత్సరం ఆరంభం నుండి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అనేక పరీక్షలు రాయడం, వాటికి ప్రిపేర్ కావడం జరుగుతుంది. కనుక పరీక్షకు ముందు నూతనంగా కొత్త అంశాలను చదవకూడదు.చదివిన వాటినే పదేపదే మననం చేసుకోవాలి.ప్రతిరోజు ఒకే విధంగా సమయపాలన పాటించాలి.ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొనడం, తినడం లాంటివి చేయాలి. వీలైనంతవరకు ఇష్టమైన చక్కటి శాఖాహారాన్ని మాత్రమే భుజించాలి. రాత్రులందు ఎక్కువగా మేల్కొనకుండా సరిపడ నిద్రపోవాలి.



పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్ అందుకున్నాక అందులో పేర్కొన్న సెంటర్‌ను పరీక్షకు ముందురోజు గానీ, అంతకుముందు రోజుగానీ ఒకసారి వెళ్లి చూడాలి. సెంటరుకు చేరుకునే సమయం, ఎలాచేరుకోవాలి, ఇంటి దగ్గర నుంచి ఏ సమయానికి బయలుదేరాలి అనే విషయాలు బోధపడతాయి. రవాణా సౌకర్యం ఉండే విధంగా చూసుకోవాలి. వీలైనంతవరకు ప్రజారవాణాను లేదా అందరు కలిసి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాని ఒంటరిగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించకూడదు. ద్విచక్ర వాహనం ఉపయోగించడం తప్పనిసరి అయితే పెద్దల సహాయంతో మాత్రమే ప్రయాణించాలి. పరీక్షకు వెళ్లే ముందు అల్పాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. పరీక్ష సమయానికి అర్థగంట ముందుగానే ఉదయం 9 గంటలలోపు సెంటర్‌కు చేరుకోవాలి. అక్కడ సెంటర్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డుప్రకారం ఏ రూమ్ కేటాయించబడిందో చూసుకొని, వారి అనుమతితో ఆ గదిలోకి వెళ్లి కేటాయించబడిన సీట్లో ప్రశాంతంగా కూర్చోవాలి. ఇన్విజిలేటర్ అందించిన ముఖ్య సమాధాన పత్రం ఓఎంఆర్ షీట్‌ను తీసుకొని తమదేనా కాదా అని, విద్యార్థి వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయా లేదా అని నిర్ధారించుకోవాలి. ఓఎంఆర్‌షీట్‌పై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ విధిగా వేయాలి. విద్యార్థికి కేటాయించిన బాక్సో సంతకం చేయాలి. ఫొటో ఐడెంటిటీ అటెండెన్స్ సీట్లో కూడా విధిగా సంతకం చేయాలి. తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష ప్రశ్నాపత్రం అందుకున్న తర్వాత కంగారుపడకుండా ప్రశాంత చిత్తముతో ప్రశ్నపత్రాన్ని ఏకాగ్రతతో రెండు,మూడుసార్లు చదవాలి. ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నెంబరు వేయాలి. తదుపరి బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాయాలి. ఒక సెక్షన్ ప్రశ్నలు వీలైనంతవరకు ఒకే దగ్గర రాయడం మంచిది.ప్రతి ప్రశ్న సమాధానం తర్వాత ఒక లైన్‌కొట్టి కొంత స్థలాన్ని వదిలితే మంచిది.ప్రతి ప్రశ్నరాసే ముందు విధిగా దాని నెంబర్ వేయాలి. ప్రశ్న నెంబర్ వేయడం మర్చిపోకూడదు. ముఖ్య అంశాలను, సూత్రాలు, సాంకేతిక పదాలు, గుర్తులు రాసేటప్పుడు వాటిని ప్రత్యేకంగా కనిపించే విధంగా స్పష్టంగా రాయడం మంచిది. ప్రతి సమాధానం పాయింట్ల వారిగా రాస్తే బాగుంటుంది. రాయవలసిన ప్రశ్నలన్నింటికీ సమాధారం రాసిన తర్వాత, వాటిని ఒకసారి ప్రశ్నపత్రంలో ఉన్న నెంబర్ ప్రకారం సరిచూసుకొని, ఎక్కడ సమాధానాలు రాయాలనిపిస్తే రాయాలి. పార్ట్ ఎ ప్రశ్నాపత్రానికి సంబంధించిన సమాధానాలు సమయపాలన పాటిస్తూరెండున్నర గంటల్లోనే పూర్తి చేయాలి. చివరి అరగంటలో పార్ట్ బి ఇవ్వబడుతుంది. ఆ సమయానికి పార్ట్ ఏ ముఖ్య సమాధాన పత్రం, అదనపు సమాధాన పత్రాలను వరుస క్రమంలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలి. అదనపు సమాధాన పత్రాలను తీసుకున్న వెంటనే పేజీ నెంబరు వేసుకోవడం మర్చిపోవద్దు.చివరగా పార్ట్ బి జతపరచవలెను. పార్ట్‌బిపై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ వేయవలెను. ఓఎంఆర్‌పై ఎన్ని అదనపు సమాధాన పత్రాలు తీసుకున్నారో, దానికి సంబంధించిన కాలమ్‌లో నమోదు చేయాలి. ప్రతిరోజు కేంద్రంలో నిర్వాహకులు సూచించేసూచనలను పాటిస్తూ ధైర్యంగా పరీక్షలు రాయాలి. ఏదైనా సమస్య ఉన్నచో ఆ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్‌ను నేరుగా కలిసి పరిష్కరించుకోవచ్చు. లేదా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుల ద్వారాపరిష్కరించుకోవచ్చు. అంతేగాని ఆందోళన ఒత్తిడితో ఉండకూడదు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు, పరీక్ష రాయలేనటువంటి వారికి రాసేందుకు మరొకరిని నియమించుకోవచ్చు. కానీ సంబంధిత పాఠశాల ద్వారా, ఆయా జిల్లా విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ గారి నుండి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ●

# ప్రజావాక్కు

## అమ్మో! ఏప్రిల్ ఒకటో తారీఖు

కొత్త ఆర్థిక సంవత్సరం సామాన్యులను పెరిగినధరలతో స్వాగతం పలుకుతుంది. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాధికార సంస్థ సగటున ఐదు శాతం వరకు అధికంగా టోల్‌టాక్స్‌లు వసూలు చేయాలని నిర్ణయించింది. వివిధ రకాల మందుల ధరలు కూడా సుమారు 12 శాతం దాకా పెరగనున్నాయి. పెయిన్‌కిల్లర్స్,గుండె జబ్బులకువాడే మందులు, యాంటీ బయాటిక్స్,బిపి,షుగర్ వంటి వ్యాధులకు ఉపయోగించే టాబ్లెట్ల ధరలు మరింత ప్రియంకానున్నాయి. యూపిఐ లావాదేవీలపై ఏప్రిల్ ఒకటి నుంచి ఫీజులు వసూలు చేయనున్నారు. రూ.2వేలు, ఆపై లావాదేవీలపై 1.1 శాతం వరకు ఇంటర్‌చేంజ్ రుసుముగా వసూలు చేయనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. వ్యాపార లావాదేవీలపై ద్రవ్యోల్బణం జోరందుకుని సేవలు ఖరీదవుతున్న తరుణంలోవినియోగదారులకు పెరగనున్నధరలు అదనపు భారమే.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వీధి దీపాల కోసం కోర్టుకు వెళ్లాలా?

రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాల కోసం హైకోర్టు ఆదేశించినా దీపాలు ఏర్పాటు చేయకపోవడం, ఆపైన సిఆర్‌డిఎ కమిషనర్‌ని స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాలకు ఇంత రభస జరిగితేగానీ పరిష్కారం లభించలేదు.ఇక ఈపాలకులు మూడురాజధానులు కడతామంటే ఎవరైనా నమ్ముతారా? ఇటువంటి బాధ్యతారాహిత్య పాలన గతంలో ఎన్నడూ చూడలేదు. కనీసం అధికారులు కూడా సిగ్గుపడడటం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చరిత్రను వక్రీకరించడమే

ప్రస్తుత భారత ప్రధానమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని పేరు నుండి గాంధీపేరుని తొలగించి నెహ్రూ పేరును పెట్టుకోమని అడగడం, పార్లమెంటులో ఇంటి పేరుని బట్టి ప్రతిపక్ష నాయకుడిని అపహాస్యం చేయడం చాలా బాధాకరం. ఏ కొద్దిపాటి విచక్షణాజ్ఞానం ఉన్న ఏ మనిషికైనా భారతదేశంలో కుటుంబాలు బంధాలు విలువలు తెలిసి ఉంటే పెళ్లయిన అమ్మాయికి వారి అత్తారింటి పేరు ఉంటుంది. వారి బిడ్డలకు ఆ ఇంటిపేరే ఉంటుంది. కానీ అమ్మాయి ఇంటిపేరు ఉండదు కదా.చరిత్రను వక్రీకరించాలని మంచివారిని చెడ్డవారిగా చిత్రీకరించడం ఏమాత్రం భావ్యంకాదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి తాజాగా ఆదేశించారు.ఈ భూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమం తప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత,ప్రయోగశాలల్లో సదుపాయాలుమృగ్యం. ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పుకోసం ఏదో కాకి లెక్కలు చెప్పడం తప్పితే క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## చిన్న తప్పుకి పెద్ద శిక్ష

లండన్‌లో తాను మాట్లాడిన దానికి లోక్‌సభలో సమాధానం చెబుతానన్నారు రాహుల్‌గాంధీకాని బిజెపి నాయకులు ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అనర్హతవేటుతో లోక్‌సభలో అడుగు పెట్టకుండా చేశారు. హైకోర్టులోను తీర్పుకు వ్యతిరేకంగా వస్తే రాహుల్ జైలులో కూర్చుండవలసి వస్తుంది. ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ఉండదు. 2019 ఎన్నికల ర్యాలీలో మోడీ పేరుగలవారిని చిన్నమాట అనటమో దీనికంత టికికారణం. గతంలో ఎన్నోసార్లు బిజెపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు,మంత్రులు,ముఖ్యమంత్రులువిద్వేషపూరితమైన మాటలు మాట్లాడారు. తమ మాటలతో ప్రత ర్థి పార్టీలకు చెందిన వారిని అతి దారుణంగా అవమానించారు. అయితే వీరికి ఎటువంటి శిక్షలు పడలేదు. పదవులూ పోలేదు. కానీ ఉన్నదున్నట్టు మాట్లాడిన రాహుల్ గాంధీకి మాత్రం అనర్హత వేటు జైలుశిక్ష. ఇదెక్కడి న్యాయం.

-మిథునం, హైదరాబాద్

## బస్సుల టైంటేబుల్

తెలంగాణ రాష్ట్రంలోని 12,769 నోటిఫైడ్ గ్రామపంచాయతీలో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రతి గ్రామంలో ప్రజలకుబస్సుల టైంటేబుల్ తెలియచేసే చార్టు గ్రామపంచాయతీలో, మినీబస్‌స్టాప్ బస్సులు ఆగే స్థలంలో ప్రదర్శించాలి. దీనివలన ప్రయాణికులకు విద్యార్థులకు,వ్యాపారస్తులకు, ప్రయాణ సమయపాలన సౌకర్యంగా ఉంటుంది.ఆర్టీసీ అధికారులు ప్రతిగ్రామంలోబస్సుల సమయపాలన టైంటేబుల్ ప్రదర్శించాలి. బస్సు సమయాల్లో మార్పులను ఎప్పటికప్పుడు చార్టుబోర్డులో ప్రదర్శించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రామనవమి ఊరేగింపులపై రాళ్ల దాడులు

## 24 మందిని అరెస్టుచేసిన వదోదర పోలీసులు



**వదోదర, మార్చి 31:** రాష్ట్రంలోని వదోదర నగరంలో కొనసాగిన రెండు శ్రీరామనవమి ర్యాలీలపై రాళ్లురువ్విన సంఘటనలతో ఆప్రాంతం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. వెంటనే రంగంలోనికి దిగిన పోలీసులు ఈ సంఘటనలో మొత్తం 24 మందిని అరెస్టుచేసారు. వీరంతా ర్యాలీపై రాళ్లురువ్వారని తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా వదోదరలో భారీ ర్యాలీలు తీసారు. ఈ ఊరేగింపులపై కొందరు అల్లరి మూకలు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లాఠీఛార్జిచేయడంతో మొత్తంపరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ షంషేర్‌సింగ్ తెలిపారు. ఈ సంఘటనపై 24 మందిని ఇప్పటివరకూ అదుపులోకి తీసుకున్నామని, కేసులునమోదుచేసినతర్వాత వారిని కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. నగరంలోని మతపరంగా సమస్యాత్మక ప్రాంతాలుగా చెపుతున్న ఫతేపుర, సమీపంలోని కుంభార్‌వాడా ప్రాంతాలమీదుగా వెళుతుండగానే ఈ రాళ్లు రువ్వడంజరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే మనిషా వకీల్ ఈ ర్యాలీలోపాల్గొన్నారు. ఆయనపైనా కూడా కుంభారవాడాలో దాడి జరిగింది. రాళ్లురువుతున్న ఘటనలో స్థానికులు పరుగులుతీస్తున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. శ్రీరాముడిని తీసుకువెళుతున్న రథాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు. భక్తులు ఎంతో ధైర్యంతోఉందుకు కొనసాగించారు. ఇళ్లపైనుంచి తమపైకి రాళ్లు విసిరారని భక్తులు తెలిపారు. ఫతేపుర ఏరియాలో కూడా విహెచ్‌పి నిర్వహించిన రామనవమి ఊరేగింపుపై కొందరు అల్లరిమూకలు రాళ్లురువ్వారు. వ్యూహాత్మక కుట్రతోనే అల్లరిమూకలు రామనవమి ఊరేగింపులను టార్గెట్‌చేసుకుని రాళ్లు రువ్వారని భజరంగ్‌దళ్ వదోదర చీఫ్ కేతన్ త్రివేదిపేర్కొన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఈప్రాంతంలో చోటుచేసుకున్నప్పటికీ మరింత పోలీస్ బలగాలు ఈప్రాంతంలో మోహరించలేదని ఆయన అన్నారు.

# రెండులక్షలకోట్ల డాలర్లకు భారత్ ఎగుమతుల లక్ష్యం

## కొత్త విదేశీ వాణిజ్య విధాన ప్రణాళికను విడుదల చేసిన కేంద్రమంత్రి




**న్యూఢిల్లీ, మార్చి 31:** భారత్‌నుంచి 2030 నాటికి రెండులక్షలకోట్ల డాలర్ల ఎగుమతులకు చేరుకునే లక్ష్యంతోనే కొత్త విదేశీ వాణిజ్యవిధానం (ఎఫ్‌టిపి 2023)ను అమలుకు తెస్తున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ వెల్లడించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన కొత్త వాణిజ్య విధానాన్ని లాంఛనంగాప్రారంభించారు. ప్రోత్సాహకాలు, రిమిషన్లనుంచి ఇపుడు ఎగుమతులు పెంచుకునేదిశగా వాణిజ్యవిధానం ఉందన్నారు. ఐదేళ్ల వాణిజ్యవిధానంవలే కాకుండా కొత్త వాణిజ్యవిధానానికి నిర్దిష్ట కాలపరిమితి అంటూ ఏదీలేదు. అవసరమైన సమయాల్లో ఈ విధానాన్ని అప్‌డేట్‌చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు విదేశీ వాణిజ్యవిభాగం డైరెక్టర్‌జనరల్ సంతోష్ సారంగి తెలిపారు. అంతకుముందు వాణిజ్యమంత్రి ఈ కొత్త పాలసీని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ ఈ కొత్త పాలసీ వచ్చే ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి భారత్ 760 నుంచి 770 బిలియన్ డాలర్ల ఎగుమతులు నిర్వహిస్తుందని, అంతకుముందు ఏడాది 676 బిలియన్ డాలర్ల ఎగుమతులునిర్వహించినట్లు తెలిపారు. గడచిన ఐదేళ్ల పాలసీ 2015 ఏప్రిల్ ఒకటవ తేదీ అమలుకు తెచ్చారు. ఆ తర్వాత అనేకపర్యాయాలు పొడిగించారు. కరోనవైరస్ వ్యాప్తికారణంగాను,ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు దెబ్బతినడం వంటి సంఘటనలతో ఈ పాలసీని పొడిగిస్తూ వచ్చారు. చివరిసారి గత ఏడాదిసెప్టెంబరులో పొడిగించి మార్చి 31వరకూ అమలుకు తెచ్చారు ప్రస్తుతం 39 వాణిజ్య అవకాశాలున్న నగరాలు ఈ పాలసీలో మరికొన్ని ఎగుమతులకు ఆస్కారం ఉన్న నగరాలను కూడా ఎంపికచేసారు. ఫరీదాబాద్; మొరాదాబాద్, మీర్జాపూర్, వారణాసి నగరాలను కూడాచేర్చారు. ఈ ప్రాంతాల్లో దుస్తులు, చేతివృత్తులు, చేతితో తయారుచేసిన కార్పెట్లు, చేనేత తయారీలు వంటివి మంచి నాణ్యతతో ఉంటున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. కొత్త వాణిజ్య విధానంలో కూడా పిఎం మిత్ర టెక్స్‌టైల్‌పార్కులు కూడా ఈ కొత్తపాలసీ ప్రయోజనాలు అందుకుంటాయని చెప్పారు. ఇకామర్స్ ఎగుమతులకు కూడా ఈ కొత్త వాణిజ్యవిధానం ప్రయోజనాలు వర్తింప చేస్తామని మంత్రి వివరించారు. ఇ కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 200 నుంచి 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇపు కొరియర్ సర్వీసులద్వారా ఎగుమతుల పరిమితినిఒక్కొక్క కన్‌సైన్‌మెంట్‌కు ప్రస్తుతం ఉన్న ఐదునుంచి పదిలక్షలకు పెంచారు. కొత్త ఎఫ్‌టిపి భారతీయ కరెన్సీ రూపాయిని గ్లోబల్ కరెన్సీగా పరిగణించింది. అంతేకాకుండా అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లు కూడా దేశీయ కరెన్సీలోనే జరుగుతాయని నిర్ణ యించారు.



## ఉగ్రవాదంపై భారత్ ఇజ్రాయెల్ ఉమ్మడిపోరు

## పార్లమెంటరీ బృందంతో స్పీకర్ ఓంబిర్లా

**న్యూఢిల్లీ, మార్చి 31:** ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడంలో భారత్ ఇజ్రాయిల్‌లు సంయుక్తకృషి అనివార్యం అని ఇందుకోసం ఒక ఉమ్మడి వ్యూహం అనుసరించాలని, తద్వారా ప్రపంచానికి దిశా నిర్దేశంచేయాలని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత్ ఇజ్రాయిల్‌ల సంబందాలుకూడా ఆదిశగా పునరుద్ధరణ సాగాలని ఆకాంక్షించారు. ఇజ్రాయిలీ పార్లమెంట్‌ప్రతినిధులబృందం భారత్ పర్యటనకు వచ్చినసందర్భంగా స్పీకర్‌ను కలిసిన బృందంతో బిర్లా ఇష్టాగోష్టి నిర్వహించారు. ఇజ్రాయిల్ పార్లమెంటు నెస్సెట్ స్పీకర్ అమిర్ ఓహానా అధ్యక్షతన ఈ బృందం భారత్‌లోపర్యటిస్తోంది. ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్, స్పీకర్ ఓంబిర్లాలు భారత్ పర్యటనకు రావాలని ఈ బృందాన్ని ఆహ్వానించారు. ఏప్రిల్ 4వ తేదీ వరకూ ఈబృందం భారత్‌లోపర్యటిస్తుంది. స్పీకర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇజ్రాయిల్‌నేత ఓహానా మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వచ్చారు. భారత్ ఇజ్రాయిల్ దేశాలమధ్య అత్యంత సన్నిహిత మైత్రీబంధం కొనసాగుతోందని, ప్రజాస్వామ్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నాయని బిర్లా పేర్కొన్నారు. ఉగ్రవాదం మరింతగా పేట్రేగుతుండటంపై బిర్లా మాట్లాడుతూ ఈ రెండుదేశాలకు ఈ సమస్య ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ ఇజ్రాయిల్ రెండుదేశాలు ఉమ్మడిగాపోరాటంచేయాలని ఆయన సూచించారు. భారత్‌లోని జ్యూష్‌జాతీయులకు అత్యంత భద్రత రక్షణ కల్పిస్తున్నట్లు స్పీకర్ వివరించారు. ఇజ్రాయిలీ యువతకు భారత్ మంచి పర్యాటక ప్రాంతమని రెండుదేశాలమధ్య మరింతగా పర్యాటకరంగం వృద్ధిచెందాల్సి ఉందన్నారు. ఇజ్రాయిల్, భారత్ రెండుదేశాల్లోనూ ప్రాచీన నాగరికతలు కొనసాగుతున్నాయని, రానున్న కాలంలో రెండింటిమధ్య బంధం మరింత బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తంచేసారు. అన్నిరంగాల్లోను భారత్ అనూహ్యంగా అభివృద్ధిని సాధిస్తోందన్నారు. ఇండియా ఇజ్రాయిల్‌లమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పటిష్టం అయ్యాయని, సమిష్టిగా ప్రపంచ సవాళ్లు ఎదుర్కొనగలవని ఇజ్రాయిల్ స్పీకర్ ఓహానా పేర్కొన్నారు.

# విపక్షాలతో భేటీకి స్టాలిన్ నిర్ణయం



**చెన్నై, మార్చి 31:** దేశంలో కమలం పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు విపక్షాల వ్యూహం పన్నుతున్నాయి. ప్రాంతీయ పార్టీలన్నీ ఏకం కావాలని నిర్ణయించాయి. తమ మధ్య ఉన్న విభేదాలు పక్కన పెట్టి మోడీని ఢీ కొట్టడమే టార్గెట్‌గా పనిచేయాలని భావిస్తున్నాయి. అయితే ఈ క్రమంలో విపక్ష నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వీరి ఐక్యతను దెబ్బతీస్తున్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ఎన్నికల ముంగిట్లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. విపక్ష పార్టీలతో ఓ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ అంశమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది. చెన్నై వేదికగా ఏప్రిల్ 3న దేశంలోని సామాజిక న్యాయంపై విపక్షాల చర్చ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తమిళనాడు సిఎం, డిఎంకే చీఫ్ స్టాలిన్ తెలిపారు. ఈ మీటింగ్‌కు కాంగ్రెస్‌తో పాటు సుమారు 20 పార్టీలు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నుంచి కె.కేశవరావు, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా, ఆర్జేడీ తరపున తేజస్వీ యాదవ్, సిపిఐ, సిపిఐఎం నుంచి సీతారాం ఏచూరి, డి.రాజా, ఆమ్ ఆద్మీ తరపున సంజయ్ సింగ్, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధిగా డెరెక్ ఒబ్రెయిన్‌తో పాటు మరికొంత మంది నేతు హాజరవుతారని స్టాలిన్ వివరించారు. స్వయంగా గానీ, విడియో కాన్ఫరెన్స్ ద్వారా గానీ ఈ మీటింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. గత కొంతకాలంగా బిజెపి పెద్దలు సౌత్ ఇండియాపై దృష్టిసారించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలో కర్ణాటక ఎన్నికల తేదీ వచ్చేసింది. దీంతో ఇక్కడ మోడీకి చెక్ పెట్టాలనేది విపక్షాల వ్యూహంగా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సమావేశంలో కీకల చర్చలు జరిగే అవకాశాలు లేకపోలేదనే టాక్ వినిపిస్తోంది. ఇటీవల జరిగిన స్టాలిన్ బర్త్ డే వేడుకల సందర్భంగా నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రధాని రేస్‌లో స్టాలిన్ ఎందుకు ఉండకూడదు అంటూ స్టాలిన్ వైపు అందరు దృష్టి మళ్లించారు. దీంతో సౌత్ ఇండియాకు చెందిన వ్యక్తికే ప్రధాని పదవి అనే అంశం విపక్షాల కూటమిలో జోరుగా జరుగుతోంది.

## అరగంట వ్యవధిలో 5,450 పిడుగులు



**భువనేశ్వర్, మార్చి 31:** ఒడిశాలోని భద్రక్ జిల్లా బాసుదేవపూర్‌లో అరగంట వ్యవధిలో 5,450 పిడుగులు పడ్డాయి. ప్రాణ, ఆస్తి నష్టం లేకపోయినప్పటికీ పిడుగుపాటు శబ్దాలకు బాసుదేవపూర్ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. క్యుములోనింబస్ మేఘాలు రాపిడికి గురైనపుడు ఇలా జరుగుతుందని గోపాల్‌పూర్ డాప్లర్ రాడార్ కేంద్రం అధికారి ఉమాశంకర్ దాస్ తెలిపారు. ఇలాంటి ఘటనలు గతంలో జరిగాయని తెలిపారు. ప్రతి పిడుగుపాటును గుర్తించే అత్యాధునిక సాంకేతికత రాడార్ కేంద్రానికి ఉందని చెప్పారు.

# పోర్న్‌స్టార్‌తో అనైతిక ఒప్పందం కేసులో దోషిగా తేలిన డొనాల్డ్ ట్రంప్

## 4న మాన్‌హట్టన్ కోర్టుకు మాజీ అధ్యక్షుడు



**న్యూయార్క్, మార్చి 31:** పోర్న్‌స్టార్‌తో సంబంధం బయటపడకుండా ఉండేందుకు ఆమెకు డబ్బు చెల్లించి అనైతిక ఒప్పందం చేసుకున్నాడన్న కేసులో..అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నేరారోపణలు రుజువయ్యాయి. న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ఆ ఆరోపణలను ధ్రువీకరించడంతో ట్రంప్ ప్రస్తుతం క్రిమినల్ ఛార్జ్‌లను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ కేసులో ట్రంప్ లొంగుబాటుకు సంబంధించి మాన్‌హట్టన్ జిల్లా అటార్నీ..న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ట్రంప్ లొంగిపోతే సుప్రీంకోర్టులో హాజరుపరిచే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఫ్లోరిడాలో ఉన్న ట్రంప్..సోమవారం న్యూయర్క్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం(ఏప్రిల్ 4న) మాన్‌హట్టన్ కోర్టులో హాజరయ్యే అవకాశాలున్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో స్టోమీ డానియల్స్ అనే పోర్న్‌స్టార్‌తో తనకున్న శారీరక సంబంధం బయటపడకుండా ఆమెకు డబ్బు ఇచ్చి అనైతిక ఒప్పందం చేసుకున్నారనే ఆరోపణలను ట్రంప్ ఎదుర్కొంటున్నారు. ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆ మహిళ రెండేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించింది. ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "ఇది పూర్తిగా రాజకీయ అణచివేత. ఎన్నికలపరంగా ఉన్నతస్థాయిలో జరుగుతున్న జోక్యమిది. అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన రాజకీయ ప్రత్యర్థిని అణచివేసేందుకు న్యాయ వ్యవస్థను ఆయుధంగా మార్చుకుంటున్నారు. ట్రంప్‌ను అణచివేసేందుకు డెమోక్రాట్లు అబద్ధాలు చెప్పారు. మోసాలకు పాల్పడ్డారు. మాన్‌హట్టన్ అటార్నీ..బైడెన్ చెప్పినట్లుగా ఆడుతున్నారు. ఎన్నికల యేడాదిలో ఇదొక అవకాశవాద చర్య అని ట్రంప్ అన్నారు. దీనిపై ట్రంప్ న్యాయవాది కూడా స్పందించారు. "ట్రంప్ ఎలాంటి నేరానికీ పాల్పడలేదు. కోర్టులో దీనిపై మా పోరాటాన్ని కొనసాగిస్తాం అని న్యాయవాది అన్నారు. ట్రంప్‌పై నేరారోపణలు రుజువు కావడంపై పోర్న్‌స్టార్ స్టోమీ డానియల్స్ ట్వీట్ చేశారు..ఎనాకు మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదాలు. ఈ సమయంలో నాకు ఎందోమంది సందేశాలు పంపారు. కానీ, ఇప్పుడే స్పందించలేను. సంబరాలు చేసుకోలేన్ను అని ఆమె పోస్ట్ చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3091, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,15,786

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3091 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,15,786కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,69,711 మంది కోలుకోగా 15,208 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,867కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,43,686కి చేరగా,79,92,229 మంది వరకు కోలుకున్నారు.1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,35,918కి చేరింది.అందులో 67,60,446మంది కోలుకున్నారు.71,620మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,103కి చేరింది.

## యుపిలోని ఫ్యాక్టరీలో భారీ పేలుడు - నలుగురు మృతి



**బులంద్‌షహార్, మార్చి 31:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహార్‌లో ఉన్న ఓ కెమికల్ ఫ్యాక్టరీలో శుక్రవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. నగర్‌కొత్వాలీ ప్రాంతంలోని ధికోలీ రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. పేలుడు శబ్దం తీవ్రంగా ఉన్నదని రెండు కిలోమీటర్లమేర వినిపించిందని స్థానికులు తెలిపారు. పేలుడు ధాటికి సమీపంలోని ఇళ్ల కిటికీలు కూడా పగిలిపోయాయని పేర్కొన్నారు. మృతదేహాలు ఘటనా స్థలం నుంచి దూరంగా ఎగిరిపడ్డట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో సిలిండర్ ముక్కల్ని గుర్తించారు. అయితే, పేలుడుకు కారణమేమిటన్నది ఇప్పుడే స్పష్టంగా తెల్చలేమని అధికారులు అన్నారు.

## మెట్లబావి పైకప్పు కూలిన ఘటనలో 36కు చేరిన మృతులు



**ఇండోర్, మార్చి 31:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 36కు చేరింది. గల్లంతైనట్లుగా భావించిన మరో వ్యక్తి మృతదేహం కూడా దొరికిందని అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఇండోర్‌లోని బేలేశ్వర్ మహదేవ్ జూలేలాల్ ఆలయంలో గురువారం శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా మెట్లబావి వద్ద ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయంలో స్థలం చాలక పలువురు మెట్లబావి పైకప్పుపై కూర్చోగా ప్రమాదం జరిగింది. పైకప్పు ఒక్కసారిగా కూలడంతో దాదాపు 50మందికిపైగా బావిలోకి పడిపోయారు. ప్రమాదం గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది 16మందిని బావిలోంచి బయటకు తీశారు. శుక్రవారంవరకు 36 మృత దేహాలను వెలికి తీశారు. ప్రమాదానికి కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పురాతన కాలానికి చెందిన ఈ ఆలయంలో మెట్లబావి ఉండేది. అయితే, దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ఆ బావిని మూసేశారు. పైన శ్లాబ్‌తో ఫ్లోరింగ్ వేశారు. అది దృఢంగా ఉన్నదనుకొని పదుల సంఖ్యలో దానిపై కూర్చోవడంతో బరువుకు కుంగిపోయి ఒక్కసారిగా కూలడంతో ఈ దుర్ఘటన జరిగింది.

## 68.38 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 68.30 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

**జెనీవా, మార్చి 31:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ పెరుగుతూనే ఉంది. వైరస్ ఛాయలు చిన్నదేశాల్లో మరింతగా ఉధృతం అవుతున్నాయి. దీనికితోడు ఇన్‌ఫ్లుయేంజాకేసులు కూడాపెరుగుతుండటంతో అన్నింటా భయాందోళనలు పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 68.38 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.30 లక్షలమంద ఇచనిపోయారు. మరో 39,913 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.67 కోట్లకుపైగా నమోదయి నప్పటికీ మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.30 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.34కోట్లకుపైగా నమోదు కాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.56 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 16.21 లక్షలమందిచనిపోయారు. మరో 7124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.21 లక్షలమంది పరిస్థితి విషమంగా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 68.32 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా మరో 13.52 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.64 లక్షలకుపైగా నమోదు అయ్యాయి. మరో 5.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 2,58,662 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,086 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,702 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,51,705 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్య శాఖలు పేర్కొంటున్నాయి.

## ఉత్తరకొరియాలో చిన్న నేరాలకే పెద్ద శిక్షలు

## గర్భిణులు, స్వలింగసంపర్కులకు ఉరిశిక్షలు

**ప్యాంగ్యాంగ్, మార్చి 31:** ఉత్తరకొరియాలో చిన్న నేరాలకే కఠిన శిక్షలు విధిస్తున్నారని దక్షిణకొరియా వెల్లడించింది. ఉత్తరకొరియా అధినేత కిమ్ ఆగడాలు మితిమీరుతున్నాయని ఆరోపించింది. చిన్నారులు, గర్భిణులను ఉరితీస్తూ ఆ దేశం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. దీనిపై దక్షిణకొరియా యూనిఫికేషన్ మినిస్ట్రీ నివేదికను వెల్లడించింది. ఉత్తర కొరియా ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో ఉందని, చట్టంలోలేని ఉరిశిక్షలు విధిస్తున్నారని ఆరో పించింది. డ్రగ్స్‌వినియోగించడం, దక్షిణ కొరియాకు చెందిన వీడియోలను వీక్షించడం లాంటి వాటిని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తూ మరణ దండన విధిస్తున్నారని పేర్కొంది. కిమ్ అమలు జరుపుతున్న కఠిన నిబంధనలు భరించలేక 2017 నుంచి 2022 వరకు ఇతర దేశాలకు వలస వెళ్లిన 500మంది ఉత్తర కొరియన్లను విచారించి దక్షిణకొరియా ఈ నివేదిక తయారు చేసింది. దివంగత కిమ్ ఇల్‌సంగ్ చిత్రపటాన్ని చూపిస్తూ ఓ మహిళ నృత్యం చేసిన వీడియో వైరల్ అయింది. దాన్ని నేరంగా పరిగణిస్తూ ఆరు నెలల గర్భిణిగా ఉన్న ఆ మహిళను బహిరంగంగా ఉరితీసిందని ఆ నివేదిక ఆరోపించింది. ఓ మరుగుజ్జు మహిళ గర్భాశయాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స చేయించిందని వెల్లడించింది. మరుగుజ్జులు మానవ హక్కులు కోల్పోయారని, వారి ఇష్టానికి విరుద్ధంగా వారిపై వైద్య ప్రయోగాలు నిర్వహించారని నివేదిక పేర్కొంది. స్వలింగసంపర్కులకు ఉరిశిక్షలు విధిస్తు న్నారు. వ్యక్తులకు రహస్యంగా నిద్ర మాత్రలిచ్చి వారిని బలవంతంగా ఆస్పత్రుల్లో చేర్చి, వారిపై ప్రయోగాలు చేస్తున్నారని ఆరోపించింది.


**దక్షిణకొరియా నివేదిక**

## ఆరుగురి ప్రాణాలు తీసిన మస్కిటో కాయిల్

**న్యూఢిల్లీ, మార్చి 31:** దోమల నివారణకు వినియోగించే మస్కిటో కాయిల్ ఆరుగురి ప్రాణాలను బలిగొన్నది. ఈ ఘటన ఢిల్లీలోని శాస్త్రినగర్‌లో వెలుగు చూసింది. రాత్రిపూట మస్కిటో కాయిల్‌ను దోమల నివారణకు పెట్టి ఇంట్లో సభ్యులంతా నిద్రలోకి జారుకున్నారు. అయితే ఈ కాయిల్ వలన వెలువడిన ప్రమాదకరపు కార్బన్ మోనాక్సయిడ్‌ను పీల్చడం వల్ల స్పృహ కోల్పోయి, ఊపిరాడక నిద్రలోనే వీరు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో వీరు ఎసి ఆన్ చేసి కాయిల్‌ను వెలిగించినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఎసి ఆన్‌లో ఉన్నప్పుడు కాయిల్స్ వాడడం ప్రమాదకరమని, ఒకవేళ కాయిల్స్ కాల్చినట్లయితే కిటికీలు తెరిచి ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## వచ్చేఏడాదికి భారత్‌లో వెయ్యి చెత్త రహిత నగరాలు

### కేంద్ర మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరీ



**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో సుమారు వెయ్యినగరాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి చెత్తరహిత నగరాలుగా మారనున్నట్లు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖమంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి తెలిపారు. అంతర్జాతీయ జీరో వేస్ట్‌డే సందర్భంగా జరిగిన సమావేశంలో పూరి మాట్లాడుతూ నగరాలకు పారిశుధ్య నిర్వహణలో స్టార్‌రేటింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచడంతో భారత్‌లోని పట్టణప్రాంత స్థానిక సంస్థల్లోనే పోటీ ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. స్వచ్ఛదూత్స్ కార్యాచరణను దేశవ్యాప్తంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పూర్తిగా బహిరంగ మరుగుదొడ్ల వ్యవస్థనునిర్మూలించామని, 4715 పట్టణ స్థానిక సంస్థలు పూర్తిగా నిర్మూలించాయని, మరో 3547 సంస్థలు బహిరంగ మరుగుదొడ్ల వ్యవస్థను నిర్మూలించడంతోపాటు ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన కమ్యూనిటీ టాయిలెట్లను నిర్వహిస్తున్నాయని, మరో 1191 పట్టణాల్లో మరుగుదొడ్ల వ్యర్థాలను పూర్తిగా శుద్ధిచేస్తున్నాయని మంత్రి వివరించారు. వృధా, వ్యర్థాలను భారత్‌లో 2014లో 17 శాతం మాత్రమే వృద్ధినెలకొన్నదని, అదే ప్రస్తుతం 75శాతం శుద్ధి జరుగుతున్నట్లు తెలిపారు. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడంవల్ల పారిశుధ్యం మెరుగుపడుతోందన్నారు. మున్సిపాలిటీల్లో 90శాతం చెత్తసేకరణ ఇంటింటికీ తిరిగి సిబ్బందిసేకరించడంవల్లనే మెరుగుపడిందన్నారు.

# సిద్ధూ జైలు నుంచి విడుదలయ్యేది నేడే!

న్యూఢిల్లీ, మార్చి 31: కాంగ్రెస్ నేత, వెటరన్ క్రికెటర్ నవజోత్ సింగ్ సిద్ధూ నేడు జైలు నుంచి విడుదల కానున్నారు. 34యేళ్ల క్రితం కారు పార్కింగ్ విషయంలో తలెత్తిన ఓ గొడవకు సంబంధించిన కేసులో యేడాది జైలు శిక్ష పూర్తి చేసుకున్న సిద్ధూ శనివారం విడుదల అవుతున్నట్లు సిద్ధూ అధికారిక ట్విట్టర్‌లో తెలిపారు. ఇదే విషయాన్ని సిద్ధూ లాయర్ హెచ్‌పిఎస్ వర్మ ధృవీకరించారు. 1988, డిసెంబరు 27న కారు పార్కింగ్ విషయంలో గుర్నామ్ సింగ్ (65) అనే వ్యక్తితో సిద్ధూ, ఆయన ఫ్రెండ్ రూపీందర్ సింగ్ గొడవ పడ్డారు. గుర్నామ్ సింగ్‌ను కారు బయటకు లాగి తీవ్రంగా కొట్టారు.

# ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో నూతన ప్రారంభోత్సవాలు



**మంగళగిరి (గుంటూరుజిల్లా), మార్చి 31, ప్రభాతవార్త :** మంగళగిరి పరిధి చినకాకానిలోని ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో నూతనంగా పేషంట్ అటెండర్స్ కోసం ఏర్పాటుచేసిన వసతి, భోజనశాలలు అయిన నందనం, అమృతం అనే భవనాలను ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈఓ ఎం.ఎన్.హారేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్‌రావుతో కలసి నైట్‌కేఫ్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ముఖ్యఅతిథి హారేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్య విధానాల్లో మార్పులు అవసరమని,
ప్రజాశ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషిచేస్తుందని అన్నారు. అనేక పథకాల ద్వారా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు కృషిచేస్తుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వి.వేంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక స్పృహతో భవిష్యత్ కార్యాచరణ

## - గృహహింస నివారణ, పర్యావరణ పరిరక్షణకు కృషి

## - మిస్ ఇండియా టైటిల్ విన్నర్ భావన

**చంద్రగిరి, మార్చి 31 ప్రభాతవార్త:** నా తండ్రి నుండి అందిపుచ్చుకున్న సామాజిక స్పృహతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు మిస్ ఇండియా టైటిల్ విన్నర్ సి.భావన తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకువచ్చిన భావన శుక్రవారం తన సక్సెస్‌ను మీడియాతో పంచుకున్నారు. చిత్తూరు జిల్లా. వెదురుకుప్పం మండలం, పాతగుంటకు చెందిన గోపికృష్ణ, లక్ష్మీ దంపతుల కుమార్తె భావన తన ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని హైస్కూల్ కొరకు చంద్రగిరిలో స్థిరపడినట్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీపద్మావతీ యూనివర్శిటీలో బయోటెక్నాలజీ ద్వితీయ సంవత్సరం చేస్తున్న తాను మోడలింగ్‌పై ఆసక్తి కనబరచడంతో తల్లిదండ్రులు ఆ మేరకు ప్రోత్సహించినట్లు వివరించారు. ఈ క్రమంలో అనంతపురంకు చెందిన మిసెస్ ఇండియా రైజింగ్ స్టార్ డాక్టర్ సుప్రజ చౌదరి నిర్వహించిన రాష్ట్ర స్థాయి అతిపెద్ద రన్ వే షోలో



పాల్గొని మిస్ ఏపి ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయి పోటీలపై దృష్టి సారించినట్లు తెలిపారు. కెజెఎం డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్వహకులు కవితా కిషోర్, రియాన్స్ శర్మ ముంబయ్‌లో నిర్వహించతలపెట్టిన ఫ్యాషన్ షో కొరకు బెంగుళూరులో నిర్వహించిన ఆడిషన్‌కు హాజరు కాగా తాను మొదటి దశలోనే టాప్ 20లో నిలిచి ఫైనల్స్‌కు ఎంపికైనట్లు తెలిపారు. దీంతో సంస్థ నిర్వహకులు ఆన్‌లైన్ గ్రూమింగ్ ద్వారా 15 రోజుల పాటు శిక్షణ అందించినట్లు వివరించారు. మార్చి 23, 24, 25 మూడు రోజులు నవీ ముంబయ్‌లోని పార్క్ హోటల్లో జరిగిన మిస్ ఇండియా పోటీలలో ఫైనల్స్ విన్నర్‌గా మిస్ ఇండియా కిరీటాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మిస్ ఫోటో జెనిక్ ట్రోఫీని సైతం సాధించినట్లు వెల్లడించారు. మిస్ ఇండియాగా తిరుపతికి చెందిన భావన ఎంపికైనట్లు జ్యూరీ ప్రకటించడంతో తాను జీవితంలో అత్యంత మధుర క్షణాలను భావోద్వేగతంలో అనుభవించినట్లు గుర్తు చేసుకున్నారు. నా తల్లిదండ్రులు, నా ఉన్నతికి సహకరించిన డాక్టర్ సుప్రజా చౌదరి, కవితా కిషోర్, రియాన్స్ శర్మలతో పాటు మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా చంద్రగిరిలో అడుగుపెట్టిన తనకు పులికంటి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్నేహితులు, మిత్రులు, ఆత్మబంధువులు, పట్టణ ప్రజలు అద్భుతమైన రీతిలో స్వాగతం పలికారనీ, తాను ఎప్పటికీ మరువలేనన్నారు. మిస్ ఇండియా కీర్తి కిరీటాన్ని ధరించిన తాను సామాజిక బాధ్యతగా గృహ హింస నియంత్రణ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గృహ హింస నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకై రన్ వే నిర్వహించడానికి ఉన్నత స్థాయి అధికారుల సహకారం తీసుకోనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. బయోటెక్నాలజీలో శాస్త్రవేత్త కావాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. యావత్ దేశంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకోవడమే కాకుండా తెలుగింటి కీర్తిని నలుదిశలా వ్యాపింపజేసిన భావనకు ఆల్ ది బెస్ట్ చెబుదాం.

# శేష వాహనంపై దర్శనమిచ్చిన అయోధ్య రాముడు

## ఆకట్టుకున్న చిన్నారుల కోలాటాలు



**ఒంటిమిట్టమార్చి31ప్రబాతవార్త:** ఒంటిమిట్ట కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన శుక్రవారం రాత్రి శేషవాహనంపై సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనం ఇచ్చారు. రాత్రి 7గంటలనుంచి భజన బృందాలు కోలాటాల నడుమ పురవీదులో వాహనసేవ జరిగింది. ఆధిశేషుడు స్వామి వారికి మిక్కిలి సన్నిహితుడు. త్రేతాయుగంలో లక్ష్మణుడుగా, ద్వాపర యుగంలో బలరాముడుగా శేషుడు అవతరించాడు. వైకుంఠంలోని నిత్య సూరులలో ఇతడు ఆద్యుడు. భూబారాన్ని వహించేది శేషుడే. శేషవాహనం ముఖ్యంగా దాస్యభక్తికి నిదర్శనం. ఆభక్తితో పశుత్వం తొలగి మానవత్వం దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్దిస్తాయి. గ్రామెత్స వంలోదారిపొడువునా చిన్నారు, మహిళలు, వృద్దులు కోలాటాలు నిర్వహించారు. ఇవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేస్‌బాబు, ఆదికారులు వెంకటేషయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కాంతారావు గెలుపు



బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న న్యాయవాదులు.

**జగ్గయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షు నిగా అన్నెపాగ కాంతారావు గెలుపొందారు. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో తన ప్రత్యర్థి అన్నెపాగ సుందరరావుపై పది ఓట్ల ఆధిక్యతతో కాంతారావు విజయం సాధించారు. అలాగే బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మెట్టెల వీరాంజనేయులు తన ప్రత్యర్థి యలమంచి నాగరాజేంద్రప్రసాదుపై 20 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు కొల్లి మార్షల్‌స్టాలిన్, జి వెంకటేశ్వర్లు, కె శ్రీనివాసరావు వ్యవహరించారు. విజేతలను బార్ అసోసియేషన్ పూర్వ ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అభినందించారు. సీనియర్ల సహకారంతో తమకు విజయం లభించిందని, బాధ్యతతో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పేర్కొంటూ తమ విజయానికి సహకరించిన వారందరికి కాంతారావు, వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముగిసిన కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ జాతీయ కమ్యూనిక్ సదస్సు


**తాడేపల్లి (గుంటూరుజిల్లా), మార్చి 31, ప్రభాతవార్త :** కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో జరిగిన సదస్సు కమ్యూనిక్ ఘనంగా ముగిసింది. ఆర్కిటెక్చర్ రంగంలోని ప్రముఖులు బ్యాంబు ఉమెన్ ఆఫ్ ఇండియా ఆర్కిటెక్ట్ నీలమ్ మంజునాథ్, ఆర్కిటెక్ట్ రిషాబ్ వంటి ప్రముఖులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ఆర్కిటిక్ ప్రియా మాట్లాడుతూ కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మరో మైలురాయి దాటిందన్నారు. ప్రభుత్వ నేషనల్ మాన్యుమెంట్స్ అథార్టితో గజిట్‌లో అధికారికంగా ప్రకటించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ నీలం మంజునాథ్ మాట్లాడుతూ పర్యావరణ నుంచి నేర్చుకుంటూ ఎలా కట్టడాలు కట్టాలి, ఎలా మన ప్రకృతిని కాపాడుకుంటూ ముందుకు వెళ్ళాలి అనే అంశాలను ఆర్కిటెక్ట్ విద్యార్థులకు వివరించారు. ఆర్కిటెక్చర్ రంగంలో తన అనుభవాలు పంచుకున్నారు. ఆర్కిటెక్ట్ రిషబ్ వాద్వా మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ రంగంలో నూతన విధానాలను గురించి వివరించారు. మేటా వర్క్ యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.
విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, వర్క్‌షాప్స్, డిబెట్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆట పాటల నడుమ జాతీయ కమ్యూనిక్ సదస్సు విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొఫెసర్ విసి డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, ఆర్కిటెక్చర్ విభాగ డిప్యూటీ అధిపతి కిరణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆశీర్వాదాలే జగనన్నకు అండ

## - శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

## - రూ.51కోట్లు ఆసరా నిధులు పంపిణి

**శ్రీకాళహస్తి,మార్చి 31 ప్రభాతవార్త** మహిళల్ని నమ్ముకొని జగనన్న ధీమాగా పరిపాలిస్తున్నారని వారి ఆశీర్వచనాలే తనకు శ్రీరామరక్షగా నమ్ముకున్నారని అందుకే జగనన్న అధికారం చేపట్టిన తరువాత ప్రతి పథకాన్ని మహిళలపేర అందిస్తున్నారని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏర్పాటు చేసిన ఆసరా పథకం రుణాలు పంపిణి కార్యక్రమాలకు ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ పర్యవేక్షణలో పంపిణి కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. వేలాదిమందిమహిళలు పాల్గొన్న ఈ సభలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ఆలోచనాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పరిపాలించిన చంద్రబాబు నాయుడు మాట చెబితే మైకులు కూడా మూగబోతున్నాయని వ్యంగ్యంగా చమత్కరించారు. ఆయన సింహాసనంపై ఉన్న రోజుల్లోనిత్యం కరువు కాటకాలతో జనం తల్లడిల్లారు. ఆయన చేసిన అప్పుల్ని తీర్చలేక జగనన్న తిప్పలు పడుతున్నారన్నారు., అయినా మహిళలకు అందించే పథకాలను ఆపటం లేదన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలించిన రోజుల్లో అభివృద్ధి గాలికి వదలిపెట్టి రాజధానిపేరుతో కొల్లగొట్టుకున్నారని మహిళలు గుర్తించాలన్నారు. నేడు సిగ్గుఎగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మహిళా జన ఉద్ధరణకు జన్మించిన కారణ జన్ముడు జగనన్న అని మధుసూధనరెడ్డి అభివర్ణించారు. ఒక నాడు రాముడు, తరువాత శ్రీకృష్ణదేవరాయలు ప్రజా రంజకంగా పరిపాలించారని తమకు ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారని కానీ జగనన్న లాగా అన్నిపథకాలు మహిళలకు



పంచిపెట్టలేదన్నారు. గతంలో అబద్దాల సిఎంలు పరిపాలించగా నేడు మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రిగా జగనన్న పరిపాలిస్తున్నారని మహిళా సభలో వివరించారు. నేడు ఏ పథకం అయినా మహిళల సంక్షేమానికి ఉద్దేశించే జగనన్న రూపకల్పన చేసి అమలుచేస్తున్నారని వివరించారు. ఎన రాష్ట్రానికి పట్టిన దరిద్రం చంద్రబాబునాయుడు అని మధుసూదనరెడ్డి విమర్శించారు. ఆయన పరిపాలించిన రోజుల్లో మహిళలకు గుర్తింపు లేదన్నారు. అంతేకాక కరువు కాటకాలతో తల్లడిల్లారన్నారు.
నేడు జగనన్న పాలనలో ప్రతి ఏడాది వర్షం సమృద్ధిగా కురుస్తుంది పంటలు బాగా పండుతున్నాయి. రైతులు సుఖ సంతోషాలతో తుల తూగుతున్నారన్నారు. మహిళలు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో తమ కుటుంబాలను ఎంతో చక్కగా నిర్వహించుకుంటున్నారని వివరించారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం చంద్రబాబునాయుడును తరిమి కొట్టాలని అందుకు రాబోవు ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెప్పాలని సూచించారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీచేస్తున్న ఏపి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, పక్కన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త :** వేసవి కాలం ప్రారంభం కాగా మంచినీటికి ఎద్దడి లేకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఏపి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్‌లో శుక్రవారం ఉదయం కఠారి సోదరులు, చింతా సోదరులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి బాటసారులు, ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీచేశారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలకు వితరణతో ఏర్పాటుచేసే చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయని, పలు చోట్ల కులసంఘాలు, వృత్తి సంఘాలు, ప్రభుత్వ శాఖలు వ్యక్తిగతంగా చలివేంద్రాలను ఏర్పాటుచేసి బాటసారులకు రోజంతా మంచినీరు అందించటం ఉత్తమ సేవ అవుతుందని అభినందించారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు షేక్ మొహిద్దిన్, లాహోరి బద్దునాయక్, ఆవాల భవానీప్రసాదు, వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య, దువ్వల రామకృష్ణ, తన్నీరు నాగేంద్ర, పూసల పుల్లారావు, ఫిరోజ్‌ఖాన్, దాది బ్రహ్మం, కాసర్ల బాలస్వామి, కనగాల రమేష్, అల్లూరి భాస్కర్, ఎన్ఎస్‌పి సైదా, చెరుకుపల్లి రాంబాబు, ప్రభుత్వవైద్యాధికారి ఆళ్ళ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి దేవస్థాన బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభపత్రిక ఆవిష్కరణ**

తిరుమలగిరి దేవస్థాన బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభపత్రికను శుక్రవారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి దేవస్థానంలో ఏప్రిల్ 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. కాగా ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ పసుపులేటి రాధాసుబ్రహ్మణ్యేశ్వరరావు, దేవస్థాన సహాయ కమిషనర్ దాసరి వరప్రసాదు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ కల్పిస్తానన్న హామీ మరిచిన బిజెపి : మందకృష్ణ మాదిగ

**విజయవాడ, మార్చి 31, ప్రభాతవార్త :** కేంద్రలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని ఈ బడ్జెట్ సమావేశాల్లో అయినా అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. విజయవాడ దర్నా చౌక్‌లో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అన్ని కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ ఆధ్వర్యంలోశుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ క్రమంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని ముఖ్యమంత్రిని



డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్దతిలో వర్గీకరణ జరగలేదనే ఉద్దేశ్యంతో శాంతియుతంగా నిరసనలు ధర్నాలు చేపట్టిన వేలాదిమంది ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టడం సరికాదన్నారు. అమలాపురం ఘటనల్లో కాపు నాయకుల పైన పెట్టిన కేసులు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించుకుంది. కాపులంటే జగన్‌కు భయం కారణంగానే వారు విధ్వంసం చేసిన చోట కేసులు ఎత్తివేశారు. కాపులంతా పవన్‌కళ్యాణ్‌వైపు వెళ్లకుండా ప్రభుత్వం వేసి ఎత్తు అని, ప్రభుత్వం మాదిగలను చిన్నచూపు చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులంతా కలసి వారిపై ఉన్న కేసులు ఎత్తివేయించుకున్నారు.

# పిడుగుపాటుతో వ్యవసాయ కూలీ సైదమ్మ మృతి

**జగ్గయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలో వ్యవసాయ కూలీ సైదమ్మ (35) దుర్మరణం చెందింది. శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో గాలి వాన ప్రారంభం కాగా మిరపకాయలు కోసేందుకు కూలీ కోసం తెలంగాణాలోని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నవరం గ్రామం నుండి వచ్చిన సైదమ్మ పొలంలోనే ప్రాణం విడిచింది. మరొక మహిళా కూలీ స్పృహకోల్పోగా ఆసుపత్రికి తరలించారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# పరిశ్రమలు కేవలం ఉపాధికోసమే కాదు రైతుల సంక్షేమం కోసం కూడా!


## - గ్రీన్‌ప్యానెల్ ద్వారా గత ఏడాది రూ.1.51కోట్ల మొక్కలు పంపిణీ

**తొట్టంబేడు, మార్చి 31 ప్రభాతవార్త :** పరిశ్రమలు కేవలం ఉపాధికోసమే కాకుండా రైతుల సంక్షేమానికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. మండలంలో ఉన్న రౌతుసూరమాల గ్రామం సమీపంలో సుమారు రూ.758.15కోట్ల పెట్టుబడితో ఇంటీరియర్ వర్క్స్, ఫర్నిచర్ తయారీ రంగంలో పేరుపొందిన గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ఏర్పాటుచేసింది. ఈపరిశ్రమలో మీడియం డెన్సిటీ ఫైబర్‌బోర్డు తయారీ ప్లాంటు ఏర్పాటు చేయడం ద్వారా పలువురికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దేశంలోని గుజరాత్, నాగాలాండ్, ఉత్తరాఖండ్ తదితర చోట్ల తమ ఉత్పత్తుల తయారీ యూనిట్లు కలిగి ఉన్న ఈసంస్థ తన రెండవ మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు ఏప్రిల్‌లో ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈపరిశ్రమ ద్వారా ప్రత్యక్ష్యంగా 225మందికి, పరోక్షంగా 350మందికి ఉపాధి అవకాశాలు కలుగడంతో పాటు మరింతమందికి ఉపాధికల్పిస్తోంది. పరిశ్రమలో రోజుకు 1200క్యూబిక్ మీటర్ల ఎండీఎఫ్ బోర్డు తయారీ సామర్థ్యం కలిగిన ప్లాంటును నెలకొల్పారు. పరిశ్రమకు నీటి సౌకర్యాన్ని కూడా మండలానికి వరంగా ఉన్న తెలుగుగంగ కాలువ నుంచి నీటిని అందిస్తోంది. పారిశ్రామికంగా గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ముందంజలో ఉందనడంలో సందేహం లేదు. అంచెలంచెలుగా అభివృద్ధి చెందిన పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా చేపట్టింది. ఇందులో భాగంగా రౌతుసూరమాల గ్రామంలో వాటర్‌ప్లాంటు, పాఠశాలకు బెంచీలు, చిన్నారులకు అవసరమైన విద్యాసామగ్రిని అందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతోంది. పరిశ్రమలు కేవలం తమ ఉత్పత్తులకే కాదని రైతులకోసం, సమీపంలోని గ్రామాల అభివృద్ధికోసం ముందుందని యాజమాన్యం తెలిపింది. రౌతుసూరమాల గ్రామంలో ఉన్న గ్రీన్‌ప్యానెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతిష్టాత్మకమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిందని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా యాజమాన్య నిర్వాహకులు మాట్లాడుతూ ఈ మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుంచి కంపెనీకి 30కిలోమీటర్ల పరిధిలోని రైతులందరికీ యూకలిప్టస్, క్లోనల్ మొక్కలను ఉచిత సరఫరా చేయడం ప్రారంభించిందన్నారు. అంతేకాకుండా 30కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న రైతులందరికీ సబ్సిడీ ధరపై క్లోనల్ మొక్కలను సరఫరా చేస్తున్నామన్నారు. గత ఏడాదిలో గ్రీన్‌ప్యానెల్ రూ.1.51కోట్లు అధిక దిగుబడిగల యూకలిప్టస్ క్లోనల్ మొక్కలను సరఫరా చేశామని మరియు ఉద్యోగులు నాటడానికి ముందు మరియు నాటిన తర్వాత రైతులకు సలహాలను అందిస్తున్నాయని కంపెనీ యాజమాన్యం పేర్కొంది. రైతులను ప్రోత్సహించి వారికి సరైన ధర వచ్చేలా చూసేందుకు తమ సంస్థ రైతుల నుంచి నేరుగా కలప కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రెండు అంగుళాలకంటే ఎక్కువ లావుగా ఉన్న కలపను కంపెనీకి చేర్చేందుకు రూ.3250ఎంటి మరియు 2 అంగుళాలకంటే తక్కువలావుగా ఉన్న కలపను కంపెనీకి చేర్చగా రూ.2,700ఎం.టి కొనుగోలుకు కంపెనీ నిర్ణయించిందన్నారు. ఈ ప్రయత్నం పేద రైతుల అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. రైతులందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యక్ష్య సేవల కోసం 8700493301, 9100888677, 7217892235 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం పరిశ్రమలు పనిచేస్తాయని అందుకే మొక్కలను పంపిణీచేస్తున్నామన్నారు.

# జర్నలిజంలో డిప్లొమా కోర్సుకు నోటిఫికేషన్

## - విడుదల చేసిన మంత్రి వేణు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని

**రాజమహేంద్రవరం, మార్చి 31, ప్రభాతవార్త బ్యూరో:** పాత్రికేయ వృత్తి ఎంతో నిబద్ధత కలిగి సమాజంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడంలో చురుకైన పాత్ర పోషించదగినదిగా ఉండాలని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, సమాచార, సినిమాటోగ్రాఫీ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిజంలో డిప్లొమా కోర్సుకు సంబంధించి నోటిఫికేషన్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పట్టణ- గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంచడం, జర్నలిజంలో విద్యార్హత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేయడంలో భాగంగా జర్నలిజంలో డిప్లొమా కోర్సును రూపొందించి ఈ రోజు నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. జర్నలిజంలో డిప్లొమా కోర్సును ఈ సంవత్సరం (2023) నుంచి ప్రారంభించడం జరుగుతోందని, జర్నలిజం కరస్పాండెన్స్ విధానంలో (ఆన్‌లైన్) క్లాసులు నిర్వహణ చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య శ్రీ ట్రస్ట్ 8699 మంది జర్నలిస్టులకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందజేశామని మంత్రి వేణుగోపాల్ అన్నారు. వైద్య సేవలు అందించడం వలన రూ.2.70 కోట్లు మేర చెల్లింపులు చెయ్యడం ద్వారా సుమారు 2700 మంది లబ్ధిపొందినట్లు తెలిపారు. సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిజంలో డిప్లొమా కోర్సుకు నాగార్జున యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నామని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నామని ప్రకటించారు. హెచ్‌టిటిపిఎస్://ప్రెస్‌అకాడమీ.ఓని.జిఓవి.ఇన్ వెబ్ సైట్ నుండి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరితేదీ : 15.04.2023గా పేర్కొన్నారు. జర్నలిజం వృత్తి చాలా ఛాలెంజ్‌తో కూడిన



వృత్తి అని పేర్కొన్నారు. జర్నలిస్టులకు రూ.1500, జర్నలిజం పట్ల అభిరుచి కలిగిన ఇతరులకు రూ.2000 ఫీజ్‌గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రెస్ సెక్రటరీ, ప్రెస్ అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేరే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మాత్రమే ఫీజు చెల్లించాలని కోరారు. జర్నలిస్టులకు ఇంటర్మీడియేట్, ఇతరులకు డిగ్రీ కనీస విద్యార్హత ఉండాలని పేర్కొన్నారు.

# హైకోర్టు హాజరైన ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, ఐఏఎస్ అధికారి పూనం మాలకొండయ్య

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతం దామోదర సవాంగ్ శుక్రవారం రాష్ట్ర హైకోర్టుకు హాజరయ్యారు. గౌతమ్‌సవారగ్ రాష్ట్ర డీజీపీగా ఉన్న సమయంలో ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అమలు చేయకపోవటంతో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలు చేసాడా ఎస్ఐ. ఈ కేసులో కోర్టుకు గౌతం దామోదర సవాంగ్ హాజరయి వివరణ ఇచ్చారు. మరో కేసులో ఐఏఎస్ అధికారి పూనం మాలకొండయ్య హైకోర్టుకు హాజరయ్యారు, ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేసిన ఉద్యోగికి జీతం చెల్లించినా వాటిని అమలు చేయనందుకు పూనం మాలకొండయ్యపై కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలయింది. దీంతో నేడు కోర్టు హాజరయై పూనం మాలకొండయ్య వివరణ ఇచ్చారు.

# అమరావతి దీక్షకు 1200 రోజులు

>> ప్రతి కార్యక్రమానికి కాంగ్రెస్ మద్దతు ఇసుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదాతో పాటు అమరావతి రాజధాని ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ 1200 రోజులు రైతుల్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇది భారతదేశ చరిత్రలో సుదీర్ఘ పోరాటం అన్నారు. సువర్ణ అక్షరాలతో లిఃంచదగ్గ పోరాటం మన అమరావతి రైతుల పోరాటం అని కొనియాడారు. ముఖ్యమంత్రి వారానికి రెండుసార్లు అమిత్‌షా దగ్గరికి వెళ్తున్నాడని.. అమిత్ షా అనుగ్రహం లేకపోతే జైలులో ఉంటారన్నారు. జగన్ పక్కా మోసగాడని.. రాజధాని విషయం కనీసం ఎన్ని కల్లో అయినా.. మ్యానిఫెస్టోలో అయినా ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. తాడేపల్లిలోనే ఇళ్లు కట్టుకున్నామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోని మోసం చేశారన్నారు. సీఎం జగన్ ఎన్ని కేసులు పెట్టినా టెంటు తీయలేదన్నారు. పోలీసుల్లో కూడా మార్పు వచ్చిందని గ్రామాల్లో ర్యాలీలు చేస్తుంటే సహకరిస్తున్నారని తెలిపారు. అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు బాలకోటయ్య మాట్లాడుతూ జై జగన్ అని అనకపోతే కార్యకర్తల్ని సైతం గొంతుకోసి చంపుతున్నారని.. ఇది రాష్ట్రమా.. వల్లకాడ.. పరిపాలనా.. అంటూ మండిపడ్డారు.

**బిజెపి నేత సత్యకుమార్ వాహనంపై దాడి**

బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మందడం రాజధాని శిబిరం వద్ద కార్యక్రమాన్ని ముగించుకుని విజయవాడ వెళుతుండగా మూడు రాజధానుల మద్దతుదారులు తాళ్లాయిపాలెం జంక్షన్ వద్ద ఆయన వాహనంపై దాడి చేశారు. బీజేపీ కార్యకర్తలు కారు దిగి వెళ్లగా వారిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బీజేపీ నేతలను అక్కడ నుంచి తరలించారు. కాసేపటికి అక్కడకు చేరుకున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ మూడు రాజధానుల శిబిరం ముందుకు వచ్చి జై అమరావతి అంటూ అక్కడ ఉన్న మహిళలపై దాడి చేశారని ఆరోపించారు. ఘటనపై స్పందించిన బీజేపీ నేత సత్యకుమార్ మాట్లాడుతూ పక్క పథకం ప్రకారమే నాపై దాడి చేశారని.. ఎంపీ నందిగం సురేష్ ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో ఇదంతా జరిగిందన్నారు. పోలీసులు నా వాహనాన్ని ఆపారని ఇంతలో ఎంపీ సురేష్ అనుచరులు దాడి చేశారన్నారు.

మూడు రాజధానుల శిబిరంపై దాడి జరగలేదు: అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్

అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఘటన జరిగే సమయంలో పోలీసులు అక్కడే ఉండడం వలన శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయన్నారు. పరస్పర దాడులు ఉద్రిక్తం కాకుండా చూశామన్నారు. దురదృష్టవశాత్తు గుర్తుతెలియని వ్యక్తి ఓ కారుపై రాయి వేయడం పరస్పర దాడులకు దారితీసిందన్నారు. అయితే మూడు రాజధానుల శిబిరంపై దాడి జరిగిందనేది అవాస్తవం అన్నారు. పరస్పర ఫిర్యాదులు వచ్చాయని వాటిపై విచారణ చేస్తున్నామని వివరించారు.

# తెనాలి కౌన్సిల్ హాలులో కౌన్సిలర్ల దాడులు

>>యుగంధర్‌పై భౌతిక దాడికి పాల్పడ్డాడు. కౌన్సిల్ హాలులోని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు దాడి సంస్కృతిని వ్యతిరేకిస్తూ అడ్డుపడే ప్రయత్నం చేసినా కూడా అధికార పార్టీలోని, 22వ వార్డు కౌన్సిలర్, 26వ వార్డు కౌన్సిలర్, అహ్మద్‌బేగ్‌లు ప్రతిపక్ష కౌన్సిలర్లపై వారి ఇష్టానుసారంగా మాటల దాడికి పాల్పడ్డాడు. ఈ ఉదంతం కౌన్సిల్ హాలులో తీవ్రమైన రాదాంతానికి తావిచ్చింది. ఈ క్రమంలో ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ సమావేశాన్ని వాయిదా వేసి బయటకు వెళ్ళిపోయారు. అధికార పార్టీ కౌన్సిలర్లు కూడా బయటకు వెళ్ళిపోవడంతో ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ జరిగిన ఉదంతంపై తమదైన పందాలో స్పందించారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు ఉద్దేశ్య పూర్వకంగానే సభను అడ్డుకుంటున్నారని కూడా ఆరోపించారు. ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ జరిగిన ఉదంతం అత్యంత బాధాకరమని ఈ విషయంపై పూర్తి విచారణ చేపట్టాక బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని మీడియాకు వివరించారు. అయితే ప్రతిపక్ష కౌన్సిలర్ మాత్రం దాడులకు పాల్పడే సంస్కృతిని ప్రోత్సహించరాదని, తక్షణమే దాడికి పాల్పడిన కౌన్సిలర్లను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. తీవ్రమైన పరిణామాలకు తావిచ్చే విధంగా అధికార పార్టీ కౌన్సిలర్లు భౌతిక దాడులకు పాల్పడే విధానాన్ని ఆ దృశ్యాలను చూసి ప్రతి ఒక్కరూ తప్పుపడుతున్న విషయం వాస్తవం.

# కోలాహలంగా ముగిసిన గుంటూరు బార్ ఎన్నికలు

## గందరగోళంగా కౌంటింగ్ ప్రక్రియ

## - రాజకీయ పోరుగా ఓటర్లు
## - గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల మద్దతుదారులు



ఓటుహక్కు వినియోగించు కుంటున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**గుంటూరు లీగల్, మార్చి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే సుదీర్ఘ చరిత్రగల్గిన గుంటూరు బార్ అసోసియేషన్‌కు 2023-24సంవత్సరానికి గాను శుక్రవారం కోలాహలంగా ఎన్నికలు జరిగాయి. 1924సంవత్సరంలో 24మందితో ప్రారంభమైన గుంటూరు బార్ అసోసియేషన్ ప్రస్తుతం 2,750మంది అత్యంత సీనియర్, సీనియర్, జూనియర్, మహిళా, యువ న్యాయవాదులతో కళకళలాడుతోంది. ఈఏడాదితో బార్ అసోసియేషన్ నిండూ నూరేళ్ళు పూర్తిచేసుకొని శతాబ్ధి ఉత్సవాలు జరుపుకోనుంది. ఈ నేపధ్యంలో ఈ ఏడాది ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో అద్యక్ష పదవికి ఏకంగా నలుగురు అభ్యర్థులు బరిలోకి దిగారు, అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలకు చెందిన న్యాయవాదుల మద్దతుతో ఎన్నికలు జరిగాయి. అంతేకాకుండా రాజకీయ పార్టీల స్థాయిలో ప్రచారం, శిబిరాలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు కాసు వెంకటరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదుల మద్దతుతో పోటీ పడగా, తెలుగుదేశం పార్టీ న్యాయవాదుల మద్దతుతో మరో సీనియర్ న్యాయవాది కెవికె సురేష్ బరిలోనికి దిగారు. వీరిద్దరి మధ్య పోటీ నువ్వా...నేనా.. అన్నట్లు కొనసాగింది. మరో ఇద్దరు సీనియర్ న్యాయవాదులు మంగళపురి శ్రీనివాసరావు, తోట సంగమేశ్వరరావు కూడా తమ వర్గానికిచెందిన న్యాయవాదుల మద్దతుతో బార్ అసోసియేషన్ అధ్యక్ష స్థానానికి పోటీగా నిలిచారు. ఈ ఎన్నికల్లో 1965మంది న్యాయవాదులకు ఓటుహక్కు కలిగి ఉండగా 1598మంది న్యాయవాదులు పోలింగ్‌లో పాల్గొన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులైన మోదుగుల వేణుగోపాలరెడ్డి, మోదుగుల పాపిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు, చుక్కా ఏసురత్నం, పలువురు అత్యంత వృద్ధ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, చంటి పిల్లలతో సహా వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. బార్ అసోసియేషన్‌లో ప్రధాన పదవులైన ఉపాధ్యక్ష పదవికి బి. వి. గౌరీశంకర్, దాసరి ఉమామహేశ్వరరావు, డాక్టర్ చింతా రామకోటి మధ్య పోటీ జరిగింది. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీచేసిన ఆర్.ఎన్.వంశీకృష్ణ విజయం దాదాపు ఖరారైంది. ఆయనకు పోటీగా కంచర్ల బాబు, మల్లెంపాటి సురేంద్రబాబు బరిలో ఉన్నారు. కోశాధికారి పదవికి యారం తిరుపతయ్య, జి. విజయరాజ కుమార్, పి. ఏసుప్రసాద్, గ్రంధాలయ కార్యదర్శి పదవికి వి. దినేష్, గేరా శ్యామ్ రత్నరాజ, ఐ. విజయవర్మ, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి పదవికి గాలి అశోక్ ఆనంద్, సయ్యద్ ఇస్మాయిల్, మహిళా కార్యవర్గ సభ్యురాలి పదవికి పరుచూరు కుమారినంద, పులి ప్రత్యూష, నాలుగు సీనియర్ కార్యవర్గ సభ్యుల పదవులకు మాదల ఆదిలక్ష్మీ, గురజాల అనురాధ, పారి బాబురావు, మహ్మద్ దాదా కరీమ్, జి. విజయ్‌కుమార్, మూడు జూనియర్ కార్యవర్గ సభ్యుల పదవులకు జి. బిల్లిగ్రాహమ్ ఇసాక్, లింగాల మారుతీ శివనాగ ప్రసాద్, పూదోట రాజేష్ లింగమ్, గౌరవనేని శ్రీలక్ష్మీ, రాయపూడి శ్రీనివాసరావు తలపడ్డారు. ఈ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని ఎన్నికల అధికారి దావులూరి శామ్యూల్‌జాన్, సహా ఎన్నికల అధికారులు యు. శరత్‌బాబు, సిద్దా సత్యనారాయణ పేర్కొన్నారు. అయితే కౌంటింగ్ ప్రక్రియలో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. రాత్రి పదిగంటలు కావొస్తున్న ఒక్క ఫలితం కూడా వెల్లడించలేదని పోటీ పడిన అభ్యర్థులు ఆందోళన వ్యక్తంచేస్తుండగా అన్ని ఫలితాలను ఏకకాలంలో విడుదల చేస్తామని ఎన్నికల అధికారి శామ్యూల్‌జాన్ వెల్లడించారు.

# వెనుకబడిన కళారూపాల అధ్యయన కేంద్రం అవసరం

## ● తెలంగాణ బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం
## ● 'వార్త' ఎడిటర్, మరికొందరు ప్రముఖులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



శుక్రవారం పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయంలో 'వార్త' ఎడిటర్ డి. సాయిబాబాకు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న వైస్‌చాన్సలర్ కిషన్‌రావు, బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 31, ప్రభాతవార్త :** మన తెలుగుభాష, చరిత్ర, సంస్కృతి, కళలు, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలు పాటిస్తూ సజీవంగా కాపాడుతున్నది, పోషిస్తున్నదీ గ్రామీణ పేద, వెనుకబడిన తరగతుల ప్రజలేనని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. తెలుగుభాష, లలితకళలు ప్రాతిపదికన వాటి ప్రోత్సాహం, అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కళారూపాలను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఒక అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా సంవత్సరం పొడుగునా ఆయా ప్రదర్శనలను నిర్వహిస్తే తమ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తగిన నిధులను కేటాయించి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించడానికి సుముఖంగా ఉందని భరోసానిచ్చారు. జానపద డప్పు కళాకారులకు తగిన గుర్తింపు లేదని, గౌరవించడం, వారికి జీవనభృతి, ఉపాధి అవకాశాలను కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో వైభవోపేతంగా నిర్వహించారు. విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామ మూర్తి సమన్వయకర్తగా వ్యవహరించగా 2020 సంవత్సరానికిగాను అందజేసిన ఈ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం డా. వై.రామకృష్ణారావు-కవిత, డా. లింగంపల్లి రామచంద్ర-విమర్శ, సాజిద్ బిన్ అమర్-చిత్రలేఖనం, ఎం.వి. రమణారెడ్డి-శిల్పం, డా. వేదాంతం రామలింగశాస్త్రి-నృత్యం, దామెర్ల సాయిబాబా- పత్రికారంగం, బబ్బెళ్లపాటి గోపాలకృష్ణ సాయి-నాటకరంగం, కిన్నెర బ్రహ్మయ్య-జానపద కళారంగం, డా. చిర్రావూరి శివరామకృష్ణశర్మ- అవధానం, విహారి-నవల/కథ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులను ప్రతిభా పురస్కారంతోపాటు ప్రశంసాపత్రం, రూ. 20,116 నగదును అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతికవిద్యపై మొగ్గు చూపుతున్న తరుణంలో గ్రామస్థాయిలో వెనుకబడిన దళిత వర్గాల విద్యార్థులు మాత్రమే లలితకళలపై మక్కువతో తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందడం సంతోషించదగ్గ గొప్ప పరిణామని పేర్కొన్నారు.

**'తెలుగు వాడకం మరింతగా పెరగాలి'**

పురస్కార గ్రహీత సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త' సంపాదకులు దామెర్ల సాయిబాబా మాట్లాడుతూ తెలుగుభాష సంపూర్ణంగా పోషింపబడుతూ కాపాడబడుతుంది కేవలం గ్రామాల్లోనే అన్నది నూటికి నూరు శాతం వాస్తవమని స్పష్టం చేశారు. కానీ మనం తెలుగు ప్రపంచ మహాసభలు ఎంతో ఘనంగా నగరాల్లో చేసుకొం టున్నాం... అయితే ఆ ప్రోత్సాహం, వైభవం ఇక్కడే తప్ప గ్రామాల్లోకి వెళ్లడం లేదని, అక్కడికి తప్పక పోవాల్సిన అవసరముందని అంటూ తెలుగుకు జరుగుతున్న అన్యాయం వల్ల ఎలా నష్టపోతున్నదన్న వైనాన్ని జరిగిన ఒక సంఘటనను ఉటంకిస్తూ సవివరంగా తెలియ జేశారు. తెలుగును సంపూర్ణంగా గ్రామీణ స్థాయికి తీసుకుపోవాలని, అధికారులు తప్పక తెలుగు నేర్చుకొని మాట్లాడాలన్న నిబంధన ఉన్నా దాన్ని పాటించడం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలను, తీర్పులను తప్పక తెలుగులోనే నిర్వహించాలని, ఇప్పటికీ అన్నీ కూడా ఆంగ్ల భాషలో జరుగుతున్నాయని, ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిన అవసరమున్నా అందుకు తెలుగుభాషను బలి చేయొద్దని హితవు పలికారు. తెలుగుభాష ఉందని కూడా తెలియని మన దేశంలో అడుగుపెట్టిన బ్రిటీషర్ బ్రౌన్ తెలుగుభాషను తెలుసుకొని తెలుగు కోసం ఒక డిక్షనరీ రాసారని గుర్తు చేశారు. అయితే ఆ తెలుగునే మనం చిన్నచూపు చూస్తుండడం దురదృష్టకరమని, తెలుగు మాట్లాడడం నామోషిగా భావిస్తున్నారని, మాతృ భాషలో చెప్పగలిగినంతగా వేరే భాషలో చెప్పలేమని, స్టేటస్ సింబల్‌గా మమ్మీ, డాడీ చదువులుంటే ఉండొచ్చుగాక... తెలుగును ప్రోత్సహించాల్సిందేనని స్పష్టం చేస్తూ మన భాషతోపాటు బుర్రకథల్లాంటి ఎన్నో కళలు మరుగునపడి పోతున్నా యని, వాటన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సూచిస్తూ తనకు ఈ పురస్కారం అందించినందుకు విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంద్రకీలాద్రిపై శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

## - వసంత నవరాత్రోత్సవాలు పూర్ణాహుతితో సమాప్తి

**ఇంద్రకీలాద్రి, మార్చి 31, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో శుక్రవారం మహారాజ గోపురం ఎదురుగా ఎదురు ధర్మపదం వేదికపై' శ్రీరామ పట్టాభిషేకం' అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తముగా నిర్వహించిన శ్రీరామ ఈ పట్టాభిషేకం ఘట్టంలో ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ పాల్గొన్నారు. అలాగే ఉపాలయమైన తాడేపల్లి మండలం సీతానగరంలోని శ్రీ సీతాసమేత కోదండరామ స్వామివార్ల దేవస్థానంలో శ్రీరామ పట్టాభిషేకం అనంతరం పవిత్ర కృష్ణానదిలో శ్రీ సీతారామ చంద్రుల వారి తెప్పోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, ఈఈ లింగం రమాదేవి, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే క్రమంలో ఇంద్రకీలాద్రి దిగువ భాగం పూర్ణానందంపేటలో కొలువైన శ్రీ కోదండరామ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీ రాఘవ గోపి కృష్ణమాచార్యులు, అగ్నిహోత్రం నారాయణ, షణ్ముగేష్, బాబుగారు వేదపండితుల సహితంగా మంగళ వాయిద్యముల నడుమ మంత్రోచ్చారణలతో శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంజనేయ సమితి సభ్యులు బెల్లంకొండ దేవేంద్ర ప్రసాద్, కరుణ కుమార్, మన్నవ ప్రభాకర్, లక్‌పతి నాయక్, ధర్మారావు, బి.పార్థివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

- వసంత నవరాత్రోత్సవాలు పూర్ణాహుతితో సమాప్తి :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో శుక్రవారం వసంత నవరాత్రుల్లో పూర్తయిన సందర్భంగా చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవారికి పలు రకాల పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు నిర్వహించి, యాగశాలలో ఆలయ వేదార్చకులు శాస్త్రోక్తముగా పూర్ణాహుతి నిర్వహించారు.

- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీరామ సుబ్రహ్మణ్యన్ దంపతులు రాగా ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ట్రస్టు బోర్డు సభ్యులు, స్థానాచార్యులు, ఆలయఅధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించగా, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం, పంచహారతుల సేవ అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# రూ.135 కోట్లతో రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

>> స్టేషన్లను ఆధునీకరించేందుకు ఈ ప్రాజెక్టు కింద అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లలో మాత్రమే ఈ నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తారు. ఈ మేరకు దక్షిణమధ్య రైల్వే శుక్రవారం 134.12 కోట్ల వ్యయంతో ఆయా రైల్వేస్టేషన్ల అభివృద్ధికి టెండరు నోటిఫికేషన్ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం జిల్లా కేంద్రమైన కడపలో 9.24 కోట్ల వ్యయంతోను, చిత్తూరు రైల్వేస్టేషన్ 12 కోట్ల వ్యయంతోను, ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌ను 8.95 కోట్లతోను, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు 2.51 కోట్ల నిధులను మంజూరు చేసింది. అలాగే అనంతపురం, మదనపల్లె, కదిరి, పాకాల, ధర్మవరం స్టేషన్లలో కవర్ ఓవర్ ప్లాట్‌ఫారం ఏర్పాటుకు 5.57 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఆదోని, గుత్తి, తాడిపత్రి, రాజంపేట, డోన్ రైల్లేస్టేషన్లలో కూడా ప్లాట్‌ఫారంల అభివృద్ధికి 8.55 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. మదనపల్లె, కదరి రైల్వేస్టేషన్ల అభివృద్ధికి 8.60 కోట్ల నిధులు మంజూరు చేశారు. అనంతపురం, ధర్మవరం స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా నీటిసౌకర్యం, భవనాల ఆధునీకరణ, పార్కింగ్ ఏర్పాట్లు, ప్లాట్‌ఫారం ఆధునీకరణకు 7.54 కోట్లు మంజూరు చేశారు. పాకాల, పీలేరు స్టేషన్లకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు 7.48 కోట్లు మంజూరు చేశారు. తాడిపత్రి, గుత్తి స్టేషన్లలో కూడ మౌళిక సదుపాయాల కోసం 9.25 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఆదోని, మంత్రాలయం స్టేషన్లలో పనులు చేపట్టేందుకు 9.59 కోట్లు మంజూరు చేశారు. డోన్ రైల్వేస్టేషన్‌లో 4.89 కోట్లతో అభివృద్ధి పనులు చేశారు. శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం ప్రహరీగోడతో పాటు పార్కింగ్, ప్లాట్‌ఫారంల అభివృద్ధి, నీటి సరఫరా కోసం 8.95 కోట్ల నిధులు మంజూరు చేశారు. రాజంపేట రైల్వేస్టేషన్‌లో నీటిసరఫరా, భవనాల అభివృద్ధి తదితర అభివృద్ధి పనులకు 2.51 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. చిత్తూరు, కడప, రాయచూర్, యాదగిరి రైల్వేస్టేషన్ల కవర్ ఓవర్ ప్లాట్‌ఫారాల అభివృద్ధికి 6.54 కోట్లు నిధులు మంజూరయ్యాయి. చిత్తూరు రైల్వేస్టేషన్‌లో మాత్రమే పార్కింగ్, నీటిసరఫరా ఫ్లాట్‌ఫారాల అభివృద్ధి పనులకు 12.39 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కడప రైల్వేస్టేషన్‌లో పార్కింగ్, భవనాల ఆధునీకరణ, నీటిసరఫరా, ప్లాట్‌ఫారం అభివృద్ధికి 9.24 కోట్లు నిధులు మంజూరు చేశారు. రాయచూర్ స్టేషన్‌కు 9.88 కోట్ల నిధులు మంజూరు చేశారు. యాదగిరి రైల్వేస్టేషన్ అభివృద్ధికి 5.47 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

# కేంద్రంలో బిసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉండాలి

## కేంద్రమంత్రి అమిత్‌షాతో వైఎస్సార్సీఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ ఆర్.కృష్ణయ్య శుక్రవారం ఢిల్లీలో దాదాపు 15 నిమిషాల పాటు బేటీ అయ్యారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆర్ కృష్ణయ్య అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని అమిత్‌షా అన్నారు. క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలన్నారు

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై టిడిపి అధినేత సమీక్ష

## నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం పూర్తిచేయాలి

**మంగళగిరి, మార్చి 31, ప్రభాతవార్త :** టిడిపి నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కార్యక్రమ నిర్వహణపై క్లస్టర్ ఇన్‌చార్జిలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ఇదేం ఖర్మ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేయాల్సి ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని చంద్రబాబు అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఎంత తీవ్రంగా ఉందో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టం అయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 108నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పనిచేశారంటూ కార్యకర్తలు, నేతలను చంద్రబాబు అభినందించారు. ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలను ఎదిరించడంలో టిడిపి కార్యకర్తలు రోడ్డెక్కి పోరాటాలు చేశారని ప్రశంసించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ నిర్వహణలో ముందున్న ఆయా నియాజకవర్గాల నేతలను చంద్రబాబు అభినందించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి కొంత విరామం వచ్చిందని, తిరిగి వెంటనే అన్ని చోట్లా ప్రారంభించాలని చంద్రబాబు నేతలను కోరారు. ఏప్రిల్ మొదటి వారంలో మూడు జోనల్ సమావేశాలు పూర్తిచేసుకొని...తాను కూడా ఇదేం ఖర్మ కార్యక్రమంలో పలు జిల్లాల్లో పాల్గొంటానని చంద్రబాబు నేతలకు తెలిపారు.

--చంద్రబాబు ను కలిసిన తెదేపా నూతన ఎమ్మెల్సీలు

శాసనమండలిలో ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీ ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, పంచుమర్తి అనురాధలు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ప్రజా సమస్యలపై గట్టి పోరాటాలు చేయాలని, మంచి ప్రజా ప్రతినిధులుగా పేరు తెచ్చుకోవాలని చంద్రబాబు వారికి సూచించారు.

# బెజవాడలో దారుణ హత్య

>> సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు, పెద్ద కుమారుడు ఐదేళ్ళ క్రితమే ఇంట్లోంచి వెళ్ళిపోయి ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడు. చిన్న కుమారుడు ఆకాశ్ ఇంటర్ చదువుతూ తన తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. వివాహం జరిగిన కొంత కాలం నుండే సురేష్, అరుణల మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొనేది. ఐదేళ్ళ క్రితం పెద్ద కొడుకు వినీత్ ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడి. దాంతో భార్యభర్తల మధ్య ఘర్షణలు మరింత ఎక్కువయ్యాయి. చిన్నతనం నుండి పెద్ద కొడుకుని ఆడవాళ్ళు చేసే పనులు చేయించడం వల్లనే అతను ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడని నిత్యం సురేష్ భార్య అరుణతో గొడవపడుతుండేవాడు. వినీత్ ఆరునెలల కొకసారి ఇంటిరి వచ్చేవాడు. అలా అతను వచ్చిన ప్రతిసారి వారి మధ్య గొడవలు మరింత ముదిరేయి. గురువారం మధ్యాహ్నం వినీత్ ఇంటికి వచ్చాడు. దాంతో అతనితో తండ్రి సురేష్ గొడవ పడ్డాడు. దీంతో వినీత్ తండ్రిపై దాడి చేసి వెళ్ళిపోయాడు. సాయంత్రం మళ్ళీ సురేష్ తన భార్య అరుణతో ఘర్షణకు దిగాడు. ఈ ఘర్షణలో అక్కడే ఉన్న చిన్న కొడుకు ఆకాశ్ కల్పించుకున్నాడు. తల్లి అరుణ, కొడుకు ఆకాశ్‌లు కలిసి సురేష్‌ను కొట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం సురేష్ సోదరునికి ఫోన్ చేసి సురేష్ కింద పడిపోయాడని ఎంతకూ లేవడం లేదని చెప్పారు. సురేష్ సోదరుడు రమేష్ ఇంటికి వచ్చి చూసేసరికి సురేష్ చలనం లేకుండా పడి ఉన్నాడు. దాంతో రమేష్ తన సోదరుడిని మీరే చంపేశారని సురేష్ భార్య అరుణ, కొడుకు ఆకాశ్‌లపై ఆరోపించాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా తల్లి, కొడుకులు సురేష్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అమరావతి ఉద్యమం పేరిట పెత్తందారులకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులు - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతుల ఉద్యమం ముసుగులో పెత్తందారులు చేస్తున్న ఆందోళనకు కమ్యూనిస్టు పార్టీలు ఎందుకు మద్దతునిస్తున్నారో స్పష్టం చేయాలని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు భూమి కోసం పోరాటాలు చేసిన కమ్యూనిస్టులు ఇప్పుడు పేదలతో కలిసి జీవించడానికి వ్యతిరేకిస్తున్న అమరావతిలోని ఉన్నత వర్గాలకు అండగా నిలవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. సీపీఐ నారాయణ ఆ పార్టీని చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండియా అనే అర్థం వచ్చేరీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. అమరావతిలోకర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామన్న బిజెపి ఇప్పుడు మాటమార్చిందన్నారు. ఇప్పుడు అన్ని అమరావతిలో ఉండాలంటుందన్నారు. బిజెపి అమరావతి విషయంలోను వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. వికేంద్రీకరణపై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. అమరావతిలో అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. అమరావతిలో అభివృద్ధికి చంద్రబాబు రూ.లక్ష కోట్లు కావాలన్నారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి తీసుకుని వస్తారన్నారు. వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమని సీఎం జగన్ అభిమతమన్నారు. వికేంద్రీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చంద్రబాబు చెప్పాలన్నారు. అమరావతిలో రూ.వేల కోట్ల స్కామ్ జరిగింది, ఈ బండారం బయట పడకుండా అమరావతి పేరిట కృత్రిమ ఉద్యమం జరుగుతుందన్నారు. అమరావతి అభివృద్ధికి ఎలాంటి ధోకా లేదని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఆ దిశలో చర్యలు చేపట్టిన తరువాత కుడా ఎందుకు ఉద్యమం చేస్తుందన్నారు. చంద్రబాబు ఉచ్చులో ఇతర పార్టీలు చిక్కుకోవద్దు, గుంట నక్కలు, తోడేళ్ళు ఏకమై దాడి చేస్తున్నాయన్నారు. ఎవరిపైన దాడులు చేయాల్సిన పనిమాకు లేదన్నారు.

ప్రజాస్వామ్యంలో విమర్శలు, ఆరోపణలు చేయొచ్చునన్నారు. బూతులు తిట్టే సంస్కృతి ఎక్కడిదన్నారు. కావాలనే చంద్రబాబు, ఆయనకు మద్దతునిచ్చే వారు బూతులు మాట్లాడుతున్నారు. ఒక పత్రికాధిపతి ఆధీనంలోని చిట్స్ కంపెనీలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. చట్టపరంగా ఆయనపై వ్యవస్థలు పండిస్తున్నాయి, ఆ దశలో చర్యలు తీసుకుంటుంటే ఎందుకు ఆయన భుజాలు తడుముకుంటున్నారన్నారు. అమరావతి పేరిట జరిగే చిల్లర రాజకీయాలకు తగిన మూల్యం టీడీపీ చెల్లింస్తుందన్నారు.



# విజయదశమికి ఆయుధ పూజ

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీమాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఎన్‌బికె 108.. తగినంత ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో రూపొందుతోంది.. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. ఉగాది సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా దసరాకి ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నా మని ప్రకటించారు.. విజయదశమికి ఆయుధ పూజ అని అనౌన్స్ చేశారు..అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణ చాలా ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు.. పోస్టర్‌లో కాళీమాత విగ్రహం కూడ ఉంది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఎన్‌బికె 108 కి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీరామ నవమి వైభవాన్ని చాటిన 'ఆదిపురుష్' పోస్టర్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా ఆదిపురుష్,.. ఓమ్‌రౌత్ దర్శకత్వంలోరామాయణ ఇతిహాస నేపథ్యంలో రూపొందిన ఈచిత్రంలో సైఫ్ ఆలీఖాన్ రావణుడు పాత్రలో, హనుమంతుడి పాత్రలో సన్నీసింగ్ నటిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈచిత్రం నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లోరాముడిగా ప్రభాస్, జానకిగా కృతిసనన్, శేష్‌గా సన్నీసింగ్, భజరంజ్‌గా దేవదత్తా నాగే వారికి నమస్కరిస్తున్నట్టు ఉంది.. శ్రీరామ ధర్మాని మరోసారి చాటిచెప్పేలా ఈచిత్రాన్ని రూపొందించారు.. అందుకు తగ్గట్టుగానే శ్రీరాముడి




నైజాలైన ధర్మం, ధైర్యం, త్యాగం వంటి అంశాలు పోస్టర్‌లో కన్పించాయి.. శ్రీరామ నవమి అంటే శ్రీరాముని జన్మదినం, వివాహ మహోత్సవం.. ఆయన మంచితనానికిన ప్రారంభంగా ఆ రోజును జరుపుకుంటున్నారు.. అందుకే అధర్మాన్ని ఓడించి, ధర్మస్థాపన చేసిన రాముడిగా ప్రభాస్ లుక్‌ను డిజైన్ చేశారు. ఇకరీసెంట్‌గా వైష్ణోదేవి ఆలయంలో ఆశీస్సులు అందుకుని మూవీ ప్రమోషన్స్‌ను ఈ శ్రీరామనవమి నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే ఈ పోస్టర్‌తో అభిమానుల్లో ఆనందాన్ని నింపారు. త్వలరో మరింత అగ్రెసివ్‌గా ప్రమోషన్స్ స్టార్ట్ కాబోతున్నాయి.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ చిత్రాన్ని మూవీ క్రియేషన్స్‌కు చెంది వంవీ, ప్రమోద్‌లతో కలిసి టిసిరీస్ భూషణ్ కుమార్ , క్రిషన్ కుమార్, ఓంరౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్ రాజేష్ నాయర్ నిర్మించారు. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన ఆదిపురుష్ ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# అతీంద్రియ శక్తుల నేపథ్యంలో



అతీంద్రియ శక్తుల నేపథ్యంలో ది పోప్స్ ఎక్సార్సిస్ట్ చిత్రం రూపొందింది.. ఈ చిత్రానికి జూలి యస్ అవేర్ దర్శకత్వం వహించారు. అమెరికన్ అతీంద్రియ భయానక చిత్రం ఇది.. పోప్ యొక్క భూతవైద్యుడు ఫాదర్ గాబ్రియెల్ అమోర్త్‌గా రస్సెల్ క్రోవ్ నటించారు. ఈచిత్రంలో డేనియర్ జోనట్టో , అలెక్స్ ఎస్సో , ఫ్రాంకో నీరో కూడ నటించారు. సోని పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏప్రిల్ 7న రాబోతోంది.. కథగా చెప్పాలంటే తండ్రి గాబ్రియేల్ ఒక యువకుడిని భయంకరమైన పరిశోధనను ట్రైనింగ్ ఇస్తాడు.. అపుడు వాటికన్ శతాబ్దాల నాటి కుట్రను వెతికి తీస్తాడు.. ఆ క్రమంలో ఒక ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేటర్ దెయ్యంపట్టిన ఒకరిని బయటకు పంపటానికి ప్రయత్నిసాడు.. అపుడు అస్థిరమైన దెయ్యాల నివాసం, శతాబ్దాల నాటి రహస్యం వెనుక చాలా పెద్దకుట్ర వెలుగులోకి వస్తుంది.. వాటికన్ నుంచి హెచ్చరికలు ఉన్నప్పటికీ కథనం సాగుతున్న కొద్దీ, మరిన్ని ఆశ్చర్యకరమైనవిగా అన్పిస్తాయి.. వాటికన్‌లో జరిగిన ఓ సంఘటన ఆధారంగా సినిమా తెరకెక్కింది..

# 'శాకుంతలం' నుంచి మల్లికా మల్లికా సాంగ్



సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా శాకుంతలం.. దిల్ రాజు సమర్పిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతోంది.. గుణటీమ్ వర్క్స్ నిర్మించింది.. ఏప్రిల్ 14న ఈచిత్రం విడుదల కానుంది.. నీలిమ గుణ నిర్మాత. గుణశేఖర్ రచించి దర్శకత్వం వహించారు.. తాజాగా ఈచిత్రం నుంచి మల్లికా మల్లికా వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా సమంత మాట్లాడారు.. శాకుంతలం చూశాను. అత్యంత అద్భుతంగా అన్పించింది. ఆ క్షణం నుంచి వీడియో సాంగ్స్ విడుదల చేసేద్దామా అన్నంత ఆతృతగా ఉంది.. ఈ విషయాన్ని గుణశేఖర్‌గారితో పంచుకున్నాను. సినిమాలో నాకు అత్యంత ఇష్టమైన పాట మల్లికా మల్లికా... ఇపుడువీడియోలో చూడటం చాలా ఆనందంగాఉందన్నారు.. చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించారు. మణిశర్మ సంగీతం అందించారు. గుణశేఖర్ మాట్లాడుతూ, ఈ పాటకుయూనిట్‌లోనూస్పెషల్ అభిమానులున్నారని అన్నారు. సమంతగారికి ఈ పాట ఇష్టమని ఆమె ఇటీవల ఇంటర్వ్యూల్లో చెప్పారని అన్నారు. రికార్డింగ్ సమయంతో ఎంతగా ఆస్వాదించామో, ఈ పాటను తెరమీద చూస్తున్నపుడు అంతే సంతోషం కల్గిందన్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, యూత్‌కి బాగా నచ్చే పాట అనానరు.. రమ్య బెహర అద్భుతంగా ఆలపించారని అన్నారు.. విన్న ప్రతిఒక్కరూ బాగుందన్నారు. ఇపుడువీడియో సాంగ్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. సినిమాలో ఈ పాట ఇంకా గొప్పగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 14న విడుదల కానుందని తెలిపారు.

# 'ఊరు పేరు భైరవకోన'

సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ రెండోసారి మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు ఊరు పేరు భైరవకోన.. కోసం జతకట్టారు. ఫాంటసీ అడ్వంచర్‌గా రూపొందుతున్న ఈచిత్రానినిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర



సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. సందీప్ పుట్టినరోజు సంరద్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స ్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మొదటిసింగిల్ నిజమే నే చెబుతున్నా.. ను విడుదలచేశారు. సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మపై ఈపాటనుచిత్రీకరించారు. హీరో, హీరోయిన్లు చాలా అందంగా కన్పించారు. కాగా కావ్య థపర్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది..

# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్, ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ షూట్‌లోవెంకటేష్, ఇతర తారా గణం పాల్గొన్నారు.. ఈసినిమా నిర్మాణ దశలో ఉన్నప్పటికీ, నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు.. సైంధవ్ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తం గా గ్రాండ్ రిలీజ్ కానుంది.. డిసెంబర్ 25న క్రిస్మస్ మొదటి సోమవారం సెలవుదినం కాబట్టి, సినిమా లాంగ్ వీకెండ్నుఇ ఎంజాయ్ చేయనుంది.. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో మెషిన్ గన్ పట్టుకుని కంటైనర్ పైన కూర్చొవటం కన్పిస్తుంది.. కంటైనర్‌లో కొన్ని పేలు డు పదార్థాలను గమనించ వచ్చు.. పోస్టర్‌లో వెంకటేష సీరియస్‌గా కన్పిస్తున్నారు. మేకర్స్ ఇదివరమే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌లో వెంకటేష్ ఇంటెన్స్ అవతారంలో కన్పించారు. సైంధవ్ భారీ బడ్జెట్‌తో రూపొందు తోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది ఖరీదైన మూవీ.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.. సంతోష్ నారాయణ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో కూడ విడుదల కానుంది.

# 'అన్నీ మంచి శకునములే'



ఫీల్‌గుడ్ ఎమోషన్స్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనరన్లు అన్నివర్గాల ప్రేక్షకులకు, ముఖ్యంగా కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడాలనుకునేవారికి ప్రైమ్ ఛాయిస్.. ఈ వేసవిలో పూర్తి వినోదాన్ని అందించటానికి సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటిస్తున్న అన్నీ మంచి శకునములే.. థియేటర్లలోకి వస్తోంది.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ చాలా ఆకర్షణీయంగా ఉంది.. టీజర్, టైటిల్ సాంగ్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి.. శ్రీరామ నవమి సందర్భంగా మేకర్స్ రెండోసింగిల్ సీతా కళ్యాణం పాటను విడుల చేశారు.. శ్రీరామ నవమి వేడుకకు తగిన పాట సీతా కళ్యాణ వైభోగమే. పాటంతా ఒక పండగలా ఉంది.. ఈసీజన్‌లోపెళ్లి పాటగా అలరించబోతుంది.. విజువల్స్ వివాహ వేడుకలను అద్భుతంగా చూపించాయి.. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు.. రాజేంద్రప్రసాద , రావు రమేష్, నరేష్, గౌతమి,షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిసు న్నారు. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు.. దివ్య విజయ్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది మే 18న వేసవి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# వెండి'తెర' పెద్దయ్య చిత్తూరు నాగయ్య

తెలుగు సినిమా తొలితరం సీనియర్ నటుడు నాగయ్యజీవితం సందేశాత్మకమని ఎపి హైకోర్టు పూర్వన్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం వనస్థలిపురం హిల్‌కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో సీనియర్‌నటుడు చిత్తూరు నాగయ్య 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్‌చంద్రకుమార్ నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. నటుడిగా,




గాయకుడిగా, సంగీత దర్శకుడిగా నిర్మాత, దర్శకుడుగా బహుముఖ ప్రతిభాశాలి అన్నారు. ఒక త్యాగయ్యగా, పోతనగా, భక్తరామదాసుగా ఆయాపాత్రల్లో పరకాయప్రవేశం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ కవి, దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, సెన్సార్ బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు, తె.వి కీర్తి పురస్కార గ్రహీత ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ప్రతినిధి శంకర్, మదర్‌థెరిసా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చేపూరి శంకర్ పాల్గొన్నారు.




# థియేటర్లలో రఫ్ఫాడించేస్తుంది:



టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్‌కడూరి దర్శకత్వం వహిస్తున్నారు ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి. హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. ఆతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. సమ్మర్ స్పె షల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా విడు దల కానున్న నేపథ్యంలో దర్శకుడురమేష్ కడూరి ఈచిత్రం విశేషాలను తెలిపారు.ఆయన మాటల్లోనే..రచయిత శ్రీకాంత్ విస్సా మైత్రీ మూవీ మేకర్స్‌కి రిఫర్ చేశారు.తర్వాత బాబీగారు, గోపీచంద్ మలినేనిగారి ప్రోత్సా హంతో ఈజీ అయ్యింది. కరోనా లాక్ డౌన్ తర్వాత ప్రాజెక్టు ఒకే అయ్యింది.మీటర్ అంటే కొలత.. ఇందులో హీరోయిజానికి సంబం దించిన ఒక కొలత. ఎమోషన్, ప్రేమకు సం బంధించిన ఒక కొలత.. కిరణ్ అబ్బవరంకు ఇది డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో తన పాత్ర ఒక డిఫరెంట్ పోలీసు ఆఫీసర్‌గా ఉంటుంది..

# నా కల నెరవేరింది..

**రవితేజ మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ మూవీ రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందించారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్ ఈచిత్రం రాబోతోంది.. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు.**



**ఈచిత్రం జర్నీ ఎలా సాగింది?**

అభిషేక్ గారి ప్రొడక్షన్‌లో డెవిల్ సినిమా చేస్తున్నాను. అభిషేక్ గారు ఒక రోజు కాల్ చేసి రావణాసుర టైటిల్ ఎలా ఉందని అడిగారు. చాలా వపర్‌ఫుల్ టైటిల్ అని చెప్పాను.. దీనికి థీమ్ సాంగ్ కావాలని కొన్ని వివరాలు చెప్పారు. ఒక ట్యూన్ చేసి పంపాను.. కొన్ని రోజుల తర్వాత ఒక రోజుస్టూడియోకి అభిషేక్‌గారు, సుధీర్‌వర్మగారు వచ్చారు. రావణా సురకి నువ్వే మ్యూజిక్ చేస్తున్నావని అన్నారు. నాకు చాలా సర్‌ప్రైజింగ్ అన్పించింది.. వెంటనే మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు.. ఇందులో రవితేజగారు హీరో అని చెప్పారు.. నా మైండ్ బ్లాంక్ అయ్యింది.. రవితేజగారికి పెద్దఫ్యాన్‌ని. ఆయన సినిమాకు పనిచేయటం డ్రీమ్ కం ట్రూ మూమెంట్

**ఈచిత్రానికి ఇద్దరు సంగీతదర్శకులు పనిచేశారు కదా.. వర్క్‌ని ఎలా డివైడ్ చేసుకున్నారు?**

నేను రావణాసురలో నాలుగు పాటలుతో పాటు నేపథ్య సంగీతం చేశాను. భీమ్స్ గారు ఒక ఐటెం సాంగ్ ఏశారు.

**రావణాసురకి స్పెషల్ మ్యూజిక్ వర్క్ ఉందా?**

రావణాసుర సినిమా మొత్తం స్పెషల్‌గా ఉంటుంది.. సుధీర్ వర్మగా డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. సౌండింగ్ కొత్తగా ఉండాలని ఎదురుచూస్తున్నారు.. రావణాసురకి వర్క్‌చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది. సాంగ్స్, నేపథ్య సంగీతం చాలా కొత్తగా చేయటం జరిగింది.. ప్రేక్షకులు కచ్చితంగా ఇష్టపడతారు.

**రవితేజతోపనిచేయటం ఎలా అన్పించింది?**

రవితేజగారితో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ . ఆయన ఇచ్చే సలహాలు సూచనలు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటాయి.. వెయ్యినొక్క జిల్లా వరకు రీమిక్స్ చేసినపుడు ఒక చోట స్ట్రింగ్ వాయిద్యం వాడాను.. రవితేజగారు అక్కడ విజిల్ సౌండ్ వాడితే బావుంటుందని చెప్పారు. నిజంగా అది చాలా బాగా వర్కవుట్ అయ్యింది..

**కొత్తగాచేస్తున్న సినిమాలు?**

కళ్యాణ్‌రామ్‌గారి డెవిల్, సందీప్‌గారి యానిమల్ సినిమాలకు పనిచేస్తున్నా.

# ఎందరికో ఉపాధి కల్పిస్తూ..



'నీకేమైనా పిచ్చా బంగారం లాంటి ఉద్యోగం వదిలి ఊరికొస్తానంటున్నావ్' సుష్మ నిర్ణయం విన్నాక ప్రతి ఒక్కరూ అన్న మాట ఇదే. వేల మైళ్ల దూరంలో లక్షల జీతం కోసం పని చేయడం కంటే.. ఉన్న ఊళ్లో ఆర్థిక భరోసా సాధించడమే ముఖ్యమనుకున్నారామె. ఉద్యోగాన్ని వదిలి వచ్చిన ఆవిడ ఇప్పుడు కోటి రూపాయల టర్నోవర్‌ని సాధించారు. మరెందరికో ఉపాధినీ కల్పిస్తున్నారు. ఆ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.

కర్ణాటకలోని సూరత్‌కల్ ఎన్ఐటిలో ఎంటెక్ చేసి కొన్నాళ్లు ఉద్యోగం చేశా. పెళ్లయ్యాక మా ఇద్దరికీ మలేషియాలో పనిచేసే అవకాశం వచ్చింది. విదేశంలో ఉద్యోగం కాబట్టి అక్కడ కొన్నాళ్లు పనిచేస్తే కొంత డబ్బు వెనకేసుకోవచ్చు. ఆ మొత్తంతో వ్యాపారం చేయాలన్నది నా ఆలోచన. అందుకు తగ్గట్టే.. 2017లో మలేషియాలో క్రూడాయిల్, పామాయిల్ ధరలు పడిపోవడంతో ఆ దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడింది. ఉద్యోగాలు పోతాయనే భయం.. మమ్మల్ని ఆలోచనల్లో పడేసింది. ఇప్పుడైనా రిస్క్ తీసుకోకపోతే ఇక ఎప్పటికీ ముందుకు వెళ్లలేమన్నది నా ఆలోచన. అందుకే, నేనే ఉద్యోగం మానేసి మా సొంతూరు కడప జిల్లా వేంపల్లె వచ్చేశా.

ఎన్నో చేయాలనుకున్నా.. ఊరికైతే తిరిగి వచ్చా కానీ.. ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. మొదట సేంద్రియ వ్యవసాయం చేసి ఆర్గానిక్ ఉత్పత్తులు పండించాలనుకున్నా. తర్వాత సిబిఎస్ఇ సిలబస్‌తో ఓ పాఠశాల నిర్వహించాలనుకున్నా. ఇలా చాలా ఐడియాలు ప్రారంభ దశలోనే ఆగిపోయాయి. కొత్త ఆలోచనల కోసం ప్రతిదీ నిశితంగా గమనించే తత్వం. ఫ్యాషన్ పోకడలపైనా కాస్త పట్టుంది. అందరూ డిజైనర్ దుస్తులపై పెంచుకుంటోన్న మక్కువ. నన్ను బొటిక్ ఏర్పాటు దిశగా అడుగులు వేసేలా చేసింది. ఎప్పుడో నేర్చుకున్న మగ్గం వర్క్, పిల్లలకు అప్పుడప్పుడూ గౌన్లు కుట్టడం మాత్రమే నాకు తెలుసు. ఆ అవగాహన సరిపోదనుకున్నా. అందుకే వినియోగదారుల అవసరాలనూ, మారిన టెక్నాలజీ వంటి విషయాల్లోనూ అవగాహన తెచ్చుకున్నా. చివరికి 2017లో ఒక దర్జీ సాయంతో బొటిక్‌ని ఏర్పాటు చేశా. ఇదంతా చూసి బంధుమిత్రులు ఉద్యోగం మానేసి ఈ పిచ్చి పనులేంటి అన్నారు. విదేశాల్లో ఉద్యోగం, లక్షల జీతం వదిలేసి ఈ పల్లెటూళ్లో టైలర్ దుకాణం పెట్టుకున్నావా అంటూ హేళన చేశారు. అడుగు వేయకుండానే ఈ మాటలకు భయపడి వెనకడుగు వేస్తే.. సాధించ లేనేమో అన్న భయంతో అవేవీ చెవికెక్కించుకోలేదు.



స్థానిక మహిళల కోసం.. బొటిక్ ప్రారంభించిన కొద్ది రోజులకే గిరాకీ పెరిగింది. వ్యాపారమున్నాక లాభనష్టాలు ఉండనే ఉంటాయి. పైగా ఈ వ్యాపారంలో పోటీ ఎక్కువ. నేను బొటిక్ ప్రారంభించినప్పుడు పోటీగా మరొకరు వ్యాపారం మొదలుపెట్టారు. నా దగ్గర పనివాళ్లను వారి వైపు తిప్పుకొన్నారు. అప్పుడు ఒకేసారి ఆరుగురు మానేయడంతో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా. ఊహించని పరిణామంతో కొంత కంగారు పడానా.. ధైర్యం తెచ్చుకుని నిలబడ్డా. స్థానిక దర్జీలను ఉపయోగించుకుందామంటే వారి నైపుణ్యం చాలలేదు. దాంతో ఓ స్నేహితురాలి సాయంతో కుట్టుపనిలో నిష్ణాతులైన బెంగాల్ టైలర్‌ను వేంపల్లెకు రప్పించా. దీంతో పనిలో వైవిధ్యం పెరిగి.. మంచి ప్రచారమై వచ్చింది. అతని సాయంతో మరో పది మందినీ పిలిపించా. ఇక, ఎన్నాళ్లని ఎక్కడి నుంచో టైలర్లు వస్తారు. వాళ్లూ మానేస్తే అన్న ఆలోచన వచ్చి తర్వాత నుంచి స్థానిక మహిళలకే శిక్షణ ఇప్పించి.. ఉపయోగించుకుంటున్నా. దీనివల్ల వారంతా ఇరవై ఐదు నుంచి నలభైవేల రూపాయల జీతాన్ని అందుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం మా సుమంగళి బొటిక్‌లో 25 మంది టైలర్లు పనిచేస్తున్నారు. వేంపల్లెతో పాటూ దేశవ్యాప్తంగానూ, నెదర్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి వివిధ దేశాల్లోనూ మా సంస్థకు వినియోగదారులున్నారు. సంస్థ టర్నోవర్ కోటి రూపాయలకు చేరుకుంది. ఆడపిల్ల ఏం పని ఇస్తుంది. నాలుగు రోజులు పోతే చేయడానికి తనకే ఏ పనీ ఉండదనే వారు. మా బొటిక్ వద్దకు వినియోగదారులను రానిచ్చే వారు కాదు. వాటన్నింటినీ తట్టుకుంటూ ఒక్కో అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ ముందుకు వెళ్లా. నలుగురికి ఉపాధినిస్తూ.. నేను స్వతంత్రంగా పని చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉంది. ❑

# ఎండల్లో శిశువుల భద్రమిలా..



**ఎండలు తెచ్చే తంటాలు అన్నీ ఇన్నీ కావు. చిరాకు, చెమట, చర్మ సంబంధిత సమస్యలు ఉఫ్.. ఒకటా రెండా చెబుతుంటే ఓ పెద్ద జాబి తానే తయారవుతుంది. మరి మనమే అపసోపాలు పడితే చిన్నారుల పరిస్థితేంటి అంటారా? వారికి ఉపశమనం అందించే సూచనలివిగో...**

**పలుచటి దుస్తులే మేలు...** దుస్తులకు ఎన్ని లేయర్స్ ఉంటే శిశువులు అంత బొద్దుగా, అందంగా కనిపిస్తారని భావించేవారు పెరిగారు. ఇలా ఫ్యాషన్‌లకి పెద్ద పీట వేసే ఈ తరం తల్లులకు ఈ కాలంలో కాస్త పగ్గాలు అవసరం. ఎండలు పెరుగుతున్నప్పుడు గాలి బాగా తగిలే, పలుచటి దుస్తులను మాత్రమే వేయాలి. అప్పుడే వారు ఉక్కిరిబిక్కిరి కాకుండా ఉంటారు.

**డైపర్స్ తగ్గించండి...** సౌకర్యమని చెబుతూ.. రోజంతా పిల్లలకు డైపర్లు వేసి ఉంచేయొద్దు. వీటిని ప్లాస్టిక్‌తో తయారుచేయడం వల్ల గాలి తగలక ఇన్‌ఫెక్షన్లు పొక్కులు వచ్చే ప్రమాదం ఉంది. బదులుగా కాటన్ లంగోటీలను వాడితే సరి. వీటిని కూడా ఎప్పటికప్పుడు మార్చడమూ ముఖ్యమే.

**ద్రవ పదార్థాలు ఇవ్వాలి. ..** పెదలు ఎండిపోయే సమస్యలు మనకే కాదు. పిల్లల్లోనూ ఎక్కువే నీళ్లతో పాటూ కొబ్బరి, బార్లీ వంటి వాటిని దరచూ ఇవ్వండి ఇవి డీ హైడ్రేషన్‌ని దరి చేరనివ్వవు.

**అతి వద్దు...** ఎండలు ముండి పోతున్నాయని పసివాళ్లని రోజంతా ఏసి గదుల్లో ఉంచుతున్నారా? అలా తరచూ చేస్తే.. వాతావరణంలో హెచ్చు తగ్గులు వారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడతాయన్న సంగతి మరవొద్దు.

**రెండు సార్లు స్నానం...** అమ్మో బుజ్జాయిలకు స్నానం చేయించడమంటే పెద్ద పని, అలాగని వదిలేయకండి. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా నీళ్లు పోయండి. కుదరని రోజు తడి వస్త్రంతో అయినా తుడవండి. అప్పుడే వేసవి చికాకులకు దూరంగా ఉంటారు. ❑

# ఆస్థా-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు :** కారణాన్ని బట్టి రెండు రకాలు

**ఎ. ఎలర్జిక్ ఆస్థా :** దీన్నే బాహ్య రకం ఆస్థా అంటారు. ఇది సర్వసాధారణమైనవి. 70-80% మందిలో 3 దశల వారిగా వస్తుంది. 0-4 సంవత్సరాలు, 5-11 సం. 12-27 సంవత్సరాలు మధ్య వచ్చి యుక్త వయస్సులో తగ్గుతుంది. పెద్దయిన తర్వాత తిరిగి వచ్చే అవకాశముంది. పెద్దవారిలో వచ్చే ఆస్థాని అడల్ట్‌హ్యాడ్ ఆస్థా అంటారు. ఇన్ఫెక్షన్స్, ఎలర్జిన్ ముక్కు, చర్మం ఊపిరితిత్తుల్లో ఉంటుంది. కొన్ని ప్రత్యేక సీజన్స్‌లో వచ్చే ఆస్థా ఎటాక్స్‌నే సీజనల్ ఆస్థా అంటారు. వంశపారంపర్యంగా, జెనిటిక్‌గా వచ్చే ఆస్థానే హెరిడిటరీ ఆస్థా అంటారు.

**నాన్ ఎలర్జిక్ ఆస్థా :** దీన్నే అంతర్గత ఆస్థా అంటారు. 36 సంవత్సరాలు పైబడ్డా తర్వాత వస్తుంది. ఎలర్జీలతో సంబంధం కల్గి ఉండదు. స్త్రీలలో ఎక్కువ స్థూలకాయులు, శ్వాసకోశ రోగుల్లో చికిత్స కష్టం. దీర్ఘకాలంగా ఏడాది పొడవుగా వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. కొందరిలో ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు, పొడి వాతావరణంలో ఆస్థా కన్పిస్తే ఎక్సర్‌సైజ్ వల్ల వచ్చే ఆస్థా అంటారు. వృత్తి పనివారిలో కన్పించే ఆస్థాని అక్యూపేషనల్ ఆస్థా, సిఒపిడి, గుండె జబ్బులతో వచ్చే ఆస్థానే పల్మోనరీ ఆస్థా అంటారు. పొగ, ఘాటైన వాసనలు, డిటర్జెంట్స్, సెంట్స్, రసాయనాల వల్ల శరీరానికి పడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే ఆస్థాని ఇరిటెంట్ ఆస్థా అంటారు.

**ఆస్థా స్టేజ్ : స్టేజ్ 1:** లో వ్యాధి లక్షణాలు కొద్దిగా ఆగి ఆగి వారానికి రెండు సార్లు రావడం. **స్టేజ్ 2:** వ్యాధి లక్షణాలు కొద్దిగా కంటిన్యూగా ఉండడం. **స్టేజ్ 3:** వ్యాధి తీవ్రత కొంచెం తక్కువగా ఉండి ప్రతి రోజూ ఉండడం. **స్టేజ్ 4:** వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండడం.


**వ్యాధి లక్షణాలు :** తరుచు దగ్గు రావడం, మెడ, ఛాతీ కండరాలు పట్టేసినట్లుండడం, ఛాతీలో అనీజీ, ఆయాసం, పిల్లికూతలు, గురక ఊపిరి తీస్తున్నప్పుడు ఉండడం, దద్దుర్లు, విరేచనాలు, వికారం, వాంతులు, కడుపులో అనీజీ, కడుపునొప్పి, పెదవులు, నాలుక, గొంతు వాపు దురదలు, ముక్కు, కండ్లు దురద లు, నీళ్లు కారడం, పిల్లలు పాలు త్రాగడానికి, తిన డానికి ఇబ్బంది. కంటి చుట్టూ నల్లని వలయాలు, కఫం పడడం, లోబిపి, కన్ ఫ్యూజన్, ఊపిరాడక పోవడం, పల్స్, హార్ట్‌రేటులో తేడా ఉంటుంది.

**రిస్క్ ఫ్యాక్టరీ :** స్మోకర్స్, పొల్యూషన్, పేదరికం, స్థూలకాయంలు, న్యూమోనియా, జలుబు, సైనసైటిస్, గ్యాస్ట్రిక్ రోగులు, నాసల్ ఎలర్జీస్, నెలలు నిండకుండా, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు, రసాయనాలు, మందులు.

**కాంప్లికేషన్స్ :** సిస్టిక్ ఫైబ్రోసిస్, సిఒపిడి, నిస్సత్తువ, లంగ్ ఫంక్షన్స్ తగ్గిపోవడం, సయోనోసిస్, డిప్రెషన్ ఎదుగుదల లోపం, చదువులో, ఆటపాటల్లో, పనిలో వెనుకబడి ఉండడం, అలసట, ఆందోళన అధిక శ్రమ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, ఎలర్జీటెస్ట్స్, ఎక్స్ రే, స్పైరోమెట్రీ, పల్మోనరీ ఫంక్షన్స్ టెస్ట్స్, ఫిజికల్ ఎగ్జామినేషన్ స్కానింగ్ ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** బ్రాంకో డైలేటర్స్, ఇన్‌హేలర్స్, నుబ్యులైజర్, నాన్ ఇన్‌ఫ్ల మేటరీ స్టీరాయిడ్స్, ఆంటి హిస్టమిన్స్, హ్యుమిడిఫైయిర్స్



వ్యాధి తీవ్రతను బట్టి వాడాలి. ఇల్లు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం. దుమ్ము, ధూళి, చల్లని వస్తువులకి దూరంగా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు, ధ్యానం, యోగ చేయాలి. తేలికపాటి వ్యాయామాల వల్ల రక్త ప్రసరణ పెరిగి, కేలరీలు వినియోగం బరువు తగ్గడం, వ్యాధి తీవ్రత తగ్గుతుంది. దానిమ్మ, ఆపిల్, బొప్పాయి, ఉసిరి, ఫైనాపిల్, కమల, నారింజ, కాప్సికం, బీన్స్, అల్లరి, టయోటాలు, సూప్స్ ఆహారంలో వాడాలి. హోమియోలో బ్లాటా, ఎరీలియా, ఆంటిమ్ టార్ట్, ఎలాంథియన్, పల్స్, ఇపికాక్ మందుల్ని వాడాల్సి ఉంటుంది. ❑

# అదిరే అసిమెట్రిక్ అందాలు !





సింపుల్‌గా ఉంటూనే స్టైలిష్ లుక్‌లో అదరగొట్టేయాలనుకునే నేటితరం యువత మనసు దోచేస్తున్నాయి. అసిమెట్రికల్ డిజైనర్ దుస్తులు. టీషర్ట్‌ల నుంచి లెహంగాల వరకు అన్నింటా ఇదే శైలి. గుండ్రంగా ఉండాల్సిన దుస్తుల అంచులు ఎగుడు దిగుడుగా ఉండటమే దీని ప్రత్యేకత. ధరించిన వారికి కొత్తదనాన్ని తెచ్చి పెట్టే ఈ దుస్తులపై మీరూ ఓ లుక్కేయండి.





చెలి చిట్కా

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# వ్యాస వాల్మీకులు

**భారతీయ వేదాంత పురాణేతి** హాస గగనంలో అత్యంత తేజస్సుతో వెలిగి యావద్భారత జాతికి వెలుగు ను ప్రసరించిన దివ్యతారలు వ్యాస వ్యాల్మీకులు. గగన పథంలోని తారలు ఏనాటికైనా రాలిపోవచ్చునేమో కానీ భారతీ య స్మృతి పథం నుండి వ్యాస వాల్మీకులు రాలిపోరు. 'వ్యాసుడు' వాల్మీకి' అనునవి ప్రత్యేక వ్యక్తుల పేర్లు కావని, ఎందరో వ్యాసులు, వాల్మీకులు ఉండేవారని పండితులంటారు. 'వేదాంత సూత్రకర్త అయిన వ్యాసుడూ, మహాభారత కర్తఐన వ్యాసుడూ ఒక్కరేనా అను విషయంలో అభిప్రాయభేదం ఉంది. 'వేదవ్యాస అను పేరుగల వ్యక్తులు పలువురు ఉండేవారని అంటారు స్వామి వివేకానంద. 'వారిలో గీతాకారుడెవరు? బాదరా యణ వ్యాసుడా లేక ద్వైపాయన వ్యాసుడా? వ్యాసుడనేది ఒక బిరుదు మాత్రమే. కొత్త పురాణాన్ని రచించిన వ్యక్తిని వ్యాసుడంటారు 'విక్రమాదిత్య' నామం మాదిరి 'వ్యాస' నామంకూడా వర్గ నామమే' అంటారు వివేకానంద స్వామి. ఇక కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు జనక మహారాజు అంటే కేవలం ఒక వ్యక్తి కాదంటారు. 'ఎందరో జనకులుండారు. నిమి వంశానికి చెందిన వారిని జనకులంటారు. వారు మిథిలా నగరాన్ని రాజధానిగా చేసుకొని విదేహ రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉండేవారు. సీత తండ్రిపేరు సీర ధ్వజుడు', అని పరమా చార్యులవారు అంటారు. ఇవన్నీ వింటే మనసుకు ఆందోళన కల్గుతుందంటారు సామాన్యులు. మనలో మానసిక ఆందోళన కల్గించటానికి కాదు ఆ మహనీయులు చెప్పేది, ఆలోచనను రేకెత్తించటానికి ప్రశ్నించే గుణము, పరిశీలించే తత్త్వము, పరిశోధించే అలవాటును మనలో నాటటానికి వారు కృషి చేస్తారు నిరంతరం. ఒక్కొక్క మహాయుగానికి ఒక్కొక్క వ్యాసుడుంటాడని అట్టే 24వ మహాయుగానికి వాల్మీకి మహర్షియే వ్యాసుడని విష్ణు వివరాణం చెబుతోంది. మనకు తెలిసినదేమో రామాయణాన్ని రచించినది వాల్మీకి, భాగవతాన్ని రచించినది వేద వ్యాసుడు. తమసానదిలో స్నానంచేసి వస్తున్న వాల్మీకి మహర్షికి ఒక బోయవాడు తన బాణంతో క్రౌంచపక్షిని చంపే దృశ్యం కనబడింది. వెంటనే ఆయన నోటి వెంట ఆ ప్రయత్నంగా ఛందో బద్ధమైన సమానాక్షరాలతో కూడి శ్లోకం వెలువడింది. ఆ శ్లోక వృత్తంతో రామాయణ కావ్యాన్ని రచించాడు ఆయన. అది పవిత్రగ్రంథమై తరతరాలుగా మన జాతికి జ్ఞానోపదేశం చేసింది. ఇక మనలో భక్తిని ప్రేరేపించే భాగవతాన్ని మనకు అందించటమే కాక వ్యాసుల వారు 'ఓం నమో భగవతే వాసు దేవాయ' అను మంత్రంలోని 12 అక్షరాలతో 12 శ్లోకాలు గల 'శ్రీవాసుదేవ ద్వాద శాక్షరీ మంత్ర స్తోత్రాన్ని అందించారు. ❑

ఆధ్యాత్మికం

# మహిళలకే జ్ఞాపకశక్తి ఎక్కువట !

నా కళ్లద్దాలెక్కడున్నాయ్ అంటూ భర్త అరుపు, అమ్మా నా హోంవర్క్ పుస్తకం ఎక్కడుంది అని చింటూ కేకలు. పొయిపై వంట చేస్తేనే ఇంట్లో అందరి అవసరాలు, వస్తువులనూ గుర్తుపెట్టుకొని మరీ అందిస్తుంది మహిళ. ఒకేసారి నాలుగైదు పనులను బాధ్యతగా పూర్తి చేయగల సామర్థ్యమూ మనదే అని చాలా అధ్యయనాలు ఇప్పటికే చెప్పాయి. తాజా సర్వేలో జ్ఞాపక శక్తిలోనూ మగవారికన్నా మహిళలే ముందని తేలింది.

పురుషులకన్నా ఆడవారే ఎక్కువ పదాలను గుర్తు పెట్టుకుంటారట. బెర్జెన్ నార్వే విశ్వవిద్యాలయం పరిశోధకులు మెటా-అనాలిసిస్ పేరుతో అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3,50,000 మంది శాస్త్రవేత్తల పిహెచ్‌డి, మాస్టర్ థీసిస్, సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమైన అధ్యయనాలను విశ్లేషించారు. ఈ మెటా-అనాలిసిస్‌లో దాదాపు 500 రకాల కొలమానాలను తీసుకొని పరిశీలించగా మగవారి నివేదికల్లో కన్నా మహిళా శాస్త్రవేత్తల థీసిస్ నివేదికల్లో ఎక్కువ మహిళా ప్రయోజనాలను తీసుకొని పరిశోధన చేపట్టి వాటి గురించి పొందుపరచడం గుర్తించారు. మేధో సంబంధిత నైపుణ్యాలు, పనితీరును గమనిస్తే మగవారికి, మహిళలకు మధ్య గణనీయమైన తేడా కనిపించింది. కొన్ని రకాల అంశాల్లో చేసిన పరిశోధనలను పరిశీలించగా ఇరువురిలో మహిళ శాస్త్రవేత్తలు ఎక్కువ ఛాలెంజ్‌గా పనిచేసినట్లు తేలింది. ఎక్కువ అంశాలు, పదాలు గుర్తించడంలోనే కాకుండా, వాటిని మరవకుండా పొందుపరచడంలోనూ. మెరుగైన జ్ఞాపకశక్తి ప్రదర్శించడంలోనూ మహిళలే ముందు ఉన్నట్లు ఈ సర్వే తెల్చి చెప్పింది. ❑



# సత్తువనిచ్చే కొబ్బరి నీళ్లు..

**సూర్యుడు అప్పుడే తన ప్రభావం చూపించడం మొదలు పెట్టాడు. దీంతో డీహైడ్రేషన్ సమస్య. ఇలాంటప్పుడు ఒంట్లో సత్తువా తగ్గిపోతుంది. దీనికి చక్కటి ఔషధం కొబ్బరినీళ్లు. మరి దాని ప్రయోనాలేంటో చూద్దామా !**

- గర్భిణులకు కొబ్బరి నీళ్లు ఎంతో మంచి చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ బి9 కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహద పడుతుంది. ఈ సమయంలో వచ్చే జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్తత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.
- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం, వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.

3. తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్పత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.



- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం.. వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.
- తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరినీళ్లను రోజూ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. శరీరానికి కావలసిన పోషకాలూ అందుతాయి. ముఖ్యంగా డీ హైడ్రేషన్ సమస్య ఎదురుకాదు. ❑



## ముంబయి ఇండియన్స్‌కు సందీప్‌వారియర్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ అట్టహాసంగా ప్రారంభం అయిన తరుణంలో కొన్ని జట్లలో కొంతమంది కీలక క్రికెటర్లస్థానంలో కొత్తవారిని తీసుకున్నారు. ఢిల్లీకేపిటల్స్ రిషబ్‌పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకుంది. ముంబయి ఇండియన్స్ జస్‌ప్రీత్‌బుమ్రా స్థానంలో సందీప్ వారియర్‌ను తీసుకుంది. పంత్ ఢిల్లీనుంచి డెహ్రాడూన్ వెళుతూ రోడ్డుప్రమాదంలో గాయపడి ఇప్పటికీ చికిత్సలోనే ఉన్నాడు. ఆసియాకప్, టి20 ప్రపంచ కప్‌కుకూడా బుమ్రా దూరం అయ్యాడు. వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన అభిషేక్‌పోరెల్ బెంగాల్‌తరపున మూడు లిస్ట్‌ఎ మ్యాచ్‌తోపాటు 17 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు టి20లుకూడా ఆడాడు.

గతంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. పోరెల్‌ను ఢిల్లీ 20 లక్షలకు కొనుగోలుచేస్తే సందీప్ వారియర్‌ను ముంబయి ఇండియన్స్ 50 లక్షలకు సొంతంచేసుకుంది. ఏప్రిల్ రెండున బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ తలపడనుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన ఐపిఎల్-2023



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభ వేడుకలు నగరంలోని మోతేరా స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. సాయంత్రం ఆరుగంటలనుంచే వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఈ ఈవెంట్‌లో పాన్ ఇండియా హీరోయిన్స్ రష్మిక మందన, తమన్నా భాటియాలు నృత్యాలతో అలరించారు. ప్రముఖ సింగర్ అరిజిత్‌సింగ్ లైవ్ షో చేస్తున్నాడు. కొన్ని సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి. 2019 సీజన్‌కు కూడా ఆరంభ వేడుకలు సిద్ధంచేసినా పుల్వామా దాడిలో భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఆరంభ వేడుకలు రద్దుచేసి ఆఖర్చుని సైనికుల కుటుంబాలకు బిసిసిఐ అందించింది. తర్వాత 2020, 2022వరకూ కరోనాకారణంగా వేడుకలు నిర్వహించలేదు. తొలిమ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడేందుకు బరిలోకి దిగింది. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య తొలి మ్యాచ్‌ప్రారంభం అయింది. ఆరంభ వేడుకలకు బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి అమిత్‌షా సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఇతర క్రికెట్‌రంగానికి చెందినప్రముఖులు పలువురు హాజరయ్యారు. బాలివుడ్‌నటి మందిరాబేడి ఐపిఎల్ యాంకర్‌గా మళ్లీ తళుక్కుమని మెరిసింది. బాలివుడ్‌సింగర్ అర్జిత్‌సింగ్‌తన గానా బజానాతో అభిమానులను అలరించాడు. తమన్నా టమ్‌టమ్ అంటూ పాటకు స్టెప్పులేసిన తమన్నా, ఊ అంటావా మామా అంటూ ఉర్రూతలూగించింది. పుష్ప క్రేజ్‌తో పానిండియా లెవెల్లో సత్తాచాటుతున్న రష్మిక మందన్నా సామీసామీ అంటూ ప్రేక్షకులకు వినోదం పంచింది. శ్రీవల్లి పాటతోపాటు గంగూబాయ్ కతియావాడిలోని డోలీడా పాటకు అదరగొట్టే స్టెప్పులేసింది.



## ముకేష్ ఔట్, ఆకాష్ ఇన్

### తొలిమ్యాచ్‌లోనే సిఎస్కేకు షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌కు తొలిమ్యాచ్‌ముందే సిఎస్కే జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు కీలక పేసర్ ముకేష్ చౌదరి గాయం కారణంగా ఈ ఏడాది ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం అయ్యాడు. రంజీల్లో ఆడుతూ గత ఏడాదిచివరిలో గాయపడిన ముకేష్ చౌదరి బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందాడు. అనంతరం ఫిట్‌నెస్ సాధించి ఐపిఎల్ 2023కోసం సిఎస్కే జట్టుతోచేరాడు. అయితే నెట్స్‌లో బౌలింగ్‌చేసిన ముకేష్ చౌదరి గాయం తిరగబెట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాది ఐపిఎల్ మొత్తానికి దూరం అయ్యాడు. గత ఏడాది సీజన్‌లో సిఎస్కే తరపున ముకేష్ అద్భుత ప్రదర్శన చేసాడు. 13 మ్యాచ్‌లు ఆడిన ఈ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్‌బౌలర్ 16 వికెట్లు తీసాడు. కాగా గాయపడిన ముకేష్ స్థానంలో రాజస్థాన్ యువపేసర్ ఆకాష్‌సింగ్‌ను సిఎస్కే మేనేజ్‌మెంట్ భర్తీచేసింది. ఆకాష్‌సింగ్‌ను 20 లక్షల కనీసధరకు చెన్నై కొనుగోలు చేసింది. గతంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆకాష్ ఐపిఎల్ అరంగేట్రంచేసాడు. 2020 భారత అండర్19 ప్రపంచకప్ జట్టులోకూడా ఆకాష్ భాగం అయ్యాడు. ఇకదేశవాళీ క్రికెట్‌లో 23మ్యాచ్‌లు ఆడిన ఆతడు 31 వికెట్లుతీసాడు.

## రిషబ్‌పంత్‌కోసం ఢిల్లీ స్టేడియంలో ప్రత్యేక ర్యాంప్



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ మాజీ కెప్టెన్ రిషబ్‌పంత్ ఆటకు దూరం అయిన సంగతి తెలిసిందే. పంత్‌స్థానంలోకి ఎవ్వరినీ ఢిల్లీ కేపిటల్స్ తీసుకోలేదు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఈ ఏడాది ఏడు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈమ్యాచ్‌ల్ని వీక్షించేందుకు రిషబ్‌పంత్ స్టేడియానికి వస్తున్నట్లు సమాచారం. ఈమేరకు ఢిల్లీ జిల్లాక్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు చేసింది. మ్యాచ్‌లు ఆడకపోయినా రిషబ్‌పంత్ ఢిల్లీ టీమ్ డగౌట్‌లో కూర్చున్నా చాలని ఆట్టు కోచ్‌రిక్కీ పాంటింగ్ ఇటీవల చెప్పినసంగతి తెలిసిందే. దాంతో డిడిసిఎ డైరెక్టర్ శ్యామ్‌శర్మ స్టేడియంలోకి వచ్చేందుకు రిషబ్‌పంత్ ఒకేఅంటే మేం అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని, ఆతడిని ఇంటిదగ్గర పిక్‌చేసుకోవడం నుంచి తిరిగి మళ్లీ ఇంటివద్ద డ్రాప్‌చేసేంతవరకూ మాదే బాధ్యత అన్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ అనుమతిస్తే రిషబ్‌పంత్ ఆ టీమ్ డగౌట్‌కు చేరుకునేలా ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటుచేస్తామని చెప్పాడు. గత ఏడాదిసీజన్‌ముగిసిన తర్వాత ఢిల్లీనుంచి ఉత్తరాఖండ్ బయలు దేరిన రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదంలో లిప్తపాటులో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నాడు.

## పోకర్‌గేమ్‌లో నెయ్‌మర్‌కు 8 కోట్లు లాస్



**బ్రాసిలియా:** బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్ జూనియర్ నెయిమర్ ఆన్‌లైన్ సోకర్ గేమ్‌లో కోట్లు నష్టపోయాడు. ఒక మిలియన్ యూరోలు అంటే భారత కరెన్సీప్రకారం సుమారు ఎనిమిది కోట్లకుపైగా నష్టపోయినట్లుతేలింది. గాయంతో మూడునెలలు సాకర్‌కు దూరంగా ఉన్న నెయ్‌మర్ ఒక మిలియన్ యూరోలు పోవడంతో కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈ విడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

నెయ్‌మర్ ఇంట్లో ఉండి పోకర్‌గేమ్ ఆడి ఎనిమిది కోట్లు పోగొట్టుకున్నాడు. ఫ్రాన్స్ కేంద్రంగా నడుస్తున్న ఆన్‌లైన్ పోకర్‌గేమ్‌లో సభ్యుడుగా ఉన్న నెయిమర్ పేకాట ఆడాడు. అయితే గేమ్‌లో ఓడిపోవడంతో మిలియన్ యూరోలు కట్టాల్సి వచ్చింది. డబ్బులు పోవడంతో నెయిమర్ ఏడుస్తుండగా వెనకాల మ్యూజిక్‌ను వినిపించారు. అయితే తర్వాత తేరుకుని కేవలంసరదాకోసమే ఇలాచేసా అంటూ చెప్పాడు. పోకర్‌గేమ్‌లో డబ్బులు రావడం పోవడం కామన్ అనాడు. నెయ్‌మర్ ఎనిమిదికోట్లు పోయినా భయపడకుండామళ్లీ పోగొట్టుకున్న సొమ్మును తిరిగి సొంతంచేసుకున్నాడు.

## ఐపిఎల్ టైటిల్ ఆ జట్టుదే..

### ఎబిడి, క్రిస్‌గేల్ అంచనాలు




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 టైటిల్‌ను రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంటుందని ఆజట్టు మాజీ ప్లేయర్ దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. జియో వ్యాఖ్యాతగా ఉన్న క్రిస్‌గేల్; ఎబిడి ఐపిఎల్ 2023 సీజన్‌కు ముందు తమ అంచనాలు ప్రకటించారు.

ముందుగా ఎబిడివిలియర్స్ ప్లే ఆఫ్స్ జట్లనను అంచనావేసాడు. ఆర్సీబీ టైటిల్ కొడుతుందని చెప్పిన ఎబిడి ఆజట్టుతోపాటు సిఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌చేరతాయని అంచనావేసాడు. ఈ నాలుగుజట్లు చాలా బలంగా ఉనానయన్నాడు. అయితే సక్సెస్‌టీమ్‌ముంబయి ఇండియన్స్ పేరును ఎబిడిప్రస్తావించలేదు. క్రిస్‌గేల్‌మాత్రం ఈసీజన్ టైటిల్‌ముంబయి ఇండియన్స్‌దేనని అన్నాడు. ముంబయితోపాటు లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ చేరతాయన్నాడు. తన మాజీ జట్టు ఆర్సీబీ పేరును క్రిస్‌గేల్‌ప్రస్తావించలేదు. ఇపుడు జియోసినిమా వ్యాఖ్యాతలుగా ఎబిడి, క్రిస్‌గేల్‌తోపాటు అనిల్ కుంబ్లే, గ్రేమ్‌స్వాన్, రాబిన్ ఊతప్ప, ఇయాన్‌మోర్గాన్, బ్రెట్‌లీ, స్కాట్ స్టైరీస్‌లు వ్యవహరిస్తున్నారు. వ్యాఖ్యానంతోపాటు వారు మ్యాచ్‌లపై విశ్లేషణలు కూడా అందిస్తారు.

## వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 31:** ఆర్థిక సంవత్సరం చివరి రోజైన శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. ఉదయమే ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు మద్దతునిచ్చాయి. అయితే బ్యాంకింగ్ రంగ సంక్షోభంవల్ల నెలకొన్న ఆందోళనలు క్రమంగా తొలగిపోతున్నాయి. ఆయా దేశాలు బ్యాంకింగ్ రంగాన్ని ఆదుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లలో సెంటిమెంటు బలపడుతోంది. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా లాభాల్లోనే పయనించాయి. గత కొన్ని రోజుల ట్రెండ్‌కు భిన్నంగా విదేశీ ఇన్వెస్టర్లు గురువారం భారీఎత్తున భారత ఈక్విటీలను కొనుగోలు చేశారు. శుక్రవారం కూడా అదే కొనసాగింది. ఆర్థిక సేవల వ్యాపారాన్ని రిలయన్స్ వేరు చేసే యోచనలో ఉంది. ఈ మేరకు మే 2న రుణదాతలు, షేర్‌హోల్డర్లతో సమావేశం నిర్వహించనుంది. వేరు చేసిన తర్వాత రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ షేర్లను జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పేరిట లిస్ట్‌చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ షేరు 4శాతానికిపైగా పెరిగింది. చివరికి సెన్సెక్స్ 1031.43 పాయింట్లు పెరిగి 58,991వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 279.05 పాయింట్లు పెరిగి 17,359.75 పాయింట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి. గత యేడాది వ్యవధిలో ఎంఫసిస్ షేరు దాదాపు సగానికి పడిపోయింది. దీంతో కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తిచూపడంతో శుక్రవారం కంపెనీషేరు ఏకంగా 4.43శాతంపెరిగి రూ.1794.25 వద్ద నిలిచింది. భారత్‌కు చెందిన కేపిటల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను కొనుగోలు చేసేందుకు నెస్లేఎస్‌ఎ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో నెస్లే ఇండియా షేరు శుక్రవారం 3.29శాతం పెరిగి రూ.19,680 వద్ద నిలిచింది.




## ఎయిరిండియాకు టాటా భారీ ప్రక్షాళన

**న్యూఢిల్లీ, మార్చి 31:** టాటాల చేతికి వచ్చిన తర్వాత ఎయిరిండియా లీడింగ్ విమానయాన సంస్థగా ఎదిగేందుకు సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తోంది. అనేక విధాలుగా తనను తాను రూపాంతరం చేసుకుంటూ మార్కెట్ లీడర్‌గా మారేందుకు ముందడుగులు వేస్తోంది. ఇటీవలి వరకు విమాన ఛార్జీలను సెట్ చేసేటప్పుడు ఎయిరిండియా పాత కాలం నాటి మాన్యువల్ ధరల వ్యవస్థను అనుకరించింది. అయితే ప్రత్యర్థి సంస్థలు మరింత ఆదాయాన్ని పొందేందుకు వీలుగా సాంకేతిక అల్గారిథమ్ ఆధారిత సాఫ్ట్‌వేర్‌కు వినియోగించే వారు. ఇప్పుడు ఎయిరిండియా కూడా ఇదే పద్ధతిలోకి మారిపోయింది. దీని ద్వారా వీలైనంత ఎక్కువ ఆదాయం పొందేందుకు వీలుకలగనుంది. పేపర్ ఆధారిత పద్ధతులకు బదులుగా ఎయిరిండియా ప్రసిద్ధ ఓపెన్‌ఎఐ చాట్‌బాట్ అయిన చాట్‌జిపిటిని పరీక్షిస్తోంది. దశాబ్దాల పాటు ప్రభుత్వ బ్యూరోక్రాటిక్ విధానాలను తొలగించి దేశీయమార్కెట్లో ప్రత్యర్థి అయిన ఇండిగో నుంచి కస్టమర్లను తిరిగి చేజిక్కించుకునేందుకు టాటా ఎయిరిండియా తన 2.0 ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇందుకోసం భారీగా ఆధునీకరణను ప్రారంభించింది. టాటాలకు ఉన్న అన్ని విమాన యాన కంపెనీలను ఒకే గొడుగు కిందకు తీసుకు రావడం ద్వారా తక్కువ ధరల శ్రేణిలో ప్రయాణికులకు సేవలను అందించాలని, తద్వారా ఖర్చులను కూడా తగ్గించాలని టాటాలు యోచిస్తున్నారు. మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా మోడరన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ప్రయాణికుల బడ్జెట్, ఎక్కువగా ప్రయాణించాలనుకుంటున్న డెస్టినేషన్లను గుర్తించి ప్రయోజనాన్ని పొందేలా ఎయిర్ ఇండియాకు సహకరించనుంది. కంపెనీ నిర్వహణలో ఉన్న గజిబిజి గందరగోళం పెద్ద శాపంగా మారిన తరుణంలో టాటాలు భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు.




## జెస్ట్‌మనీ కొనుగోలు రద్దు చేసుకున్న ఫోన్ పే!

**ముంబై, మార్చి 31:** డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీలు నిర్వహించేందుకు దేశంలో ఎక్కువ మంది ఫోన్ పేను వినియోగిస్తుంటారు. మార్కెట్ షేర్‌పరంగానూ ఇతర సంస్థలు కనీసం దరిదాపుల్లోనూ లేకుండా ఉన్నతస్థాయికి ఎదిగింది. వివిధ కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తూ, మరిన్ని సేవలను కస్టమర్లకు అందించడానికి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జెస్ట్‌మనీని కూడా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. బై-నౌ-పే-లేటర్ (బిఎన్‌పిఎల్) ప్లాట్‌ఫారం 'జెస్ట్‌మనీ' ని కొను గోలు చేసే ప్రణాళికను ఫిన్‌టెక్ దిగ్గజం 'ఫోన్ పే' రద్దు చేసుకున్నట్లు సమాచారం. దాని ప్రకారం ఈ మేరకు కంపెనీ బోర్డు సభ్యులు, పెట్టుబడిదారులకు ఫోన్ ఫే సమాచారం అందించింది. నెలల తరబడి పరిశీలన తర్వాత ఈ డీల్‌పై ముందుకు వెళ్లకూడదని నిర్ణయించినట్లు వెల్లడించింది. వ్యాపారం పై తగిన శ్రద్ధ లేకపోవడం, వాల్యుయేషన్‌పై భిన్నాభిప్రాయాలు, బిజినెస్ సుస్థిరతతో పాటు జెస్ట్ మనీ షేర్ హోల్డింగ్ నిర్మాణమూ, ఈ డాల్ రద్దు కావడానికి ప్రధాన కారణమని కూడా వెల్లడించింది. జెస్ట్ మనీని ఆపరేట్‌చేస్తున్న దాని మాతృ సంస్థ ప్రింరోస్ హిల్ వెంచర్స్ పాత్ర కూడా ఉన్నట్లు భావిస్తోంది. వీటికి తోడు ఈ కొనుగోలు ద్వారా 200-300 మిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌ను జెస్ట్‌మనీ ఆశించడం, ఒప్పందం ఖరారు కాకపోవడానికి మరొక కారణం కావచ్చని తెలిపింది.




## బంగారంపై ఇక హాల్‌మార్క్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో బంగారు ఆభరణాలు, నాణేల కొనుగోలుకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బంగారు ఆభరణాలు, ఇతర బంగారు వస్తువులపై ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్-హెచ్‌యుఐడి (హెచ్‌యుఐడి)ని తప్పనిసరి చేసింది. దీని ప్రకారం, ఈ హెచ్‌యుఐడి ఉన్న బంగారు ఆభరణాలనే కొనాలి లేదా అమ్మాలి. భారతదేశంలో బంగారు ఆభరణాలను అలంకరణ కోసమే కాకుండా పెట్టుబడి సాధనంగా కూడా కొనుగోలు చేస్తుంటారు. చాలా వరకు బంగారాన్ని ఆభరణాలు లేదా నాణేల రూపంలో కొనుగోలు చేస్తారు. వీటికి ఇప్పటి వరకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బిఐఎస్) లోగో, బంగారం స్వచ్ఛత, వ్యాపారి లోగో, అస్సేయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్ వివరాలతో కూడిన హాల్‌మార్కింగ్ ఉండేది. గోల్డ్ హాల్‌మార్కింగ్ అనేది బంగారం స్వచ్ఛతను ధృవీకరిస్తూ ఇచ్చే గుర్తింపు. ఇది 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా ఉండేది. అంటే తప్పనిసరి కాదు. ఆ తర్వాత 2021 జులై 1 నుంచి ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ హెచ్‌యుఐడిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పాత్ హాల్‌మార్కింగ్‌లో నాలుగు అంశాలు ఉండేవి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, నగల వ్యాపారికి సంబంధించిన లోగో, అస్సేయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్. హెచ్‌యుఐడి హాల్‌మార్కింగ్‌లో మూడు అంశాలు ఉంటాయి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హెచ్‌యుఐడి. ఒక్కో ఆభరణానికి ఒక్కో రకమైన విశిష్ట సంఖ్య ఉంటుంది. అయితే తమ వద్ద పాత బంగారు ఆభర ణాల సంగతేంటని విని యోగదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల వద్ద ఇప్పటికే ఉన్న పాత హాల్‌మార్కింగ్ ఆభరణాలు కూడా చెల్లుబాటు అవుతాయని కేంద్ర వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.



## రూ.8.21 లక్షల కోట్లకు మొబైల్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, మార్చి 31:** వచ్చే ఐదేళ్ల కాలంలో మొబైల్ ఫోన్ల ఎగుమతులను రూ.82 వేల కోట్ల నుంచి రూ.8.21 లక్షల కోట్లకు పెరుగుతాయని ప్రముఖ డిక్సన్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ వచాని తెలిపారు. దేశీయ పరిశ్రమలో ఉన్న రూ.9.85 లక్షల కోట్ల విలువైన డిమాండ్‌లో రూ.7.40 లక్షలకోట్ల విలువైన ఉత్పత్తులు దేశీయంగానే తయారవుతున్నాయి. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీకి సంబంధించి భారత్ ప్రత్యామ్నాయంగా మారే అవకాశాలున్నాయి. దీని కోసం భారత్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో నాణ్యమైన బ్రాండ్లను సృష్టించేందుకు డిజైన్ ఆధారిత తయారీ, ఎంఎస్‌ఎంఇ పెట్టుబడులు అవసరమని సునీల్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో డిజైన్ లీడ్ మాన్యుఫాక్చరింగ్ కోసం అభివృద్ధి జరగాలి. దీని వల్ల దేశీయ బ్రాండ్లు ఉనికిలోకి వస్తాయి. ఎంఎస్‌ఎంఇలు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ విభాగంలో వృద్ధి చెందాలి. తయారీని పెంచేం దుకు డిజైన్ ఆధారిత తయారీ కీలకమని ఆయనవెల్లడించారు. గ్లోబల్‌మార్కెట్లకు భారత్ ఒక తయారీ కేంద్రంగా మారేందుకు ఇది సరైన సమయమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఐపిఒకు గో డిజిట్ ఇన్సూరెన్స్

**ముంబై, మార్చి 31:** కొత్త సంవత్సరం మళ్లీ భారత స్టాక్ మార్కెట్లో ఐపిఒల రాక చిన్నగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు అస్థిరతల్లో కొనసాగుతున్నప్పటికీ, ప్రముఖ క్రికెటర్ కోహ్లి మద్దతు కలిగిన కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్లోకి రాబోతోంది. రెగ్యులేటర్ ఆందోళనల తర్వాత విరాట్ కోహ్లి మద్దతు కలిగిన 'గో డిజిట్ ఇన్సూరెన్స్' తన ఐపిఒను తీసుకొచ్చేందుకు అవసరమైన పత్రాలను మళ్లీ ఫైల్ చేసింది. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌కు సంబంధించి రెగ్యులేటరీ సమస్యలను పరిష్కరించిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఈ సంస్థ ఐపిఒ ద్వారా 440 మిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. తాజా ఐపిఒలో 152.1 మిలియన్ డాలర్ల ఫ్రెష్ షేర్ల ఇష్యూ ఉండగా, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 109.4 మిలియన్ షేర్లను మార్కెట్లో విక్రయించనుందని ప్రాస్పెక్టస్‌లో అందించిన సమాచారం ద్వారా తెలుస్తోంది. దీనికి ముందు తొలిసారిగా గత ఆగస్టులో కంపెనీ ఐపిఒను తీసుకురావడం కోసం ప్రయత్నించింది. జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఉన్న డిజిట్ సంస్థకు కెనడా బిలియనీర్ ప్రేమ్ వాట్సాకు చెందిన ఫెయిర్ ఫాక్స్ గ్రూప్, భారత దేశానికి చెందిన టివిఎస్ కేపిటల్ సపోర్ట్ చేస్తున్నాయి. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌లకు సంబంధించిన కొన్ని సమ్మతి సమస్యలను సెబి ప్రైవేట్ లెటర్‌లో లేవనెత్తడంతో ఈ యేడాది జనవరిలో ఐపిఒ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది.




## హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒగా నిరంజన్ గుప్తా

**ముంబై, మార్చి 31:** ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్‌సైకిల్ స్కూటర్ తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒను ప్రకటించింది. ప్రస్తుతం సిఎఫ్ఒగా ఉన్న నిరంజన్ గుప్తాకు ప్రమోషన్ ఇచ్చి మరీ సిఇఒగా నియమించింది. గుప్తా నియామకం 2023 మే 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని కంపెనీ ప్రకటించింది. అయితే కొత్త సిఎఫ్ఒ ఎవరు అనేది ఇంకా ప్రకటించలేదు. ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం, హార్లే డేవిడ్‌సన్, జీరో మోటార్ సైకిల్స్ వంటి గ్లోబల్ బ్రాండ్‌లతో హీరోమోటోకార్ప్ భాగస్వామ్యంలో నిరంజన్ కీలక పాత్ర పోషించారు. గుప్తా ఏథర్ ఎనర్జీ, హెచ్‌ఎంసిఎల్ కొలంబియా, హెచ్‌ఎంసి ఎంఎం ఆటో ప్రైవేట్ లిమిటెడ్ బోర్డులలో కూడా సేవలందిస్తున్నారు. నిరంజన్ హీరో మోటోకార్ప్‌లో చేరడానికి ముందు మూడేళ్ల వేదాంతలో, 20 సంవత్సరాలు యూనిలీవర్‌లో పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.